WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, డిసెంబర్ 15, 2024 | సంపుటి - 21 | సంచిక 87 | వెల - 7 | పేజీలు -12 + 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Jagtial, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# గుండాలలో పెద్దపులి!

## అడవిరామవరం అడవుల్లో సంచారం

- అక్కడి నుంచి దొంగతోగువైపు వెళ్లినట్లు అనుమానాలు
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అధికారుల హెచ్చరిక
- జాడ కోసం అటవీ అధికారుల గాలింపు



**ఆళ్లపల్లి/గుండాల (నినాదం):**

గుండాల మండలం దొంగతోగు అటవీ ప్రాంతంలో పులి సంచారంతో గుండాల, ఆళ్లపల్లి మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలే దొంగతోగు గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం చేల వద్దకు వెళ్లగా పులి గాండ్రింపులు విని రైతులు భయపడి ఇంటికి వచ్చారు. ఇటీవల ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం నుండి పినపాక మీదుగా రెండు రోజుల క్రితం అడవి రామావరంలో సంచరించిందని, తాజాగా దొంగతోగు గ్రామంలో పులి సంచారంతో వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

## మహిళపై చిరుత దాడి

### తలకు తీవ్ర గాయాలు.. రిమ్స్ ఆసుపత్రికి తరలింపు

ఆదిలాబాద్ జిల్లాలో మరోసారి చిరుత విరుచుకుపడిరది. బజార్ హత్నూర్ మండలం డెడ్రాలో బహిర్భూమికి వెళ్లిన మహిళపై చిరుత దాడి చేసింది. చిరుత దాడిలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న బాధితురాలిని స్థానికులు గమనించి.. చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు.

2లో..



## విద్యార్థుల ఉన్నత చదువులతోనే రాష్ట్ర పునర్నిర్మాణం

### కామన్ డైట్ ఆవిష్కరించిన సీఎం రేవంత్

**రంగారెడ్డి, డిసెంబర్ 14 (నినాదం):**

విద్యార్థుల ఉన్నత చదువులతోనే రాష్ట్ర పునర్నిర్మాణం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గం చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కామన్ డైట్‌ను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య, గురుకుల విద్య సెక్రటరీ శ్రీధర్ , మహిళా ఛైర్మన్ శోభారాణి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్ ల తో కలిసి ఆవిష్కరించారు.

▸▸తరువాయి2లో



## మార్చి నాటికి గ్రూప్-1, 3 పరీక్షల ఫలితాలు విడుదల

**హైదరాబాద్,డిసెంబర్ 14 (నినాదం):**

వచ్చే ఏడాది మార్చి నాటికి గ్రూప్–1, 3 పరీక్షల ఫలితాలు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఇక రేపు, ఎల్లుండి నిర్వహించబోయే గ్రూప్–2 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. టీజీపీఎస్సీ కేవలం సిలబస్ మాత్రమే ఇస్తుందని, ఏ బుక్ చదవాలన్నది అభ్యర్థుల ఇష్టమని ఆయన చెప్పారు. గ్రూప్–2 ఇప్పటి వరకు నాలుగు సార్లు వాయిదా పడిరది. హైకోర్టు, సుప్రీం కోర్టులో గ్రూప్–2 ఎగ్జామ్‌కు అన్ని అడ్డంకులు తొలగిపోయాయి.

2

## నేటి నుంచి గ్రూప్-2 పరీక్షలు

### పూర్తి ఏర్పాట్లు చేసిన అధికారులు

### తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలు





**హైదరాబాద్, నినాదం:**

రాష్ట్ర వ్యాప్తంగా రేపు, ఎల్లుండి గ్రూప్–2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి టీజీపీఎస్సీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించనున్నారు. 783 పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ విడుదలైంది. పలు కారణాల వల్ల గ్రూప్–2 పరీక్ష వాయిదా పడుతూ వచ్చింది.

4

## కాంగ్రెస్ నిర్లక్ష్యం గురుకుల పాలిట శాపం

- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించిన హరీశ్‌రావు
- వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో కలవరం
- కనీసం నాణ్యమైన ఆహారాన్ని కూడా అందించలేరా..? : హరీశ్‌రావు




4

## జమిలి ఎన్నికలకు మా పూర్తి మద్దతు

### ఎన్నికలు జరిగేది 2029లోనే

### నారా చంద్రబాబునాయుడు



# దేశానికే ఆదర్శంగా కులగణన

## • 98 శాతం కులగణన పూర్తి • అందరికీ న్యాయం చేసే బాధ్యత నాదే

## ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయ్

- అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నాం
- రైతాంగ పోరాటంలో తెగువ చూపిన దొడ్డి కొమురయ్య
- కురుమ భవన ప్రారంభ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి
- ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది
- ఎట్టిపరిస్థితుల్లో ఎస్సీ కులాలకు అన్యాయం చేయను
- గ్లోబల్ మాదిగ డే కార్యక్రమంలో సిఎం



**కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నామని అన్నారు.. ఆ విగ్రహం మన అమ్మకు, అక్కకు ప్రతిరూపమని పేర్కొన్నారు. దేశానికే ఆదర్శంగా కులగణన చేపడుతున్నామని వివరించారు. 98 శాతం కులగణన జరిగిందని వెల్లడించారు.**

**హైదరాబాద్, డిసెంబర్ 14(నినాదం):**

హైదరాబాద్ లోని కోకాపేట్ లో కురుమ భవన ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుమల నిజాయితీని, గొప్పతనాన్ని ముఖ్యమంత్రి కొనియాడారు. కురుమలు అత్యంత నమ్మకస్తులని తాను ఎప్పుడూ చెబుతూ ఉంటానని, ఊళ్లో భూమి అమ్ముకోవాలంటే ముందు కురుమలకు అమ్ముకోవాలని చెబుతుంటానని తెలిపారు. పార్లమెంటులో కూడ కురుమ సోదరుల ప్రాతినిధ్యం పెంచుతామని చెప్పారు.''కురుములకు భూమి అమ్మితే డబ్బు నడుముకు కట్టుకుని తెచ్చి ఇస్తారు.. వారు ఇచ్చిన డబ్బును లెక్కపెట్టుకోవాల్సిన అవసరం లేదు. దొడ్డి కొమురయ్య ఆనాడు రైతాంగ పోరాటంలో తెగువ చూపారు. దొడ్డి కొమురయ్య రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపారు. కురుమలు తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలనేది ప్రభుత్వ కోరిక. ఈ కురుమ భవనం విద్యకు వేదిక కావాలని అన్నారు. కురుమలకు, యాదవులకు రెండేసి చొప్పున ఎంపీ సీట్లు ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి గుర్తు చేశారు. కురుమలను గెలిపించుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు.

2లో..

## తెలంగాణలో కొత్త రైల్వే మార్గాలను ఏర్పాటు చేయండి

### కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ను కోరిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, (నినాదం):**

తెలంగాణలో కొత్త రైల్వే మార్గాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ను కోరారు. ఢల్లీ పర్యటనలో భాగంగా ఆయన పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. అందులో భాగంగా రైల్వే మంత్రిని కలిసి రాష్ట్రంలో రైల్వే నెట్ వర్క్ విస్తరణ గురించి కీలక విషయాలు చర్చించారు. కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పాలని కోరారు.

02



## రానున్న రోజుల్లో 400 జీసీ సెంటర్లు ఏర్పాటు

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 14(నినాదం):**

రానున్న రోజుల్లో రాష్ట్రంలో 400 గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల(జీసీసీ)ను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 220కి పైగా జీసీసీలు ఉండగా సమీప భవిష్యత్తులో వీటిని 400లకు పెంచడం ద్వారా బెంగుళూరును అధిగమించాలని సంకల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాత ఐటీ, ఇంజినీరింగ్ సొల్యూషన్స్ సంస్థ 'టెక్‌వేవ్' హైదరాబాద్‌లోని తమ కంపెనీ విస్తరణ ప్రణాళికలో భాగంగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌ట్‌లో ఏర్పాటుచేసిన అత్యాధునిక గ్లోబల్ డెవలప్‌మెంట్ సెంటర్(జీడీసీ)ను శనివారం మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.

▸▸తరువాయి2లో

## రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలి

### బీజేపీ రాజ్యాంగాన్ని రక్షిస్తాననడం విడ్డూరం

### లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్య



**న్యూఢిల్లీ, డిసెంబర్ 14(నినాదం):**

రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలని వీడీ సావర్కర్ చెబితే ఇప్పుడు బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని రక్షిస్తామని అనడం విడ్డూరంగా ఉందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో రాహుల్ పాల్గొన్నారు. రాజ్యాంగంలో అసలు భారతీయతే లేదనీ, దాని స్థానంలో మనుస్మృతి ఉండాలని ఆర్?ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతకర్త వీడీ సావర్కర్ చెప్పిన మాటలను రాహుల్ గుర్తు చేశారు. ఏకలవ్యుడి బొటనవేలిని ద్రోణుడు నరికించినట్లే అదానీ, అంబానీ లాభం కోసం చిన్న వ్యాపారుల వేలిని బీజేపీ కత్తిరించిందని రాహుల్ వ్యాఖ్యానించారు.

2లో

# దేశ ఐక్యతకు రాజ్యాంగమే ఆధారం

## దానిని దెబ్బతీసేందుకు విషబీజాలు

- భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తి • ఇవి యావత్ దేశం గర్వపడే క్షణాలు
- దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది • ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 14(నినాదం):**

భారత రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందని ప్రధాని మోదీ అన్నారు. ఎందరో మహానుభావులు కలిసి మన రాజ్యాంగాన్ని రచించారని చెప్పారు. రాజ్యంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మోదీ మాట్లాడారు. ప్రజాస్వామ్య పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశం గర్వపడే క్షణాలని అన్నారు. ''దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది. దేశ అధ్యక్షురాలిగా ఆదివాసీ మహిళ ఎన్నికయ్యారు. మహిళలకు అన్ని రంగాల్లోనూ గౌరవం దక్కాలి.

▸▸తరువాయి2లో

## గుండాల మండలం అడవుల్లో పెద్దపులి అలజడి

కాగా పులి పాదముద్రలు సేకరణ కోసం అటవీశాఖ అధికారులు దొంగతోగు కాటే ప్రాంతంలోని బర్లగుట్ట ప్రాంతంలోకి వెళ్ళినట్టుగా సమాచారంతో గుండాల రేంజర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అడవుల్లో పెద్దపులి పాదముద్రలు గాలింపులు చేపట్టారు. తగనంతరం రేంజర్ నాగేశ్వరరావు అటవీశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా నినాదం ప్రతినిధితో మాట్లాడుతూ... పెద్దపులి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఆనుకొని మారుమూల ఏజెన్సీ గిరిజన మండలం ఆళ్లపల్లి ఉమ్మడి గుండాల మండల పరిధిలోని దొంగతోగు అటవీ ప్రాంతంలో సంచరిస్తుందని, రైతుల సమాచారం మేరకు గాలింపు చర్యలు చేపట్టామని అందువల్ల అడవుల దగ్గరకు ఉన్న వారు పొలం పనులకు వెళ్లే రైతులు పశువులు మేకల కాపరులు, అడవి మార్గంలో ఒంటరిగా ప్రయాణం చేసేవారు, అటవీ ఉత్పత్తులు సేకరించేవారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెండేళ్ల క్రితం ములుగు జిల్లాల కోడిశాల నుండి గుండాల, రేగళ్ల, ఆళ్లపల్లి మణుగూరు రేంజ్ పరిధి అడవుల్లో సంచరించిన పులి అనేక పశువులపై దాడి చేసింది. దీనిని దృష్టిలో ఉంచుకొని మండల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## మహిళపై చిరుత దాడి

**ఆదిలాబాద్, నినాదం:**
ఆదిలాబాద్ జిల్లాలో మరోసారి చిరుత విరుచుకుపడిరది. బజార్ హత్నూర్ మండలం డెడ్రాలో బహిర్భూమికి వెళ్లిన మహిళపై చిరుత దాడి చేసింది. చిరుత దాడిలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న బాధితురాలిని స్థానికులు గమనించి.. చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. బాధితురాలిని భీమాబాయిగా గుర్తించారు. బాధితురాలి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఇటీవలే కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ యువతిపై పులి దాడి చేసి ప్రాణాలు తీసిన సంగతి తెలిసిందే. జిల్లాలోని కాగజ్‌నగర్ మండల పరిధిలోని బెంగాలీ క్యాంపు ఆరో నెంబర్ విలేజ్ సమీపంలో గన్నారం గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళ కూలీకి వెళ్లింది. పత్తి చేనులో పత్తి ఏరుతుండగా.. పులి వెనక నుంచి అకస్మాత్తుగా దాడి చేసింది. ఊహించని పరిణామం యువతి పులిని ప్రతిఘటించలేకపోయింది. దీంతో పులి మహిళ మెడ భాగంలో తీవ్రంగా దాడి చేసింది. గమనించిన మిగతా కూలీలు కేకలు వేశారు. పులి అక్కడి నుంచి పారిపోయింది. మిగతా కూలీలు ఆమెను ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలు కావడంతో లక్ష్మి ఆస్పత్రికి వెళ్లేలోగా మృతి చెందింది.

## తెలంగాణలో కొత్త రైల్వే మార్గాలను ఏర్పాటు చేయండి

కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అనేది తెలంగాణ ప్రజల చిరకాల కోరిక అన్నారు. దాన్ని సాకారం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ గురించి ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. కాజీపేటలో పీరియాడిక్ ఓవర్ హాల్ వర్క్ షాప్ (పీఓహెచ్) ఏర్పాటు చేస్తామని రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించిందని, కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కోరుతూ తాను లేఖ రాశానని గుర్తు చేశారు. అటు తెలంగాణలో కొత్త రైల్వే మార్గాలను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి, రైల్వేమంత్రిని కోరారు. వికారాబాద్–కృష్ణా స్టేషన్ల మధ్య రైల్వేశాఖ పూర్తి నిధులతో కొత్త రైల్వే మార్గాన్ని నిర్మించాలని రిక్వెస్ట్ చేశారు. ఈ కొత్త రైలు కారిడార్ రెండు ప్రాంతాలకు ప్రయోజనం చేకూర్చుతుందన్నారు. ఇరు ప్రాంతాల నడుమ సుమారు 70 కిలోమీటర్ల మేర దూరం తగ్గుతుందన్నారు. ఈ మార్గాన్ని అభివృద్ధి చేయడం వల్ల దక్షిణ తెలంగాణలో, ముఖ్యంగా అభివృద్ధి చెందని పరిగి, కొడంగల్, ఇతర పరిసర ప్రాంతాలలో సిమెంట్ క్లస్టర్లు సహా ఇతర పారిశ్రమలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. అటు కల్వకుర్తి–మాచర్ల మధ్య కొత్త రైల్వే మార్గానికి ఆమోదం తెలపాలని రేవంత్ రెడ్డి, అశ్వినీ వైష్ణవ్ ను కోరారు. వంగూరు, కందుకూరు, దేవరకొండ, చలుకుర్తి, తిరుమలగిరి మీదుగా కల్వకుర్తి నుంచి మాచర్లకు అనుసంధానం చేసే ప్రతిపాదిత మార్గం ప్రస్తుతం ఉన్న మాచర్ల మార్గాలతో అనుసంధానమై కనెక్టివిటీ మెరుగుపడుతుంది. మరోవైపు డోర్నకల్–మిర్యాలగూడ (పాపతపల్లి–జాన్ పహాడ్), డోర్నకల్–గద్వాల్ మధ్య ప్రతిపాదిత రైల్వే మార్గాలను సమీక్షించాలని కోరారు. ఈ రెండు ప్రతిపాదిత మార్గాల అలైన్‌మెంట్‌ను పునరాలోచించాని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిక్వెస్ట్ పై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మూడు రోజుల పాటు కొనసాగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢల్లీ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి చర్చించారు. పలు పెండిరగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి వెంట ఎంపీలు అనిల్ కుమార్, మల్లు రవి, సురేష్ షెట్కార్, పోరిక్ బలరాం నాయక్, చామ కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డం వంశీ, కడియం కావ్య, రామసహాయం రఘురామిరెడ్డి, కుందూరు రఘువీర్, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, మాజీ ఎంపీ హన్మంతరావు ఉన్నారు.

## మార్చి నాటికి గ్రూప్-1, 3 పరీక్షల ఫలితాలు విడుదల

5 లక్షల 51 వేల మంది గ్రూప్–2 కోసం దరఖాస్తు చేసుకున్నారు. 75 శాతం ఇప్పటి వరకు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారు. అభ్యర్థులు ధైర్యంగా పరీక్షలు రాయండి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తాను అని బుర్రా వెంకటేశం తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై నమ్మకం ఉంచి పరీక్షలురాయండి. ఎవరి ఓఎంఆర్ షీట్ వారికే ఉంటుంది. ప్రతి అభ్యర్థికి బయోమెట్రిక్ తప్పనిసరి. వేగంగా గ్రూప్–2 పరీక్షల ఫలితాలు ఇస్తాం. పది రోజులుగా అన్ని అంశాలను సమీక్షించుకున్నాం. పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయని టీజీపీఎస్సీ ఛైర్మన్ పేర్కొన్నారు.

## నేటి నుంచి గ్రూపు`2 పరీక్షలు

ఎట్టకేలకు ఈ నెల 15, 16 తేదీల్లో పరీక్షలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. పరీక్షకు హాజరయ్యే వారు హాల్ టికెట్‌తో పాటు ఇటీవల దిగిన పాస్ పోర్టు సైజు ఫొటో, ప్రభుత్వంచే జారీ చేయబడ్డ ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని అధికారులు సూచించారు. ఇక మహిళా అభ్యర్థులకు మంగళసూత్రం, గాజుల వరకే అనుమతించనున్నారు. ఇతర ఆభరణాలు ఉంటే అనుమతించమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ చెప్పులే ధరించాలన్నారు. బెల్ట్‌లు, రిమోట్ కీస్‌కు అనుమతి లేదని తెలిపారు.

## రేపు వన్‌నేషన్... వన్ ఎన్నికల బిల్లు

న్యూఢిల్లీ, నినాదం:



దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ ముసాయిదా బిల్లులు ఈనెల 16వ తేదీన లోక్‌సభ ముందుకు రానున్నట్లు తెలిసింది. ఈ మేరకు అధికారిక వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. డిసెంబర్ 16న ‘వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు’ను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడిరచాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరుపడం మొదలైంది.

# దేశానికే ఆదర్శంగా కులగణన

**మొదటిపేజీ తరువాయి**

గెలవకపోతే టికెట్లు ఎందుకు ఇచ్చారని ప్రశ్నలు వస్తాయని చెప్పారు. కర్ణాటక సీఎం సిద్దరామయ్య కురుమ వర్గానికి చెందిన వ్యక్తినేనని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎట్టిపరిస్థితుల్లో ఎస్సీ కులాలకు అన్యాయం చేయనని, రిజర్వేషన్ల విషయంలో అందరికీ న్యాయం చేసే బాధ్యత తనదేనని తెలిపారు. హైదరాబాద్ లోని హోటల్ దసపల్లాలో గ్లోబల్ మాదిగ డే %–% 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తరాల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం ఓ వర్గం చేస్తున్న పోరాటానికి మద్ధతుగా.. ఇటీవల సుప్రీం కోర్టు నుంచి సానుకూల తీర్పు వెలువడిరది. దానిని ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులోని మాదిగ ఉపకులాల రిజర్వేషన్ల కేసులో బలమైన వాదనలు వినిపించినట్లు వెల్లడిరచారు. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మాదిగ కుల ఉపకులాల రిజర్వేషన్లపై స్పష్టమైన విధానాన్ని తెలియజేసిందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ అంశంపై ఎన్నికల సమయంలోనే తమ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టమైన ప్రకటన చేశారని గుర్తు చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. మాదిగలకు సంబంధించి అనుకూల నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు దానంతట అదే రాలేదని వ్యాఖ్యానించిన సీఎం రేవంత్ రెడ్డి.. మాదిగలకు అనుకూలంగా తీర్పు రావటంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ గారి నేతృత్వంలో ప్రత్యేకంగా న్యాయవాదులను నియమించి వాదనను వినిపించినట్లు తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు విలువరించటంతో ఇక రాష్ట్ర ప్రభుత్వం సైతం ఆ తీర్పును తూచా తప్పకుండా అమలు చేస్తుందని శాసనసభ వేదిక ప్రకటించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణ సమస్యలానే ఎస్సీ వర్గీకరణ సమస్యను జఠిలంగా మారిపోయిందన్న సీఎం రేవంత్ రెడ్డి.. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వాలు నిర్ణయం తీసుకుని అమలు చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. తరాలుగా మాదికలు ఆకాంక్షిస్తున్నట్లుగా రిజర్వేషన్ల వర్గీకరణ అంశంలో న్యాయం ఉందని.. వారికి న్యాయం చేయాలని ఆలోచన తమ ప్రభుత్వానికి ఉందని తెలిపారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కార్యచరణ మొదలుపెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడిరచారు. న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా వర్గీకరణను అమలు చేసేందుకు చేపట్టాల్సిన విధివిధానాలు పై అధ్యయనం చేసేందుకు అధ్యయనం చేస్తున్నామని, అందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించినట్లు తెలియజేశారు. 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని జ్యూడిషియల్ కమిషన్ సైతం నియమించినట్లు వెల్లడిరచారు. మరో వారం రోజుల్లో నివేదిక వచ్చే అవకాశం ఉందని, దాని ఆధారంగానే ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం మాదిగ కులస్తులు అడగకుండానే ప్రభుత్వంలో మంచి అవకాశాలు కల్పిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి.. సీఎం పేషీలో ఆ సామాజిక వర్గం వాళ్లు ఉండాలనే ఉద్దేశ్యంతోనే డాక్టర్ సంగీతను నియమించినట్లు తెలిపారు. వందల ఏళ్ల చరిత్ర ఉన్న ఉస్మానియా యూనివర్శిటీలో ఎన్నడూ లేనివిధంగా వైస్ ఛాన్స్ లర్ గా ఈ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించినట్లు తెలిపారు. %II ు% వీసీగా, విద్యా కమిషన్ మెంబర్ గా, ఉన్నత విద్యా శాఖలో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించామంటూ ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న స్కిల్ యూనివర్సిటీ బోర్డు డైరెక్టర్ గాను పగిడిపాటి దేవయ్యను నియమించామన్న రేవంత్ రెడ్డి.. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం మాదిగ సామాజిక వర్గానికి అన్యాయం జరగదని, జరగనివ్వనని తెలిపారు. ఎస్సీలకు న్యాయం చేసేందుకు అన్ని విషయాలు విధాలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఎస్సీ వర్గీకరణ అమల్లో కొంత ఆలస్యం కావచ్చని.. కానీ తప్పక న్యాయం జరుగుతుందని ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణను సమర్థవంతంగా అమలు చేసి బాధితులకు న్యాయం చేసే బాధ్యత తనదేనని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.



## రానున్న రోజుల్లో 400 జీసీ సెంటర్లు ఏర్పాటు



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిజిటల్ రంగంలో సాధికారత సాధించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ఇది ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అంతేకాకుండా నూతన కంపెనీలను ఆకర్షించేందుకు, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తోడ్పాటునందిస్తుందని చెప్పారు. హైదరాబాద్‌తోపాటు ద్వితీయ, తృతీయశ్రేణి నగరాలకు సైతం ఐటీ కంపెనీలను విస్తరించడం ద్వారా రాష్ట్ర సమతుల అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించినట్లు పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు, ఇందులో టెక్‌వేవ్ ఏర్పాటుచేసిన జీడీపీ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధిపై పెట్టుబడి పెట్టడం ద్వారా సమగ్ర, సుస్థిర, సమతులాభివృద్ధితోకూడిన పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. అమెరికాలోని హ్యూస్టన్‌లో ప్రధాన కార్యాలయం కగిలివున్న టెక్‌వేవ్.. హంగరీ, యూకే, దక్షిణాఫ్రికా, భారత్ తదితర 11దేశాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నది. కంపెనీకి చెందిన హైదరాబాద్‌లో కార్యాలయంలో ప్రస్తుతం 2,400మంది, అలాగే ఖమ్మంలో మరో 500మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. తాజాగా లక్ష చదరపు అడుగుల వైశాల్యంలో ఏర్పాటుచేసిన టెక్‌వేవ్ గ్లోబల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో మరో 1200మందికి ఉద్యోగాలు లభిస్తాయని సంస్థ వెల్లడించింది. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టెక్‌వేవ్ సహ వ్యవస్థాపకులు, ఛైర్మన్ జీ. దామోదర్ రావు, కంపెనీ వైస్ ప్రెసిడెంట్ చంద్రారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు రాజ్యాంగమే ఆధారం



**మొదటిపేజీ తరువాయి**

మన రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలిచింది. దేశం అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. ఈ దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలి. ప్రజల మధ్య ఐకమత్యం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్ప విధానం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత స్వార్థపరుల వల్ల అనేక కష్టాలు పడ్డాం. బానిస మనస్తత్వంతో ఉన్నవాళ్లు దేశాభివృద్ధికి ఆటంకం కలిగించారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారు'' అని మోదీ అన్నారు. ఉపాధిని వెతుక్కుంటూ పేదలు పలు ప్రాంతాలకు వెళ్తారని, పేదలకు ఇబ్బంది లేకుండా ‘వన్ నేషన్ – వన్ రేషన్ కార్డ్’ విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ‘‘పేదలు ఎక్కడున్నా రేషన్ సులువుగా తీసుకోలగాలి. ఆయుష్మాన్ కార్డు ద్వారా ఉచితంగా వైద్య చికిత్స అందిస్తున్నాం. డిజిటల్ ఇండియా దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. మన రాజ్యాంగం అన్ని భాషలను గౌరవించింది. రాష్ట్రాల మాతృభాషల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టాం. మాతృభాషలో చదివిన పిల్లల్లో సమగ్ర వికాసం సాధ్యపడుతుంది'' అని మోదీ అన్నారు. ‘‘మన రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు, రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించింది. భిన్నత్వంలో ఏకత్వ భావనను ఆ పార్టీ అర్థం చేసుకోలేదు. రాజ్యాంగ శక్తి, ప్రజల ఆశీర్వాదం మాకున్నాయి. మా పరిపాలన చూసి ప్రజలు మూడు సార్లు మాకు అధికారం ఇచ్చారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలు అండగా నిలిచారు. ఈ దేశాన్ని ఒకే కుటుంబం 55 ఏళ్లపాటు పాలించింది. ఆ కుటుంబం ఈ దేశానికి అనేక విధాలుగా నష్టం కలిగించింది. లోక్‌సభలో రాజ్యాంగంపై రెండో రోజులుగా చర్చ జరుగుతోంది. అధికార, విపక్ష ఎంపీలు రాజ్యాంగంపై తమ అభిప్రాయాలను వెల్లడిరచారు. రాజ్యాంగంపై చర్చకు ప్రధాని మోదీ సమాధానం ఇస్తున్నారు. నిన్న రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. దీనిపై విపక్షాల నుంచి ప్రియాంక గాంధీ స్పందించారు. రెండో రోజు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు. రెండో రోజు కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రాజ్యాంగంపై తన అభిప్రాయాలను వెల్లడిరచారు. ఈ సమయంలో అదానీ, అగ్నివీర్, పార్శ్వ ప్రవేశానికి సంబంధించి మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.ఈ నేపథ్యంలోనే విపక్షాల ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభకు వచ్చారు. ప్రధాని మోదీ లోక్‌సభకు చేరుకోగానే బీజేపీ ఎంపీలు జై శ్రీరామ్ నినాదాలు చేయడం ప్రారంభించారు. 75 ఏళ్ల రాజ్యాంగ యాత్ర గొప్ప ప్రయాణం అని ప్రధాని మోదీ అన్నారు. మన రాజ్యాంగ నిర్మాతల దీర్ఘకాలిక దృక్పథం, సహకారంతో ముందుకు సాగుతున్నాం. ఇది సంబరాలు జరుపుకోవాల్సిన క్షణం అని ప్రధాని మోదీ అన్నారు. ఈ ఉత్సవంలో పాల్గొన్న వారందరికీ ప్రధాని మోదీ అభినందనలు.లోక్‌సభలో రాజ్యాంగంపై జరిగిన చర్చకు ప్రధాని మోదీ స్పందిస్తూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, ఆ సమయంలో భారతదేశానికి వ్యక్తీకరించిన అన్ని అవకాశాలను అధిగమిస్తూ భారత రాజ్యాంగం ఇక్కడికి తీసుకువచ్చిందని అన్నారు. ఈ గొప్ప విజయానికి రాజ్యాంగ నిర్మాతలతో పాటు దేశంలోని లక్షలాది మంది పౌరులకు గౌరవపూర్వకంగా నమస్కరిస్తున్నానన్నారు. రాజ్యాంగ నిర్మాతలు ఈ విషయంలో చాలా స్పృహతో ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు. 1950 నుంచి భారతదేశంలో ప్రజాస్వామ్యం వస్తోందని నమ్మలేదు. భారతదేశ ప్రజాస్వామ్యం, భారతదేశ గణతంత్ర గతం చాలా గొప్పది. ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు ప్రధాని మోదీ. అందుకే భారతదేశాన్ని నేడు ప్రజాస్వామ్య మాతగా పిలుస్తున్నారు. మనది భారీ ప్రజాస్వామ్యం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యానికి తల్లి కూడా అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మహిళా సాధికారతపై ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. రాజ్యాంగంలో మహిళా శక్తి కీలక పాత్ర పోషించిందని ప్రధాని మోదీ అన్నారు. చాలా దేశాలు మహిళలకు ఓటు హక్కును చాలా ఆలస్యంగా ఇచ్చాయని, అయితే భారతదేశంలో రాజ్యాంగం మొదటి నుండి మహిళలకు ఈ హక్కును కల్పించిందని ఆయన గుర్తు చేశారు. భారత ప్రజాస్వామ్యం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు . అందుకే భారతదేశాన్ని ప్రజాస్వామ్య మాతగా పిలుస్తారు. మనది పెద్ద ప్రజాస్వామ్యం మాత్రమే కాదు. మనం ప్రజాస్వామ్యానికి తల్లి వంటిదని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

## రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలి

అగ్నివీర్, ప్రశ్నపత్రాల లీక్‌ల ద్వారా యువత బొటనవేలిని కత్తిరించారని మండిపడ్డారు. మద్దతుధర కోసం ఉద్యమిస్తున్న రైతుల బొటనావేలిని కత్తిరించారని దుయ్యబట్టారు. సామాజిక, ఆర్థిక సమానత్వం లేకుంటే రాజకీయ సమానత్వం ఉండదని అంబేడ్కర్ చెప్పారన్న రాహుల్, కులగణనతో సమానత్వం వైపు అడుగులేస్తామని తెలిపారు. మతం, జాతి, కులం, లింగం లేదా జన్మస్థలం ఆధారిత వివక్షను నిషేధించాలని రాజ్యాంగం చెబితే బీజేపీ మాత్రం విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని తెలిపారు. మనుస్మృతి వంటి ప్రాచీన విధానాలతోనే దేశం నడవాలని బీజేపీ కోరుకుంటోందని ఆరోపించారు. రాజ్యాంగం గురించి, భారతదేశాన్ని ఎలా నడపాలని ఆర్‌ఎస్‌ఎస్ సుప్రీం లీడర్ సావర్కర్ భావించారో చెబుతూ నా ప్రసంగాన్ని ప్రారంభించాలనుకుంటున్నాను. ‘‘రాజ్యాంగంలో చెత్త విషయం ఏమిటంటే, దానిలో భారతీయత ఏమీ లేదు. మనుస్మృతి అనేది మన హిందూ దేశానికి వేదాల తర్వాత అత్యంత పూజనీయమైనది. మన ప్రాచీన కాలం నుంచి మన సంస్కృతి, ఆచారాలు, ఆలోచనలు, ఆచరణలకు ఆధారమైంది.'' ఇవి సావర్కర్ చెప్పిన మాటలు. సావర్కర్ తన రచనల్లో మన రాజ్యాంగంలో భారతీయత ఏమీ లేదని స్పష్టంగా చెప్పారు. రాజ్యాంగాన్ని మనుస్మృతితో భర్తీ చేయాలని ఆయన చెప్పారు. దానికి వ్యతిరేకంగానే మేం పోరాటం చేస్తున్నామన్నారు. మరోవైపు, భారత్‌లో అందరికీ సమాన ఓటు హక్కు ఉన్నప్పటికీ ఇక్కడ మైనారిటీలకు ఎలాంటి హక్కులు ఉండడం లేదని దుష్ప్రచారం చేయడం సరికాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ విపక్షాలకు హితవు పలికారు. 75 ఏళ్ల రాజ్యాంగ ప్రస్తానంపై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో మాట్లాడిన రిజిజూ మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్‌తోపాటు %చీణA% ప్రభుత్వాలు కూడా ఎంతో కృషి చేశాయని చెప్పారు. ఇప్పుడు విపక్షాలు వారి వ్యాఖ్యలతో అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠను దిగజార్చవద్దని హితవు పలికారు. భారత్‌లో మైనారిటీలకు చట్టబద్ధమైన భద్రత ఉందన్న మంత్రి ప్రభుత్వం ఆ నిబంధనకు కట్టుబడి ఉందని వివరించారు. ఐరోపా దేశాల్లో 48 శాతం మైనారిటీలు, ముఖ్యంగా ముస్లింలు వివక్ష ఎదుర్కొంటున్నారని ఒక సర్వేలో తేలిందన్నారు. ఫ్రాన్స్, స్పెయిన్ దేశాల్లో బురా?లు ధరించిన ముస్లింలపై అభ్యంతరం వ్యక్తం అవుతోందని గుర్తుచేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌లోని సిక్కులు, హిందువులు, క్రైస్తవుల పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలిసిందేనని వివరించారు. టిబెట్‌లో అయినా మయన్మార్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్గానిస్థాన్‌లో అయినా– మైనారిటీల పట్ల అణచివేత జరిగితే, వారికి ఏదైనా కష్టం వస్తే వారు రక్షణ పొందేందుకు మొదట వచ్చే దేశమేదైనా ఉందంటే అది భారతదేశమే. ఇది సురక్షితం కాబట్టే ఇక్కడకు వస్తారు. అలాంటప్పుడు ఈ దేశంలో మైనారిటీలకు భద్రత లేదని ఎలా అంటారు ? మైనారిటీ, మెజారిటీ వ్యక్తుల మధ్య, ప్రతీ ఇంట్లో ప్రతీ కుటుంబంలో చిన్న చిన్న గొడవలు రావడం సహజం. అంతమాత్రాన దేశ ప్రతిష్టను దెబ్బతీసే మాటలు మాట్లాడకూడదు. ఒక పార్టీ కోసం ఈ మాట చెప్పడం లేదు, దేశం కోసం చెబుతున్నారాణి అన్నారు.

# విద్యార్థుల ఉన్నత చదువులతోనే రాష్ట్ర పునర్నిర్మాణం

**మొదటిపేజీ తరువాయి**

అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో పిల్లల చదువుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఖర్చును తెలంగాణను పునర్నిర్మాణంలో వారిని భాగస్వాములుగా, భవిష్యత్తు తరాలను నిర్మించడానికి పెడుతున్న పెట్టుబడిగా మాత్రమే చూడాలన్నారు. సాంఘీక సంక్షేమ పాఠశాలల ప్రమాణాలను పెంచాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పెంచడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని అధికారులకు సూచించారు. ప్రైవేటు విద్యా సంస్థలతో పోల్చితే ప్రభుత్వ విద్యాలయాల్లో క్వాలిఫైడ్ టీచర్లు, మంచి వసతులు, మంచి జీతాలు ఉన్నా, ఎందుకు ప్రమాణాలు పెంచలేకపోతున్నామో ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 లక్షల మంది చదువుతుంటే, 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో టాలెంట్ ఎక్కువగా ఉంటుందని, ప్రభుత్వ స్కూళ్లలో తక్కువగా ఉంటదన్న అపోహను తొలగించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ స్కూళ్లలో చదువుతున్న వారు అనాదలు కాదు, వాళ్లు రాష్ట్ర సంపద అన్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఎనిమిది ఏళ్ళ నుంచి డైట్ చార్జీలను పెంచలేదని, 16 ఏండ్లుగా కాస్మొటిక్ చార్జీలను పెంచలేదన్నారు. ప్రజా ప్రభుత్వం అన్నీ పరిశీలించి 40 శాతం మేరకు డైట్ చార్జీలను 212 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచామన్నారు. గతంలో ఆరు నెలలకో సంవత్సరానికో ఒకసారి నిధులు విడుదల చేసే వారని, ఇప్పుడు ప్రతి నెలా 10 వ తేదీలోగా గ్రీన్ చానెల్ ద్వారా నిధులు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ దశ, దిశను మార్చడానికి, తెలంగాణ పునర్నిర్మాణంలో వారిని భాగస్వామ్యం చేయాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. భవిష్యత్తులో కూడా రెసిడెన్షియల్ స్కూళ్లను పరిశీలిస్తానని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. విద్యార్థులతో మెస్ మేనేజ్‌మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి వారిని భాగస్వాములను చేయడం ద్వారా వారికి అవసరమైన ఆహారాన్ని వారే ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రతిసారీ విద్యా సంవత్సరం ప్రారంభంలో ఏదో ఒక సమస్య రాకుండా ముందుగానే పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం. స్కూల్ యూనిఫామ్ బాధ్యతను రాష్ట్రంలోని మహిళా సంఘాలకు అప్పగించామన్నారు. కుట్టు పనికి ఇచ్చే రుసుమును కూడా రూ.25 నుంచి రూ.75 కు పెంచామన్నారు. స్కూళ్లకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించామని, వారంలో రెండు మూడు రోజులు రెసిడెన్షియల్ స్కూళ్లను సందర్శించాలని ప్రజాప్రతినిధులు, అధికారులను ఆదేశించామని అన్నారు. కార్యక్రమం ముందుగా విద్యర్థినీలతో వాయిద్య పరికరాలతో ప్రదర్శించారు. ప్రభుత్వ పాఠశాల నుండి మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థినీలకు ల్యాప్ ట్యాప్ లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతీమా పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# చొక్కాల ఇసుక రీచ్‌లో..
# అక్రమాలు

- అనుమతులు ఒకచోట తవ్వకాలు మరోచోట
- రహదారి కోసం అడ్డదారులు
- ఏజెన్సీ చట్టాలకి తూట్లు
- రైజింగ్ బినామీల ఇష్టారాజ్యం
- అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు
- పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం

**వెంకటాపురం(నూగూరు) డిశంబర్ 15 (నినాదం న్యూస్) :** ములుగు జిల్లా పరిధిలోని వెంకటాపురం(నూగూరు) మండలం లో చొక్కాల ఇసుకరీచ్ పేరుతొ అనుమతులు పొందిన సొసైటీ అక్రమాలకి పాల్పడుతుంది సొసైటీ సభ్యులకి ఎక్కువ లాభాన్ని ఇస్తాం మా వెంట ఉండాలి మీము చెప్పింది చేయాలంటూ వారితో ఏజెన్సీ చట్టాలకి విరుద్ధంగా అగ్రిమెంట్ లు చేసుకున్న మాఫియా ఒకటి మండలంలో హల్ చల్ చేస్తుంది వారు అనుకున్న పనిలో భాగంగా వారి ప్రణాళిక అమలు చేసే పనిలో పడ్డారు వారు చే జిక్కున్న ఇసుక సొసైటీని నిభంధలకి విరుద్ధంగా సిద్దమైన బినామీ రైజింగ్ కాంట్రాక్టర్లు అనుకున్న నిభందల ప్రకారం తరలిస్తే ఎక్కువ ఖర్చు, వ్యయం ఆవుతుంది అని భావించి గోదావరి గర్భం లో రహదారి నిర్మించి అధికారుల కళ్ళు కప్పి, లేదా మామూళ్లు ఇచ్చి ఇసుకను వడ్డుకి తెచ్చేందుకు సిద్ధం అయ్యాడు దాని పనిలో భాగంగా వీరభద్రవరం గ్రామం సమీపంలో ఒక అసైన్ మెంట్ భూమిని ఏంచికొని అక్కడి నుంచి గ్రావెల్ తరలించి గోదావరిలో రహదారి నిర్మించేందుకు సిద్ధంమై అక్రమాలకి పాల్పడుతున్నారు ఎటువంటి అనుమతులు లేకుండా మైనింగ్ నిభందలకే తలకొట్టేలా ఇష్టారీతినా ఇక్కడ రోజు తవ్వకాలు జరుపుతూ ఎంతో విలువైన మొరం (గ్రావెల్)ను ఇక్కడి నుంచి తరలించి గోదావరిలో గర్భం లో గ్రామాల్లో తలదాన్నెలా రహదారిని చేపట్టాడు.

**తావ్వకాలపై పట్టింపు లేని శాఖలు:**
ఇంత ఏజెన్సీలో నిభందలకి విరుద్ధంగా అక్రమ తవ్వకాలు చేసి గోదావరి గర్భంలో రహదారి నిర్మాణం జరుగుతున్న అటూ దిక్కుగా చూసే అధికారులే కాక సంబందిత శాఖలు అధికారులు అయిన రెవిన్యూ, మైనింగ్ శాఖ చెందిన అధికారులు మామూళ్ళ మత్తులో ఉన్నారు అనేది ఇక్కడ జగమెరిగిన సత్యం క్షేత్ర స్థాయిలో ఉన్నంతధికారులు పరిశీలన చేస్తే విస్తూ పోయే నిజాలు బయటకి రావడం ఖాయం కలెక్టర్ స్థాయి నుండి అందరికి మామూళ్లు ఇచ్చాము మమ్మలిని ఎవరు అడ్డుకునేది అనే స్థాయిలో ఇక్కడ రైజింగ్ కాంట్రాక్టర్ లు ఉన్నారు అంటే వారు వారు అధికారులని ఏ స్థాయిలో ముడులతో కట్టడి చేసారో అర్ధం చేసుకోవచ్చు.

**అనుమతులకి దూరంగా తవ్వకాలు:**
చొక్కాల పేరుతో ఇసుకరీచ్ రావడం తో దానిని దక్కించుకున్న రైజింగ్ కాంట్రాక్టర్ ఇచ్చిన అనుమతులను తారుమారు చేసినట్టు తెలుస్తోంది తవ్వాకాలకి అనుమతులు ఇచ్చిన చోట కాకుండా ఇసుక ఎక్కువ లోతు తవ్వినా ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అనువైన ప్రాతం ఎంచుకొని సర్వే చేసే సందర్భంలో ముడుపులు ముట్టజెప్పి దానిని సైతం మార్చినట్టు సమాచారం నర్సిరెడ్డిగూడెం పేరుతో వీరభద్రవరం లో స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసేలా చక్రం తిప్పి చొక్కాల గ్రామం లో అయితే ఇబ్బంది కలుగుతుంది అని వారికి ఇబ్బంది లేకుండా వీరభద్రవరం లో డంపింగ్ చేసే విధంగా నిభందనలు పక్కకు నెట్టిపించి మరి అక్కడ అనుమతులు పొందారు అనేది ఇక్కడ తేటతెల్లం ఆవుతుంది.

**కలెక్టర్ దృష్టి సారించాలి..**
మండలం పరిధిలో చొక్కాల పేరుతో ఇసుక రీచ్ పొందిన ఇక్కడ క్షేత్ర స్థాయిలో అన్ని లోభ భూహిష్టం గా ఉన్నాయి అనేది జగమెరిగిన సత్యం అలాంటి ఇసుకరీచ్ కోసం ఇక్కడ ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ మైనింగ్ చేసి గోదావరి గర్భం లో రహదారి నిర్మిస్తున్న అటూ మైనింగ్ శాఖ, స్థానిక రెవిన్యూ శాఖ అటువైపుగా చూడకపోవడంతో పాలు అనుమానాలకి తావుఇస్తుంది ఇప్పటికైనా దీనిపై జిల్లా పాలనాధికారి స్పందించి సరైన విచారణ జరిపితే విస్తూ పోయే నిజాలు బయటకి వస్తాయి..

**అక్రమాలు వెలుగుతీసే వారిపై దాడులు**
ఇక్కడ అడ్డగోలు అనుమతులు పొంది నిర్వహణకు సిద్ధం అయిన చొక్కాల ఇసుక రీచ్ సొసైటీ సభ్యులు. వాళ్ళని కీలు బొమ్మలు గా ఆడిస్తున్న తెరవెనుక ఉన్న రైజింగ్ కాంట్రాక్టర్లు తప్పులమీద తప్పులు చేస్తున్నారు వారి రీచ్ రీచ్ రహదారి కోసం అడ్డదార్లు తొక్కడం తో పాటు దానిలో ఉన్న నిజాలను వెలికి తీయడానికి వెళ్లిన విలేకర్ల పై దాడులకి పాల్పడుతున్నారు. అమాయక సొసైటీ సభ్యులను రెచ్చగొట్టి వారిని వాడుకుంటున్నారు. శుక్రవారం నాడు అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేస్తున్నట్టు తెలిసి అక్కడికి వెళ్లిన మీడియాకి చెందిన విలేకర్ల పట్ల దురుషుగా ప్రవర్తించడంతో పాటు వారి చరవాణిలు(సెల్ ఫోన్ )లు లక్కోవడం తో పంచాయతీ పోలిస్టేషన్ కి చేరినట్టు సమాచారం ఏది ఏమైనా అక్రమ అనుమతులు పోదడంతో పాటు ఇస్టారీతినా ఇక్కడ అక్రమ తవ్వకల పై చర్యలు తీసుకోవలిసిన అవసరం ఎంతైనా ఉంది.. ఇదే ఇసుక సొసైటీ పేరుతో నడిచే అక్రమాలపై నినాదం పాఠకులకి వరుస కథనాలు అందించనుంది.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. SENIOR CIVIL JUDGE: R.R. DISTIRCT COURT AT : NTR NAGAR
E.PNo. 314 OF 2014
IN
ABR/CENo. 351 OF 2012
**Between:**
M/s.Margadarsi Chit Fund Pvt Ltd, ..Decree Holder
And
Mr.C.Pramod & Others. ...Judgement Debtors.
T0
Mr.C.Pramod, S/o.C.Janga Reddy, R/o.H.No.2-28, Injapur (V). Hayath Nagar (M), R.R.District. ... J.D.No.01
Mrs.C.Prema Kala,W/o.C. Janga Reddy, R/o.H.No.2-28, Injapur (V). Hayath Nagar (M), R.R.District. ... J.D.No.02
Mr.B.Balwanth Reddy, S/o.B.Janga Reddy, R/o.H.No.2-28, Injapur (V). Hayath Nagar (M), R.R.District. ..J.D.No.05
TO WHOMSOEVER IT MAY BE CONCERN
The below mentioned movable properties are brought for sale to realize the Decree Debt of Rs.6.,74,6 1 2/- Hence this notice is hereby given to the public that the attached movables (in the above said case) will be sold by auction by the Bailiff of the above said Court on 23.12.2024 at 10.30 A.M., at R.R.District Court premises, NTR Whoever is interested in purchasing can attend and participate in bid which is open to one and all.
**PROPERTY OF JDR.Nos.1,2 & 5.**
1. Fridge 5.Dining Table with 4 Chairs
2. Washing Machine 6.Air Conditioner
3. Sofa Set 7. Deewan
4. Television 8. Tea Pai
The terms and conditions of the sale may be ascertained from the Bailiff of the said Court.
/BY ORDER OF THE COURT /
NTR NAGAR,
Dt:
**C.V.NARAYANARAO,**
Advocate for Decree Holder,
Flat No.401, Vaishnavi Chitracoot
Opp:Hotel Tourist Plaza,
Kachiguda, Hyderabad-27.



## దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి
- రఘునాథ రామలింగేశ్వర స్వామి నూతన కమిటీ ఎన్నిక



**కోదాడ/అనంతగిరి, డిసెంబర్ 13(నినాదం న్యూస్):** నియోజకవర్గ వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి సహకరిస్తానని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం అనంతగిరి మండల కేంద్రంలోని రఘునాథ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం, ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.దేవాలయ డివిజన ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో దేవాలయ కమిటీ చైర్మన్ గా తీగల నరసింహారావు ,ఆరుగురు ధర్మకర్తలు శ్రీను, రాజకుమారి, నరేష్ కుమార్, నాంచారమ్మ, కృష్ణ, నాగార్జున ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధ్యక్షుడు నరసింహారావును ను,ధర్మకర్తలను ఆమె ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.అనంతగిరి మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.త్వరలోనే జిల్లాలోని అనంతగిరి మండలాన్ని ఒక ఉన్నతమైన స్థానానికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యేను నూతనంగా ఎన్నికైన చైర్మన్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, టీపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్తవరపు పాండురంగారావు, కొండపల్లి వాసు,దేగ కొండయ్య, చుండూరు వెంకటేశ్వర్లు, వేనేపల్లి వెంకటేశ్వరరావు, ఈవో చలపతి, సంబంధిత అధికారులు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్



**జమ్మికుంట, డిసెంబర్ 14 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య సోదరుడు బుచ్చన్న అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి రమేష్ దేశిని కోటి సాయిని రవి కౌన్సిలర్ బొంగోని వీరన్న గౌడ్ రావి కంటి రాజు పొన్నగంటి రామ్ నాయకులు మైస మహేందర్ వీణవంక మండల అధ్యక్షుడు ఎండి సాహెబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# విద్యా శాఖలో సమగ్ర సమ్మె ముసలం

- రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిన విద్యా సేవలు
- త్వరలో సమ్మె యోచనలో ఎండీఎం వర్కర్లు

**నర్సంపేట, డిసెంబరు14 (నినాదం న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా విద్యా శాఖ లో భాగమైన సమగ్ర శిక్షా అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు సమ్మె చేస్తుండడం తో విద్యా కార్యకలాపాలు దాదాపు నిలిచిపోయాయి.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పీసీసీ అధ్యక్షుని హోదాలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.ఛాయ తాగినంత సేపట్లో సమస్యను పరిష్కరిస్తానని తెలిపిన వారే ప్రభుత్వంలో ఉండిన నేపథ్యంలో పరిష్కారం చూపకపోగా ఉద్యోగులకు ప్రత్యామ్నాయంగా మిగులు ఉపాధ్యాయులతో పని చేయించుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.విద్యా హక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులు భోదన తప్పితే మరో పని చేయుటకు ఆస్కారం లేనందున ప్రభుత్వమే నిబంధనలు ఉల్లంఘిస్తే అనేక విమర్శలు వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వాలు కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్నాయని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో క్రమబద్ధీకరణ, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని సమ్మె చేస్తున్నారు.

**రెంటికి చెడ్డ రేవడిలా :**
సమగ్ర శిక్షా అభియాన్ అనేది కేంద్ర ప్రభుత్వం ద్వారా విద్యా కార్యకలాపాలు నిర్వహించే ఒక స్కీం. ఈ స్కీమ్ ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాలకు నిధులు కేటాయించి విద్యా విధానాలు అమలు చేస్తున్నాయి.60 :40 నిష్పత్తిలో కేంద్రం రాష్ట్రం వాటాలు ద్వారా నిధులు కేటాయించి విద్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటారు.రాష్ట్ర వ్యాప్తంగా 19350 పై చిలుకు ఉద్యోగులు ఈ పథకం కింద పనిచేస్తుండగా వరంగల్ జిల్లాలో 500లకు పైగా ఉద్యోగులు ఉన్నారు. కేంద్ర పథకం అని రాష్ట్రాలు రాష్ట్రాల వాటా ఉంది. ఆ ప్రాంతంలోని ఉద్యోగులే కాబట్టి రాష్ట్రమే భాద్యత తీసుకుంటుంది అని కేంద్రం చిన్న చూపు చూడడంతో ఈ ఉద్యోగుల సంక్షేమం కోసం ఆలోచన చేసే వారు లేక రెంటికీ చెడ్డ రేవడిగా మారింది. దేశ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మెరుగవ్వాలంటే నాణ్యమైన విద్యా విధానాలు ఉన్నత ప్రమాణాలు పాటించాలి. విద్యా వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల దయనీయ




పరిస్థితి చూస్తుంటేనే ప్రభుత్వాలకి విద్యా వ్యవస్థ ను మెరుగు పర్చడం పైన ఎంత చిత్త శుద్ధి ఉందో అర్థం అవుతుంది.

**సమ్మె నేపథ్యం :**
శతాబ్దాలుగా పనిచేస్తూ కూడా కనీస వేతనాలు పొందని క్రమంలో విసిగి వేసారిన ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో సెప్టెంబర్ 2023 లో నెల రోజుల పాటు ఉధృతంగా పోరాటం చేశారు. ఎన్నో అడ్డంకులు ఎదురైనా కూడా ఎదురొడ్డి పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం స్ఫూర్తిగా ఏకశిలా పార్కు వేదికగా తమ గళం వినిపించారు. ఈ క్రమంలో ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యేలు మంత్రులు సైతం ప్రతిపక్ష నాయకులుగా వచ్చి తమ మద్దతును ప్రకటించారు. సాక్షాత్తు ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి దీక్షా శిబిరానికి విచ్చేసి "మన ప్రభుత్వం వచ్చిన వెంటనే చాయ్ తాగినంత సేపటిలో మీ సమస్య పరిష్కారం అవుద్ది" అని ప్రకటించారు. దీనితో ఉద్యోగులు అందరూ కొత్త ప్రభుత్వంలో తమ బతుకులు బాగైతాయని ఆశించారు. కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం విజయోత్సవాలు నిర్వహిస్తున్నప్పటికీ తమకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తు సమ్మె ద్వారా ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేస్తున్నారు.

**క్రమబద్ధీకరణ- టైం స్కేల్ లక్ష్యం :**
రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులతో నియమితులై అన్ని రకాల ఉన్నత విద్యార్హతలు కలిగి ఉండి కనీస వేతనాలు నోచుకోకుండా సమగ్ర శిక్షా అభియాన్ లో ఉద్యోగం చేస్తూ తమ భవిష్యత్ ను తాకట్టు పెట్టారు.దశాబ్దాలుగా వెట్టి చాకిరి చేస్తున్న వీరు మొదటగా తెలంగాణ వస్తే కాంట్రాక్టు వ్యవస్థ లేకుండా ప్రతి ఒక్కరిని క్రమబద్ధీకరణ చేస్తారన్న ఆశతో ఉన్నారు. కానీ రాష్ట్రాలు ప్రభుత్వాలు మారిన తర్వాత కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. వీరి జీవితాల్లో ఎలాంటి పురోగతి లేదు. విద్యా శాఖలో కేజీబీవీ యూ ఆర్ ఎస్ లలో ఉపాధ్యాయ నాన్ టీచింగ్ సిబ్బంది తో పాటు మండల విద్యా వనరుల కేంద్రంలో పాఠశాలల్లో రాష్ట్ర విద్యాశాఖ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో వివిధ హోదాల్లో ఎస్.ఓ సీఆర్టీ పీజీ సీఆర్టీ ఎం.ఐ. ఎస్ సిసిఓ ఐఈఆర్పి సిఆర్పి పీటీఐ సిస్టం అనలిస్ట్ ఏ పీఓ మెసెంజర్ అటెండర్ ఇలా అనేక హోదాల్లో విద్యా శాఖ కార్యక్రమాలను తమ భుజాలపై మోస్తున్న క్షేత్ర స్థాయి సిబ్బంది పై ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించి క్రమబద్ధీకరణ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.వారి హోదాలకు అనుగుణంగా కనీస వేతన స్కేల్ అమలు చేయాలని కోరుతున్నారు.

**ఉపాధ్యాయ సంఘాల మద్దతు :**
ఒక మండల విద్యాభివృద్ధి లో ఉపాధ్యాయుడి పాత్ర ఎంత ముఖ్యమో అంకిత భాగంతో పనిచేసే నాన్ టీచింగ్ సిబ్బంది పాత్ర ఎంతో ఉంటుంది. ఉపాధ్యాయులకు బోధన తప్పితే బోధనేతర పనులు అప్పగించకూడదు. మండల విద్యా వనరుల కేంద్రంగా ఎంఈఓ పరిధిలో పనిచేసే ఈ కాంట్రాక్టు ఉద్యోగులు మండల విద్యా వనరుల కేంద్రం ద్వారా విద్యా కార్యక్రమాలు అమలు, ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా తమకు కేటాయించిన పనిని సక్రమంగా గడువులోగా పూర్తి చేస్తారు.ఇటు విద్యాశాఖ అధికారులకు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న విద్యా కార్యక్రమాలను అమలు అయ్యేలా చూస్తారు. పాఠశాలల నుండి రిపోర్టులు ఎప్పటికప్పుడు సేకరించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అధికారులకు తద్వారా సమాజానికి విద్యా సమాచారం అందించడంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల పాత్ర భాగస్వామ్యం 90 శాతం ఉంది. సమ్మె కారణంగా విద్యా వనరుల కేంద్రం తలుపులు మూత పడడం వలన విద్యా కార్యకలాపాలు నిలిచిపోయాయి. ప్రభుత్వం అపార్ ఐడీ ను ప్రవేశ పెట్టి విద్యార్థి సమగ్ర సమాచారం అందులో నిక్షిప్తం చేసేందుకు చర్యలు తీసుకుంది. కానీ సమ్మె కారణంగా ఈ విషయంలో పురోగతి లేదు. మధ్యాహ్నం భోజన పథకం అమలు కూడా సందిగ్ధంలో ఉంది. బిల్లుల చెల్లింపు కూడా ఆలస్యం కానుంది. మధ్యాహ్న భోజనం అమలు తీరు ప్రశ్నార్థకంగా మారింది. ఎంఈఓ ఒక్కరే అన్ని పనులు చేయాల్సి రావడంతో వారిపై భారం పడుతోంది. ఉపాధ్యాయుడితో కాంట్రాక్టు ఉద్యోగుల పనిని చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నట్లు తెలుస్తోంది. కానీ విద్యా హక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయుడు భోదన మాత్రమే చేయాలి.ఉపాధ్యాయ సంఘాలు కూడా వీరికి మద్దతుగా నిలుస్తున్నాయి. ఈ క్రమంలో వారు ప్రత్యామ్నాయం గా కాంట్రాక్ట్ ఉద్యోగుల విధులు నిర్వహించటానికి ముందుకు రాక పోవచ్చు.తమకు వేరే విధులు అప్పగించటాన్ని స్వచ్ఛందంగా వ్యతిరేకించచ్చు.

**విద్యా శాఖలో మరో సమ్మె!:**
పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించే ఏజెన్సీ లు సైతం గడిచిన రెండు మూడు రోజుల నుండి రాస్తా రోకో లకు శ్రీకారం చుట్టాయి. ఇప్పటికే నష్టం వస్తుందని ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తుండగా, మెనూ ప్రకారం అందించలేని స్థితి పెరిగిన నిత్యావసరాల ధరలతో ఉంది. ఇందుకు తోడు గుడ్డు రేట్ మార్కెట్లో 7-8 రూపాయలు ఉండగ వీరికి 5 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. దీనితో నష్టాలే తప్పితే రోజు కూలీ కూడా గిట్టుబాటు కావడం లేదు. ఇప్పటికే ముందుగా పెట్టుబడి పెడుతూ 4-5 నెలల తరబడి బిల్లుల కోసం ఎదురుచూస్తున్న వీరు కూడా తమ డిమాండ్ల సాధన కోసం రోడ్డెక్కే పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె తో ఇబ్బందులు పడుతున్న విద్యా శాఖ అధికారులు వీరు కూడా బడి మాని రోడ్డు ఎక్కితే పరిస్థితి ఏంటి అన్న ప్రశ్న తలెత్తుతుంది.ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని, ఎస్ఎస్ఏ అంటే సమగ్ర శిక్షా అభియాన్ మాత్రమే కాదని ఎస్ ఎస్ ఏ అంటే సాదుకుంటారో, సంపుకుంటారో, ఆదుకుంటారో తేల్చండి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# క్రీడా ప్రాంగణాలు ఉన్నట్టా లేనట్టా..!

- మందుబాబులకు అడ్డాగా మారుతున్న ప్రాంగణాలు..
- జిల్లాలో 475 గ్రామ పంచాయతీలు
- సగానికిపైగా వినియోగంలోకి రాని ప్రాంగణాలు
- ఇప్పటికైనా వినియోగంలోకి తేవాలంటున్న క్రీడాకారులు

**కోదాడ,డిసెంబర్ 13(నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లోని యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామంలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగాణాల నిర్మాణాలకు 2020లో అప్పటి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. శారీరకధారుద్యం, మానసిక ఉల్లాసానికి తోడ్పడేవిధంగా గ్రామీణ క్రీడా ప్రాంగణం నిర్మించాలి. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ప్రభుత్వ స్థలం గుర్తించి ఉపాధిహామీ నిధులతో అధికారులు ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే దాదాపు అన్ని గ్రామాల్లో ప్రాంగణాలు పూర్తయ్యాయి. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పనులు పూర్తి చేయించారు. అయినా అవి పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావడం లేదనే విమర్శలు వెలువడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఒక్కొక్క క్రీడా ప్రాంగణానికి రెండు లక్షల నుంచి 5 లక్షల వరకు పట్టణాలలో ఆరు లక్షల వరకు ఖర్చు చేయగా ప్రస్తుతం అవి వృధాగా దర్శనమిస్తున్నాయి.

**436 క్రీడా ప్రాంగ ణాలు...**
సూర్యాపేట జిల్లాలోని 475 గ్రామాలతో పాటు వాటి ఆవాస గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే గ్రామాల్లో పలు చోట్ల ప్రభుత్వ స్థలాలు లభించలేదు. జిల్లాలో మొత్తం 613 క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, స్థలాల సమస్య కారణంగా 436 చోట్ల మాత్రమే ఏర్పాటుచేశారు. అదేవిధంగా జిల్లాలోని ఐదు మునిసిపాలిటీల పరిధిలో 17 ప్రాంతాల్లో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేశారు. సూర్యాపేట మునిసిపాలిటీలో ఆరు, కోదాడలో నాలుగు, తిరుమలగిరి, నేరేడుచర్లలో రెండు చొప్పున, హుజూర్‌నగర్‌లో మూడు క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేశారు.

**నిధులు వృథా...** జిల్లాలో కోట్ల రూపాయల నిధులతో క్రీడాప్రాంగణాలు ఏర్పాటుచేయగా, ప్రస్తుతం అవి నిరుపయోగంగా ఉండటంతో నిధులు వృథా అయ్యాయి. గతంలో ఉన్న క్రీడా మైదానాల్లో మట్టి పోసి నిధులు డ్రా చేశారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో, గ్రామాల శివారున క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఉపయోగం లేని చోట మట్టిపోసి వాలీబాల్ ఆడేందుకు అవసరమైన స్తంభాలను మాత్రమే ఏర్పాటు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రన్నింగ్ ట్రాక్, వాలీబాల్ కోర్టు, యువత కసరత్తులు చేసేందుకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయాలి. కానీ, దానికి విరుద్ధంగా క్రీడాప్రాంగణాలను అధికారులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఇది వరకే క్రీడా మైదానాలు ఉండగా, అక్కడే తూతూమంత్రంగా మట్టిపోసి బోర్డులు ఏర్పాటు చేసి నిధులు డ్రా చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.




**ఊరికి దూరంగా ఉండటంతో...**
ఎగ్రామాలకు దూరంగా నిర్మించినవి కొన్ని, ప్రభుత్వ పాఠశాలలో నిర్మించినవి. మరికొన్ని అదేవిధంగా క్రీడాకారులకు ఉపయోగపడేవిధంగా ఏర్పాట్లు లేకపోవడంతో పెద్దగా ఆసక్తి చూపడంలేదు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు... క్రీడా ప్రాంగణాలను ఎకరం స్థలంలో నిర్మించాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. కానీ గ్రామాల్లో స్థలం కొరతతో ప్రతిపాదనను కుదించారు. పదిగుంటల నుంచి స్థలలాను అధికారులు గుర్తించి నిర్మాణాలు చేపట్టారు. ఇందులో తోరణం, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, పిల్లర్ల కోసం రూ.55 వేలు వెచ్చించారు. స్థలాన్ని చదును చేసేందుకు అక్కడ ఉన్న స్థలాన్ని బట్టి మరిన్ని నిధులు మంజూరైయ్యాయి.కొన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణం గ్రామానికి దూరంగా నిర్మించడంతో గ్రామస్తులు అక్కడికి వెళ్లలేకపోతున్నారు. ఎంపీడీవో, ఇతర అధికారులు చొరవ తీసుకొని అవగాహన కల్పిస్తున్నా గ్రామస్థులు వినియోగించుకోవడం లేదు. కొన్ని గ్రామాల్లో ధాన్యం అరబోసుకోవడానికి, ఇతరపనులకు క్రీడా ప్రాంగణాలను గ్రామస్థులు వినియోగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని క్రీడా ప్రాంగణాలను వినియోగంలో తీసుకురావాలని క్రీడాకారులు, జిల్లాలోని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**మందుబాబులకు అడ్డా...!**
క్రీడాప్రాంగణాలు మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని పలువురు క్రీడాకారులు ఆరోపిస్తున్నారు. ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలపై దృష్టి సాధిస్తుందా లేదా అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.



సంపాదకీయం

## అల్లు అరెస్టులో రాజకీయ అత్యుత్సాహం

ఎవరైనా ప్రముఖుని అరెస్టు జరిగిన సందర్భంలో సహజంగానే చర్చ అంతా ఆ వ్యవహారం చుట్టే తిరుగుతుంది. మంచి చెడులు తప్పొప్పుల మాటలు అప్పుడు కనిపించవు. ఎవరికి తోచిన విధంగా వారు స్పందిస్తారు. ప్రజాదరణ కలిగిన నటుడు అల్లు అర్జున్ అరెస్టు విషయంలోనూ ఇదే జరుగు తోంది. ఇందులో వింత ఏమీ లేదు. ఈ అరెస్టు వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా కూడా చర్చనీయాంశంగా మారింది. అయితే అల్లు అర్జున్ అరెస్టుపై సినిమా ఇండస్ట్రీ కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, నేతలు స్పందించారు. ఇంకా స్పందిస్తూనే ఉన్నారు. గతంలో ఎప్పుడూ ఈ స్థాయి స్పందన రాలేదు. అల్లు అర్జున్‌కు రాజకీయాలకు సంబంధం ఏమిటి అనే ప్రశ్న ఇప్పుడు అనివార్యంగా వస్తుంది. అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన వెంటనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు ఆగమేఘాల మీద స్పందించారు. అరెస్టు చేయడాన్ని ఖండిరచారు. ఆ తర్వాత బీజేపీ నుంచి కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి నాయకులు స్పందించి.. అరెస్టును తప్పుబట్టారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ కాబట్టి వీరు అరెస్టయిన వ్యక్తికి మద్దతు ఇచ్చారని అనుకోవచ్చు. కానీ ఈ ఒక్క కారణం సరిపోతుందా అనేది ప్రజలే తేల్చాలి. ఇదే సమయంలో కాంగ్రెస్ తరఫున సీఎం రేవంత్ రెడ్డి మొదలుకొని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వరకూ ఈ అరెస్టుపై స్పందించారు. కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి.. చట్టం తన పని తాను చేసుకుపోతుందనేది రొటీన్ డైలాగ్. వీరూ అదే మాట చెప్పారు. అరెస్టును సమర్థించారు. నిజమే చట్టం తన పని తాను చేసుకుపోతుంది.. చేసుకుపోవాలి కూడా. కానీ ఇంత అత్యుత్సాహంతో ..వదిలితే ఇక దొరకడు అన్న విధంగా ఆగమేఘాల మీద అరెస్టు చేయటం అవసరమా? అనేది కూడా ప్రజలే తేల్చుకోవాలి. ఇక, వ్యవహారం సినిమా స్టార్ కు సంబంధించినది కనుక ఏపీ రాజకీయ పార్టీలు కూడా స్పందించాయి. ఐతే, అధికార టీడీపీ,, జనసేన పార్టీ నుంచి పెద్దగా స్పందన లేదు. ద్వితీయ శ్రేణి నాయకులు స్పందించి, అరెస్టును ఖండిరచారు. కానీ, ప్రతిపక్ష వైసీపీ తీరు ఆసక్తికరంగా ఉంది. పార్టీ అధినేత జగన్ మొదలు.. సాధారణ కార్యకర్త వరకూ బన్నీఅరెస్టుపై స్పందించారు. అన్ని పార్టీల కంటే ఓ అడుగు ముందుకేసి.. అల్లు అర్జున్ అరెస్టు వెనక చంద్రబాబు కూడా ఉన్నారని వైసీపీ ఆరోపించింది. ఇక వైసీపీ సోషల్ మీడియా అయితే.. గతంలో ఎప్పుడూ లేనివిధంగా సపోర్ట్ పోస్టింగ్ పెట్టింది. 'నువ్ మా కోసం నిలబడ్డావ్.. మేము నీ కోసం నిలబడతాం' అంటూ వైసీపీ కార్యకర్తలు పోస్టులు పెట్టారు. అటు బన్నీ కేసులో హైకోర్టులో వాదించిన లాయర్ నిరంజన్ రెడ్డి వైసీపీ తరఫున రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. దీంతో ఈ వ్యవహారాన్ని వైసీపీ ఓన్ చేసుకుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్ లో కాపు నేతగా పవన్ కల్యాణ్ కు బన్నీ ద్వారా చెక్ పెట్టే వ్యూహం ఏమైనా దీనిలో ఉన్నదా అనే అనుమానం కలుగుతుంది. ఇది ఇలావుంటే, బన్నీ అరెస్టు వ్యవహారంలో ఓ ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. పుష్ప`2 సక్సెస్ మీట్ సందర్భంగా అల్లు అర్జున్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి పేరు చెప్పలేదని.. అందుకే కక్షగట్టి అరెస్టు చేశారనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇలాంటివి సోషల్ మీడియాలో సహజం. ఈ దెబ్బతో 'మరోసారి రేవంత్ రెడ్డి పేరు మర్చిపోరు' అంటూ పెడుతున్న కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. మొత్తానికి అల్లు అరెస్టు.. అటు రాజకీయ, ఇటు సినిమా ఇండస్ట్రీని ఒక రోజంతా షేక్ చేసింది. ఒకే రోజులో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం మామూలే. కానీ ఒకే రోజులో అరెస్టు చేసి, రిమాండ్ విధించి జైలుకు తరలించి, ఆ వెంటనే బెయిల్ మంజూరు అయిన సందర్భాలు అరుదు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధిస్తే.. హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఏదేమైనా, గత కొంత కాలంగా తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు సర్వత్రా ఆసక్తికరంగా మారాయి. ఓ వైపు.. మంచు ఫ్యామిలీ ఎపిసోడ్ నడుస్తుండగానే.. ఇప్పుడు ఐకాన్ స్టార్ అరెస్టు దుమారం. త్వరలో మోహన్ బాబు కూడా అరెస్టు అవుతారనే మాట మీడియాలో వినిపిస్తోంది. ఎవరినీ ఎవరు ఊరకే ఎందుకు అరెస్టు చేస్తారు? టాలీవుడ్ సెలెబ్రిటీలపై రేవంత్ సర్కార్ కఠినంగా వ్యవహరిస్తుందనేది ఎంతవరకు కరెక్ట్? నిజంగానే టాలీవుడ్ మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష కట్టిందా? నిజానికి 'టాలీవుడ్ వర్సెస్ రేవంత్ రెడ్డి సర్కార్' అన్న చర్చ.. అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేయటంతోనే మొదలైందని అంటున్నారు. అక్రమాల నుంచి సినీ తారలకు మినహాయింపు ఇవ్వాలా? నేరారోపణలు వచ్చినపుడు చూసీచూడనట్టు వదిలేయాలా? ఇదేనా ప్రతిపక్షాలు కోరుకునేది. చట్టం ముందు అంతా సమానులే.. అన్యాయం జరిగితే కోర్టులు ఉన్నాయి. ఇకనైనా ప్రతిభుత్వం చేసే ప్రతి పనికి వక్రభాష్యం చెప్పే దోరణనిని ప్రతిపక్షాలు విడనాడాలి. ఇదే సమయంలో ప్రభుత్వం అత్యుత్సాహాన్ని కాస్త తగ్గించుకుంటే మంచిది.

## సవాలుగా మారుతున్న వృద్ధుల సంరక్షణ

**భారతదేశంలో వృద్ధుల జనాభా గణనీయంగా పెరుగుతోంది. అరవై ఏళ్లు దాటిన వారు 2021 నాటికి మొత్తం జనాభాలో 10.1 శాతం ఉండగా, 2036 నాటికి 15 శాతానికి, 2050 నాటికి 20.8 శాతానికి పెరుగుతుందని 'ఇండియా ఏజింగ్ రిపోర్టు 2023' వెల్లడించింది.**

**అయితే వృద్ధులకు తగినట్టు నగరాలు, గ్రామాల్లో వాతావరణం ఉండడం లేదు. నీరు, గాలి అంతా కలుషితమై చాలా సమస్య లను తెచ్చి పెడుతోంది. స్వల్ప, మధ్య ఆదాయ దేశాల్లోని ప్రజలు 89 శాతం కాలుష్యాన్ని భరిస్తున్నారు.**



కాలుష్య పీడిత ప్రాంతాల్లో వృద్ధుల బతుకు నరకయాతన అవుతోంది. నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో వాయు కాలుష్యంతో ఏటా 4.2 మిలియన్ల అకాల మరణాలు సంభవిస్తున్నాయని 2019లో చేపట్టిన అధ్యయనంలో వెల్లడైంది. హృదయ, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ లకు కారణమయ్యే కాలుష్య సూక్ష్మకణాల బారిన పడడం వల్లనే ఈ మరణాలు సంభవిస్తున్నాయని అధ్యయనాల్లో నిర్ధారణ అయింది. 60 ఏళ్లు దాటిన వారిలో కాలుష్యం వల్ల వారి దైనందిన జీవన కార్యకలాపాలు సాగడం లేదని ఒక కొత్త అధ్యయనం వెల్లడిరచింది. అమెరికాలో సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు సగటున 15,411 మందిపై నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయి. అరవై ఏళ్లు పైబడిన వారిలో కనీసం 48 శాతం మంది కాలుష్యానికి గురికావడం వల్ల రోజువారీ కార్యకలాపాలను నిర్వహించ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తేలింది. వాయు కాలుష్య ప్రభావాన్ని పరిశీలిస్తే పర్టిక్యులేట్ మ్యాటర్ (పిఎం2.5, మరియు పిఎం 102.5) తోపాటు నైట్రొజన్ డయాక్సైడ్ (ఎన్ఒ2) అధిక సాంద్రతలు వృద్ధుల దైనందిన కార్యకలాపాలకు తీవ్ర రిస్కు కలిగించేవిగా ప్రభావం చూపిస్తున్నాయి. వాయు కాలుష్యం వల్ల వచ్చే ఇబ్బందులను వృద్ధుల్లో చాలా మంది అంతగా పట్టించుకోవడం లేదు. పిఎం2.5, పిఎం 10, నైట్రొజన్ డయాక్సైడ్ వంటి వాయు కాలుష్య రేణువులను పీల్చడం వల్ల ఊపిరితిత్తుల్లో మంటపుట్టి ఆక్సీకరణ ఒత్తిడికి దారి తీస్తుంది. శరీర కండరాలు నీరసపడి పోతాయి. శ్వాసకోశ వ్యవస్థ మాత్రమే కాదు, శరీర వ్యవస్థ కూడా దెబ్బతింటుంది. 65 ఏళ్ల కన్నా ఎక్కువ వయసు ఉన్న వారు అవయవ పనితీరులో, రోగ నిరోధక స్థితిస్థాపకతలో సహజమైన క్షీణతను అనుభవిస్తున్నారు. ఈ వయసు వారు గుండె జబ్బు లు, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, మధుమేహం వంటి వ్యాధుల పీడితులై గడుపుతున్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ నిర్వహించిన లాంగిట్యూడినల్ ఏజింగ్‌స్టడీ ఆఫ్ ఇండియా 2021 నివేదిక భారత దేశం లోని వృద్ధాప్య జనాభా ఎదుర్కొంటున్న పరిస్థితులు బయటపెట్టింది. ఈ నివేదిక ప్రకారం 75 శాతం మంది వృద్ధులు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు.. ఇంకా 24 శాతం మంది డైలీ లివింగ్ కార్యకలాపాల్లో (ఎడిఎల్ ) కనీసం ఒక పరిమితిని కలిగి ఉన్నారు. 48 శాతం మందికి తమ దైనందిన వ్యవహారాల్లో ఎవరో ఒకరి సహాయం కావలసి వస్తోంది. కుటుంబాల ఆసరా లేక ప్రతి ముగ్గురిలో ఒకరు కుంగుబాటుకు గురవుతున్నారు.

### 32 శాతం మంది అసంతృప్తి జీవితాన్ని గడుపుతున్నారు.

సామాజిక రక్షణకు సంబంధించి 18 శాతం మంది వృద్ధులకు మాత్రమే ఆరోగ్య బీమా ఉంటోంది, 28 శాతం మంది వృద్ధులకు రాయితీల గురించి తెలిసినా, 70 శాతం మంది వృద్ధులు రోజువారీ అవసరాల కోసం ఇతరులపై ఆధారపడుతున్నారు. 78 శాతం మంది ఎలాంటి పెన్షన్ సౌకర్యం లేకుండా జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో వృద్ధుల సంరక్షణ సేవలు అందించే ఎల్డర్ కేర్ స్టార్టప్ ( అంకుర పరిశ్రమ )లు తెరమీదికి వస్తున్నాయి. ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి ఎదురైన తరువాత వృద్ధుల సంరక్షణ ఆయా కుటుంబాలకు ఒక సమస్యగా తయారైంది. అందువల్ల వృద్ధుల సంరక్షణ కేంద్రాలను ఆశ్రయించడం తప్పనిసరి అవుతోంది. ఈ సంరక్షణ కేంద్రాలన్నీ కేవలం సేవా సంస్థల్లా కాకుండా ఎంతో కొంత నగదు చెల్లింపుల ఆధారంగా పనిచేస్తుంటాయి. అయితే పేదలైన వృద్ధులకు ఈ ఎల్డర్ కేర్ స్టార్టప్‌ల నుంచి సాయం పొందడం సాధ్యం కాదు. ఎందుకంటే ఇవి ఒక విధంగా వాణిజ్యపరమైన సంస్థలు అయినందున ప్రతినెలా వారు ఛార్జీ చేసిన మేరకు డబ్బు వెచ్చించ వలసి వస్తుంది. ఆర్థికంగా స్థితిమంతులైన కుటుంబాలలో వృద్ధులను సంరక్షించడానికి ప్రయివేట్ రంగంలో అనేక స్టార్టప్(అంకుర పరిశ్రమ)లు ఉన్నాయి. పేషెంట్ కేర్, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్‌వరకు సకల సౌకర్యాలు సమర్ధవంతంగా ఇవి అందజేయగలుగుతాయి.వైద్యులు, నర్సులు అందుబాటులో ఉండి వృద్ధుల ఆరోగ్యభద్రతను నిర్వహిస్తుంటారు. పాశ్చాత్య దేశాల్లో ఒంటరి వారైన వృద్ధులకు ఈ స్టార్టప్ కేర్ సెంటర్ల ద్వారా సంరక్షణ అందించాలంటే నెలకు రూ.90,000 వరకు ఖర్చు చేయవలసి వస్తుంది. అలాగే వృద్ధులైన తల్లిదండ్రులకు సంరక్షణ కోసం నెలకు రూ.2 లక్షల వరకు భరించవలసి వస్తుంది. రానున్న 30 ఏళ్ల లో ఈ ఖర్చు అమాంతంగా పెరిగే అవకాశం ఉంది. మనదేశంలో వృద్ధుల సంరక్షణ కేంద్రాలు సేవా దృక్పథంతో నామమాత్రం గా నెలకు రూ.15,000 నుంచి 25,000 వరకు ఛార్జి చేస్తున్నాయి. అయినా ఆమేరకు కూడా చెల్లించలేని నిరుపేద వృద్ధులు దేశంలో చాలా మంది ఉన్నారు. సగటు భారతీయులకు ఈ సేవల ఖర్చు తగ్గించాలనుకోవడం ఒక సవాలే. వృద్ధుల సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురాడానికి ఆర్థిక అడ్డంకులను పరిష్కరించాల్సిన అవసరం

## కాంగ్రెస్ నిర్లక్ష్యం గురుకుల పాలిట శాపం

హైదరాబాద్ :

విద్యార్థుల ఆరోగ్యాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తద్వారా విద్యార్థులు ప్రాణాలు సంకటంగా మారాయని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం.. గురుకుల విద్యార్థులకు శాపంగా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతిని హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 10న కిచిడీ తిని 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. మంచి ఆసుపత్రికి పంపకుండా హాస్టల్‌లో ఉంచి వారికి చికిత్స అందించారని పేర్కొన్నారు. నాలుగు రోజులు గడిరచినా అయినా వారు పూర్తి ఆరోగ్యవంతులు కాలేదు. విద్యార్థిని లీలావతిని నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. మౌనంగా ఇలా నిమ్స్ ఆసుపత్రి బెడ్‌పై ఉండటం చూస్తే మనసు కలిచివేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నది అని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి గురుకుల విద్యార్థులకు చికిత్స అందించడంలో జరిగిన వైఫల్యం ఇక్కడ కనిపిస్తున్నది. మొన్న శైలజ మృతికి ప్రభుత్వం కారణం అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు? రాష్ట్ర వ్యాప్తంగా కాదు, కనీసం సొంత జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోని నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి ఈ రేవంత్ రెడ్డి. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అభం శుభం తెలియని విద్యార్థులకు శాపం అవుతున్నదని ప్రాణాలను బలిగొంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినా అర్థం కావడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 49 మంది విద్యార్థులు చనిపోతే ఉలుకు లేదు పలుకు లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



## జమిలి ఎన్నికలకు మా పూర్తి మద్దతు

### ఎన్నికలు జరిగేది 2029లోనే : నారా చంద్రబాబునాయుడు

అమరావతి :

దేశంలో జమిలి ఎన్నికలపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. జమిలి అమల్లోకి వచ్చినా, ఎన్నికలు జరిగేది 2029లోనేనని స్పష్టం చేశారు. విజయవాడలో శనివారం చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే మా మద్దతు ప్రకటించామని వెల్లడిరచారు. వైసీపీ పబ్బం గడుపుకోవడానికి ఏదిపడితే అది మాట్లాడుతుందని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయారని విమర్శించారు. వైసీపీ చేసే నాటకాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతుందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వర్సిటీలు, కళాశాలలు, పాఠశాలలో పాటు ప్రతిచోటా చర్చ జరగాలని కోరారు.

## జమిలి' చిక్కుముడులు అన్నీ ఇన్నీ కావు

**జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.**

ప్రస్తుతానికి లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించే బిల్లులనే ప్రభుత్వం తీసుకొస్తున్నట్టు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలపై తరువాత నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సుల ప్రకారం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాల్సి ఉంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల విషయం ప్రస్తుతానికి పక్కనపెట్టి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలపై తీసుకొచ్చిన బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికి 50 శాతం రాష్ట్రాల ఆమోదం తెలపవలసిన అవసరం లేదని చెబుతున్నారు.

వన్ నేషన్, వన్ ఎలక్షన్ పక్రియ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఎవరెంత మొత్తుకున్నా ప్రధాని మోడీ పట్టించుకోలేదు. జమిలి ఎన్నికల ఆలోచన వెనుక ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించుకుంటే 2015నాటి ఓ సర్వే ప్రకారం ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరిగితే 77 శాతం ఓటర్లు రెండిరటా ఒకే పార్టీకి ఓటు వేస్తారని తేలింది. దీన్ని దృష్టిలో ఉంచుకునే బిజెపి నేతలు జమిలి ఎన్నికలను తెరపైకి తీసుకువస్తున్నారని ఒక అంచనా. దేశమంతటా డబుల్ ఇంజన్ సర్కారుకై తహతహలాడుతున్న బిజెపి ఓటర్ల తాలూకు ఈ ఏకకాలపు ఎన్నికల మనస్తత్వం కలిసొస్తుందని బిజెపి ఆశపడుతోంది. నిజానికి ఏకకాలంలో ఎన్నికలు అనేవి మన దేశానికి కొత్తేమీ కావు. 1951`52లో మొదటి జనరల్ ఎలక్షన్ల నుంచి లోక్‌సభ , రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతుండేవి. అయితే కాలవ్యవధి పూర్తికాకుండానే రాష్ట్ర అసెంబ్లీలు రద్దవడం ఎప్పుడైతే మొదలైందో, అప్పుడు 1967 తర్వాత నుంచి ఎన్నికల కథ మారిపోయింది. 2020 నవంబర్ 26 న జరిగిన అఖిల భారత సభాధ్యక్షుల సమావేశంలోనూ ప్రధాని మోడీ జమిలి ఎన్నికల అమలు తప్పనిసరి అని స్పష్టం చేశారు. లోక్‌సభకు, విధాన సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు జరిగితే ప్రభుత్వానికి




ఆర్థిక భారం చాలా వరకు తగ్గుతుందని, ఎన్నికల ఆంక్షలు పదేపదే అడ్డుతగలకుండా అభివృద్ధి పథకాలను సజావుగా అమలు చేయడానికి వీలవుతుందని అభిప్రాయం వెలిబుచ్చారు. ఎన్నికల నియమావళి అమలుతో ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయన్నది వాస్తవమే అయినా ఈ సమస్యను పరిష్కరించడానికి జమిలి ఎన్నికలే శరణ్యం అనుకోవడం సమంజసం కాదని రాజ్యాంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల బట్టి శాసనసభల్లో అధికార పక్షాలు అధికారంలో ఉండే అవకాశాలు తక్కువగా ఉంటున్నాయి. శాసనసభ్యుల ఫిరాయింపుల వల్ల అవి మెజారిటీ కోల్పోయి, కూలిపోయే అవకాశాలే ఎక్కువగా తటస్థపడుతున్నాయి. ఏ ఒక్కపార్టీ తగిన మెజారిటీతో ప్రభుత్వాన్ని నెలకొల్పే అవకాశం లేనప్పుడు కొద్ది కాలం రాష్ట్రపతి పాలన విధించినా, ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించడం తప్పనిసరి అవు తుంది. అంతేకాదు ఒక్కో రాష్ట్ర అసెంబ్లీ పదవీకాలం ఒక్కోసారి ముగింపుకి చేరుకుంటుంది. అలాంటప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగేవరకు ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి కొనసా గించడం ప్రజాస్వామిక పక్రియకు తీవ్ర విఘాతం కలుగుతుందని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. అయితే ఈమేరకు రాజ్యాంగ సవరణలు చేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుత రాజ్యాంగ నిబంధనల ప్రకారం రాజ్యాంగం 83వ ఆర్టికల్ రాజ్యసభ పూర్తిగా రద్దు కావడమనేది లేకుండా చూస్తుంది. రాజ్యాంగ 85 వ అధికరణ పార్లమెంటను సమావేశ పర్చడం, సమావేశాలను ముగించడానికి సంబంధించినది. ఏడాదిలో కనీసం రెండు సార్లయినా పార్లమెంట్‌ను సమావేశపర్చాలని ఈ అధికరణ చెబుతోంది. అంటే ప్రతి రెండు సమావేశాల మధ్య వ్యవధి ఆరు మాసాలకు మించరాదు.

**స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఒకేసారి నిర్వహించాలంటే రాజ్యాంగ సవరణతోపాటు 50 శాతం రాష్ట్రాలు ఆమోదించవలసి వస్తుంది. ఈ జమిలి ఎన్నికలకు దేశంలో 32 పార్టీలు అనుకూలంగా ఉన్నాయి. 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. దీని వల్ల స్థానిక, ప్రాంతీయ అంశాలు పక్కకు పోయి జాతీయ అంశాలదే పైచేయి అవుతుందని ప్రాంతీయ పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.**

ఆర్టికల్ 172 ఎమ్జ్గంర్జెన్సీ పొడిగింపునకు సంబంధించింది. ఆర్టికల్ 175 రాష్ట్ర శాసన సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించడం, వాటికి సందేశాలను పంపించడాన్ని నిర్దేశిస్తురది. 356 అధికరణ రాష్ట్రాల్లో కల్లోల పరిస్థితులు ఏర్పడినప్పుడు వాటిని నివారించడంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనప్పుడు కేంద్రం జోక్యం చేసుకుని అక్కడి పరిస్థితులను చక్కదిద్దడానికి వీలు కల్పిస్తుంది. అప్పుడు ఈ అన్ని అధికరణాలను తగు రీతిలో సవరిస్తే కానీ జమిలి ఎన్నికలు అమలు చేయడం సాధ్యం కాదు. ప్రపంచంలో జమిలి ఎన్నికల సంప్రదాయం బెల్జియం, స్వీడన్, దక్షిణాఫ్రికాలో ఉంది. ఏదేమైనా ఈ జమిలి ఎన్నికల నిర్వహణ ఎన్నో చిక్కులు, సవాళ్లతో ముడిపడి ఉందన్నది వాస్తవం.

# కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతుల పక్షానే..

- పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్




**అమరావతి,డిసెంబర్ 14 (నినాదం న్యూస్) :** కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరిస్తూ.. అండగా ఉంటుందని ఏపీ పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వైసీపీ నేతలపై ట్విట్టర్(ఎక్స్) వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు రైతులకు భరోసాగా నిలుస్తున్నారో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. వైసీపీ పాలనలో గత ఖరీఫ్ సీజన్లో డిసెంబర్ 13నాటికి- 9,40,936 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ చేసిందని.. కూటమి ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్లో ఇప్పటి వరకూ 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని వివరించారు. కలెక్టరేట్ల దగ్గరకు బస్తాలు మోసుకువెళ్లి వైసీపీ నేతలు ఫొటోషూట్ చేశారని విమర్శించారు. గత సీజన్లో గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీసం సేకరణ ఎందుకు చేపట్టలేదని అన్నారు. కాగా.. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ధాన్యం కొనుగోలులో అనేక సంస్కరణలు తీసుకువచ్చినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు బకాయిలు చెల్లించకుండా వారిని మోసం చేసిందని ఆయన ఆగ్రహించారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను సైతం చంద్రబాబు సర్కారే చెల్లించినట్లు మంత్రి నాదెండ్ల వెల్లడిరచారు. ఈ ఏడాది సంక్రాంతి రాకముందే రైతులు కళ్లల్లో ఆనందం కనపడుతోందని మంత్రి చెప్పారు. రైతులకు అండగా నిలబడకపోతే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లక్షల కోట్ల బడ్జెట్ వృథాగా మారుతుందన్నారు. అందుకే వారిని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తారని తెలిపారు. వారికి మంచి చేయాలనే ఉద్దేశంతో నిరంతరం కష్టపడుతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కంటే కూటమి ప్రభుత్వంలో ధాన్యం దిగుబడి అధికంగాఉందన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని చెప్పారు. అలా ఆందోళన చెంది దళారులకు తక్కువ ధరకే విక్రయించవద్దని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధర దక్కాల్సిందేనని అన్నారు. అందుకు ప్రభుత్వం అన్నీ చర్యలు చేపట్టిందని... ధాన్యంలో తేమ 20 శాతం వరకు ఉన్నా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వర్షం వస్తే ధాన్యం తడిసిపోకుండా రైతులకు అందించేందుకు టార్పాన్లు సైతం మొదటిసారి అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. మిల్లర్లకు ఇవ్వాల్సిన బకాయిలను చెల్లించామని అన్నారు. కాబట్టి వారంతా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు.ఉంటే ఏపీలో 2.45లక్షలు ఉండతానికి కారణం జగన్ కాదా అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# తిరుమలలో భక్తుల రద్దీ



**తిరుమల, డిసెంబర్ 14 (నినాదం న్యూస్) :** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులు 7 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 9 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న 63,722 స్వామివారిని దర్శించుకోగా 22,225 తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.77 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. టీటీడీ 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమం డిసెంబరు 28న ఉదయం 9 నుంచి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో నిర్వహిస్తున్నట్లు ఈవో శ్యామల రావు తెలిపారు. భక్తులు తమ సందేహాలను, సూచనలను ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చని, భక్తులు 0877-2263261 అనే నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఐసీయూలో ఎల్‌కే అద్వానీ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (నినాదం న్యూస్) :** బీజేపీ అగ్రనేత, మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ని ఢల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు అపోలో ఆసుపత్రి వైద్యులు తెలిపారు. డాక్టర్ వినిత్ సూరి సంరక్షణలో ఆయనకు చికిత్స చేస్తున్నట్లు వెల్లడిరచారు. ప్రస్తుతం అద్వానీ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం అద్వానీ వయసు 97 ఏళ్లు. ఆయన గత కొంతకాలంగా వయో సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది జూన్, జుల్కె, ఆగస్టు నెలల్లో పలుమార్లు అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. తొలుత జూన్ 26న అద్వానీ అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. రెండు రోజుల చికిత్స అనంతరం ఆయన డిశ్చార్జ్ అయ్యారు. జుల్కె 3న మరోసారి ఆయన అనారోగ్యం బారిన పడ్డారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులు ఆయన్ని ఎయిమ్స్‌కి తరలించారు. చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఆ తర్వాత ఆగస్టు 6వ తేదీన మరోసారి ఆసుపత్రిలో చేరి చికిత్స అనంతరం ఇంటికి చేరారు. ఇప్పుడు మరోసారి అస్వస్థతకు గురయ్యారు.

# నా ముందస్తు బెయిల్‌ను హైకోర్టు తిరస్కరించలేదు

- మోహన్‌బాబు మరో ట్వీట్
- మీడియా, సామాజిక మాధ్యమాల్లోని వార్తల ఖండన



**హైదరాబాద్, డిసెంబర్ 14(నినాదం న్యూస్) :** సీనియర్ నటుడు మోహన్‌బాబు మరోసారి ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. "ప్రస్తుతం నేను మా ఇంట్లో వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్నాను. నా ముందస్తు బెయిల్‌ను తిరస్కరించలేదు. వాస్తవాలను మాత్రమే బయట పెట్టాలని మీడియాను కోరుతున్నాను." అని మోహన్‌బాబు తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌లో పోలీసులు అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించిందని వార్తలు వచ్చాయి. తాజాగా మోహన్‌బాబు తన పోస్ట్‌లో ఈ వార్తల్లో నిజం లేదని ఖండిరచారు. మరోవైపు ఈ కేసులో ఫిర్యాదుదారు ఎం.రంజిత్‌కుమార్‌కు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ కేసుకు సంబందించి కౌంటరు దాఖలు చేయాలని పోలీసులను ఆదేశిస్తూ విచారణను ఈనెల 19వ తేదీకి వాయిదా వేసినట్లు సమాచారం. ఈ కేసు మొత్తం నేపథ్యం విలేకరిపై దాడి కేసులో మోహన్‌బాబుకు ఊరట లభించలేదని వార్తలు వచ్చాయి. వారం రోజుల క్రితం హైదరాబాద్‌లోని జల్?పల్లిలో సినీనటుడు మోహన్‌బాబు, మనోజ్ కుమార్ మధ్య వివాదం చెలరేగింది. ఈ క్రమంలో మంగళవారం రాత్రి మోహన్‌బాబు నివాసం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. తెలంగాణ అదనపు డీజీపీని కలిసిన అనంతరం మనోజ్ దంపతులు మోహన్‌బాబు నివాసానికి చేరుకోగా.. అక్కడి సెక్యూరిటీ సిబ్బంది గేట్లను తెరవలేదు. దీంతో ఆగ్రహానికి లోన్కెన మంచు మనోజ్ గేట్లను తోసుకుంటూ లోపలికి ప్రవేశించారు. మంచు మనోజ్?తో పాటు అక్కడే ఉన్న మీడియా ఆయనతో పాటు లోపలికి వెళ్లింది. ఈ ఉద్రిక్తతల నడుమ మోహన్‌బాబు తీవ్ర అసహనానికి లోనయ్యారు. ఈక్రమంలో అక్కడే ఉన్న మీడియా ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేసి.. కొందరిపై ఆయన చేయి చేసుకున్నారు. ఈ ఘటనలో ఓ జర్నలిస్ట్?కు గాయం అయింది. దీంతో మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసును పోలీసులు నమోదు చేశారు. అనంతరం జరిగిన పరిణామాల్లో మంచు మనోజ్, మంచు విష్ణు బాడీగార్డుల మధ్య వివాదం జరిగింది. పరస్పరం ఒకరిని ఒకరు తోసుకుంటూ కాస్త ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తాయి. గేట్లు తోసుకుంటూ లోపలికి వెళ్లిన మనోజ్ లోపలినుంచి చొక్కా చిరిగి బయటకు వచ్చారు. వీరి కుటుంబ కలహాలపై పోలీసు శాఖ సీరియస్ అయింది. మంచు మనోజ్, మంచు విష్ణులను పిలిపించి రాచకొండ సీపీ విచారణ చేశారు. మంచు మోహన్‌బాబుకు నోటీసులు ఇచ్చినా ఆరోగ్య బాగోపోవడంతో గచ్చిబౌలిలోని ఆసుపత్రిలో చికిత్సకు వెళ్లారు. దీంతో ఆయన విచారణకు హాజరు కాలేదు. అనంతరం పోలీసులు అరెస్టు కాకుండా హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను మోహన్‌బాబు దాఖలు చేశారు.

# అల్లు అర్జున్ మా బంధువే..



- ఒక ప్రాణం పోయింది.. వెనక్కు తీసుకురాగలరా?
- బన్నీ అరెస్ట్‌పై మరోమారు సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

**హైదరాబాద్, డిసెంబర్ 14(ఆర్ఎన్ఎ):** ఫిలిం స్టార్లు, పొలిటికల్ స్టార్ల కోసం ప్రత్యేక చట్టం ఉంటుందా.. కారులో వచ్చి సినిమా చూసి వెళ్తే ఎటువంటి సమస్య ఉండకపోయేది.. కానీ కారులోంచి బయటికి వచ్చి చేతులూపి హీరో అల్లు అర్జున్ హడావుడి చేశారంటూ బన్నీ అరెస్ట్ పై మరోమారు సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, ఓ టీవీ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు కీలక కామెంట్స్ చేశారు. అల్లు అర్జున్ అరెస్టుపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో మహనీయులు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఉందని, దానికి అనుగుణంగానే చట్టం పనిచేస్తుందన్నారు. గతంలో సల్మాన్ ఖాన్, సంజయ్ దత్ లు ఎందుకు అరెస్ట్ అయ్యారంటూ సీఎం ప్రశ్నించారు. అల్లు అర్జున్ ను అరెస్ట్ చేసామంటున్నారు.. అక్కడ మహిళ చనిపోయింది, ఆమె కొడుకు ఇంకా జీవన్మరణ సమస్యతో బాధపడుతున్నాడు. అటువంటి సంధర్భంలో పోలీసులు కేసు నమోదు చేయడం తప్పు ఎలా అవుతుందంటూ సీఎం అన్నారు. ఘటన జరిగిన పది రోజుల తర్వాత పోలీసులు, అల్లు అర్జున్ ఇంటికి వెళ్లారన్నారు. ఫిలిం స్టార్లు, పొలిటికల్ స్టార్ల కోసం ప్రత్యేక చట్టం ఏముండదన్న విషయం అందరికీ తెలిసిందే అంటూ సీఎం వ్యాఖ్యానించారు. జనం ప్రాణాలు పోతున్నా, కేసులు పెట్టొద్దన్న వాదనను పలువురు తెరపైకి తీసుకురావడం తనకు ఆశ్చర్యకరంగా ఉందంటూ సీఎం స్పందించారు. ఘటన జరిగిన సంధ్యా థియేటర్ వద్దకు వచ్చిన అల్లు అర్జున్ సినిమా చూసి వెళ్లి ఉంటే, ఇంత సమస్య ఉత్పన్నం అయ్యేది కాదన్నారు సీఎం. కానీ కారులోంచి బయటికి వచ్చి చేతులూపి హడావిడి చేయడంతో, తొక్కిసలాట జరిగి మహిళ ప్రాణం పోయిందంటూ.. ఆ ఘటనపై సీఎం రియాక్ట్ అయ్యారు. ఈ కేసులో అల్లు అర్జున్ ను ఏ11 గా పోలీసులు పేర్కొన్నారని, చిన్నప్పటినుంచి అల్లు అర్జున్ తనకు తెలుసన్న సీఎం, బన్నీకి కూడా తాను తెలుసన్నారు. అంతేకాదు అల్లు అర్జున్ మామ చిరంజీవి కాంగ్రెస్ నేత అంటూనే, అల్లు అర్జున్ కు పిల్లనిచ్చిన మామ చంద్రశేఖర్ రెడ్డి కూడా కాంగ్రెస్ నేతనే అన్నారు. అలాగే చంద్రశేఖర్ రెడ్డి తనకు బంధువని, కానీ చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. హెూం శాఖ తన వద్ద ఉన్న నేపథ్యంలో, ఈ కేసుకు సంబంధించినటువంటి రిపోర్ట్ తనకు పూర్తిగా తెలుసంటూ సీఎం అన్నారు. సినిమా కోసం పైసలు పెట్టారు పైసలు సంపాదించుకున్నారు. వాళ్లు ప్రత్యేకంగా దేశం కోసం చేసింది ఏం లేదంటూ సీఎం కీలక కామెంట్స్ చేశారు. ఇదే ఇంటర్వ్యూలో తన ఫేవరెట్ హీరో గురించి కూడా సీఎం ఓపెన్ అయ్యారు. తన ఫేవరెట్ హీరో కృష్ణగా తెలిపి.. ఆయన ఇప్పుడు లేరంటూనే కృష్ణ నటించిన సినిమాల గురించి మాట్లాడారు. ఫ్యాన్స్ అందరికీ ఉంటారని, కానీ మనం అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని నడుచుకోవాలన్నారు. నేను కూడా పొలిటికల్ స్టార్ నే కదా.. నాకూ ఫ్యాన్స్ ఉంటారని సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారు. అయితే ఇంటర్వ్యూలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన పలు కామెంట్స్ వైరల్‌గా మారాయి.

# డిమాండ్ల సాధన కోసం రైతుల ఉద్యమబాట

- చలో ఢిల్లీ మార్చ్‌కు పిలుపు.. అడ్డుకున్న పోలీసులు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (నినాదం న్యూస్) :** తమ డిమాండ్ల పరిష్కారానికై రైతులు మరోసారి ఉద్యమబాట పట్టారు. ఇవాళ మధ్యాహ్నం 'చలో ఢిల్లీ' మార్చ్‌ను ప్రారంభించారు. కనీస మద్దతు ధర సహా 11 డిమాండ్ల సాధన కోసం 101 మంది రైతులు ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. అయితే, రైతులను శంభు సరిహద్దు వద్ద హర్యాణా పోలీసులు అడ్డుకున్నారు. రైతులపై బాష్పవాయువు, జల ఫిరంగులను ప్రయోగించారు. దీంతో సరిహద్దు వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇక రైతుల ఢల్లీ చలో మార్చ్‌ను అడ్డుకోవడం ఇది మూడోసారి. డిసెంబర్ 6 నుంచి ఢల్లీ వైపుకు వెళ్లేందుకు రైతులు ప్రయత్నించగా.. ఇప్పటికే ఆ ప్రయత్నాలను రెండుసార్లు పోలీసులు అడ్డుకున్న విషయం తెలిసిందే. దీంతో పోలీసుల తీరుపై రైతులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రైతుల ఢల్లీ మార్చ్ నేపథ్యంలో హర్యాణా ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి 17వ తేదీ అర్ధరాత్రి వరకూ సేవలు నిలిపివేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. తాము పండిరచిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కావాలని రైతులు ప్రధానంగా కోరుతున్నారు. రుణ మాఫీ చేయాలని, రైతులు, రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని, విద్యుత్ చార్జీలు పెంచరాదని, రైతులపై పెట్టిన పోలీస్ కేసులు ఎత్తివేయాలని, 2021 లఖింపూర్ ఖీరి బాధితులకు న్యాయం చేయాలని, భూ సేకరణ చట్టం 2013ను పునరుద్ధరించాలని, ఆందోళనలో మరణించిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం అందజేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# రైతు అనే పేరు కూడా ఉచ్చరించే అర్హత జగన్‌కు లేదు

- రైతు ఆత్మహత్యల్లో మొదటి స్థానాల్లో నిలబెట్టిన ఘనత జగన్‌ది
- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



**అమరావతి, డిసెంబర్ 14 (నినాదం న్యూస్) :** వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రైతు అనే పేరు ఉచ్చరించే అర్హత కూడా లేదని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని మొదటి స్థానానికి తీసుకెళ్లిన ఘనత జగన్‌దని విమర్శించారు. శనివారం నెల్లూరులో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... వ్యవసాయ శాఖను చంపేసి, సూక్ష్మ సేద్యం, పోషకాలు, ఇతరత్రా రైతు ప్రోత్సాహకాలు దూరం చేశారని ఆగ్రహించారు. జగన్ వల్ల వ్యవసాయ రంగం ఎంత నష్టపోయిందో పులివెందుల రైతులే చెబుతారని అన్నారు. వ్యవసాయ శాఖపై శ్వేతపత్రం విడుదలకు తాము సిద్ధం, జగన్ సిద్ధమా అని సవాల్ విసిరారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌లో వ్యవసాయానికి, రైతాంగానికి పెద్దపీట వేశామన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో గోళ్లు గిల్లుకుంటూ కూర్చుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ఏనాడ్కెనా వ్యవసాయ శాఖపై సమీక్ష జరిపారా అని ప్రశ్నించారు. ఏ2, ఏ2 వియ్యంకుడి సాయంతో రేషన్ బియ్యం విదేశాలకు పంపి కోట్లు దండుకోవటం ఒక్కటే జగన్ చేశారని ఆరోపించారు. దేశంలో రైతులపై తలసరి సగటు అప్పు రూ. 74500 ఉంటే.. ఏపీలో 2.45లక్షలు ఉండటానికి కారణం జగన్ కాదా అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. మరోవైపు.. కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరిస్తూ.. అండగా ఉంటుందని ఏపీ పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వైసీపీ నేతలపై ట్విట్టర్(ఎక్స్) వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు రైతులకు భరోసాగా నిలుస్తున్నారో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. వైసీపీ పాలనలో గత ఖరీఫ్ సీజన్లో డిసెంబర్ 13నాటికి- 9,40,936 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ చేసిందని.. కూటమి ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్లో ఇప్పటి వరకూ 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని వివరించారు. కలెక్టరేట్ల దగ్గరకు బస్తాలు మోసుకువెళ్లి వైసీపీ నేతలు ఫొటోషూట్ చేశారని విమర్శించారు. గత సీజన్లో గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీసం సేకరణ ఎందుకు చేపట్టలేదని అన్నారు.

# 2047 విజన్ డాక్యుమెంట్ ఒక చారిత్రాత్మక నిర్ణయం

- ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు



**అమరావతి, డిసెంబర్ 14 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో కూటమి తరపున సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 2047 విజన్ డాక్యుమెంట్ ఒక చారిత్రాత్మక నిర్ణయం అని ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా విడుదల చేశారని తెలిపారు. కూటమి మంచి ఆలోచనతో ముందుకు వెళ్తోందన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అసత్యపు పాలన, అవినీతి గొడుగు కింద రాష్ట్రంలో పాలన కొనసాగించారని విమర్శించారు. గతంలో సీఎం చంద్రబాబు విజన్ 2020 పెట్టారని.. గతంలో తాము విమర్శించాము కానీ అది 2020 విజన్ నిజం అని తెలుసుకున్నామని చెప్పుకొచ్చారు. 2047 ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శక్తిగా ఎదగాలని కోరుకుంటున్నామన్నారు. సాగునీటి నుంచి వైద్యం వరకు ఏపీ అభివృద్ధి చెందిన లక్ష్యంతో చంద్రబాబు నాయుడు విజన్ 2047 ఏర్పడిరదన్నారు. జగన్ ఇష్టానుసారంగా మాట్లాడకుండా ప్రతిపక్ష నాయకుడి హెూదా కాపాడుకోవాలని హితవుపలికారు. ఏపీలో కావాల్సిన వనరులు ఉన్నాయన్నారు. ప్రజల అందరినీ దృష్టిలో పెట్టుకొని విజన్ 2047 తీసుకొచ్చారన్నారు. కేంద్రంలో మోడీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నారన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం చీకటి జీవోలు ఇచ్చిందని విమర్శించారు. మాఫియా రాజ్యం పక్కకు వెళ్లి అధికార వికేంద్రీకరణ రాష్ట్రంలో జరుగుతోందన్నారు. ఏపీలో చక్కటి పాలన జరుగుతోందన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందని ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు పేర్కొన్నారు.

# స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌లో వ్యవసాయానికి పెద్దపీట

- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**అమరావతి, డిసెంబర్ 14 (నినాదం న్యూస్) :** స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌లో వ్యవసాయానికి, రైతాంగానికి పెద్దపీఠ వేశామని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డికి రైతు అనే పేరు ఉచ్చరించే అర్హత కూడా లేదన్నారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని మొదటి స్థానానికి తీసుకెళ్లిన ఘనత జగన్ ది అంటూ మండిపడ్డారు. వ్యవసాయ శాఖను చంపేసి, సూక్ష్మ సేద్యం, పోషకాలు, ఇతరత్రా రైతు ప్రోత్సాహకాలు దూరం చేశారన్నారు. జగన్ వల్ల వ్యవసాయ రంగం ఎంత నష్టపోయిందో పులివెందుల రైతులే చెప్తారన్నారు. వ్యవసాయ శాఖపై శ్వేతపత్రం విడుదలకు తాము సిద్ధమని.. జగన్ సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. ప్యాలెస్‌లో గోళ్లు గిల్లుకుంటూ కూర్చుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ఏనాడ్కెనా వ్యవసాయ శాఖ సమీక్ష జరిపారా అని ప్రశ్నించారు. ఏ2, ఏ2 వియ్యంకుడి సాయంతో రేషన్ బియ్యం విదేశాలకు పంపి కోట్లు దండుకోవటం ఒక్కటే జగన్ చేశారని ఆరోపించారు. దేశంలో రైతులపై తలసరి సగటు అప్పు 74500.

# పంజా విసురుతున్న చలి పులి

- వణికిపోతున్నఏజెన్సీవాసులు
- కాలు బయట పెట్టేందుకు జంకుతున్న జనం



**మణుగూరు, డిసెంబర్ 14( నినాదం న్యూస్):** పినపాక నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు, ఒకపక్క చలి మరోపక్క పులి పంజా విసరడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. మొన్నటి వరకు ప్రశాంతంగా ఉన్న ఏజెన్సీ ప్రాంతాలన్నీ ఒక్కసారిగా తగ్గిన ఉష్ణోగ్రత కారణంగా చలి తీవ్రత అధికంగా పెరిగింది. ఏజెన్సీ ప్రాంతాల్లో చలి బారిన పడి అనేకమంది జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు. మరోపక్క నుంచి ఏజెన్సీ ప్రాంతాల్లో భయంకరమైన పెద్దపులి సంచరిస్తుందని సమాచారంతో ప్రజలు రాత్రివేళలో బెంబేలెత్తిపోతున్నారు. పినపాక ఏజెన్సీ ప్రాంతాల్లో అడవుల్లో సంచరించే పెద్దపులి అరుపులతో ఏజెన్సీ వాసులంతా భయంతో వనికి పోతున్నారు. పశువులు మేత కోసం అడవి ప్రాంతాలకు వెళ్లే వారు కూడా ప్రాణ భయంతో వణికి పోతున్నారు. అటవీ ప్రాంతం నుండి వరి పొలాల్లో వ్యవసాయం చేసుకునేందుకు గిరిజన రైతులు కూడా పెద్దపులి అరుపులతో వణికి పోతున్నారు. ఇదిలా ఉంటే మరో పక్క నుంచి చలి పులి పంజా విసరడంతో జనం అనారోగ్య కారణాలతో మంచాన పడుతున్నారు. ఒకపక్క పులి భయం మరోపక్క చలి భయం. ఈ రెండిటి మధ్య ఏజెన్సీ వాసులు బ్రతుకులు అడకత్తెరలో పోక చెక్కలాగా మారిపోయాయి. పరిస్థితి ఇలా ఉంటే మణుగూరు సింగరేణి ఏరియాలో చలి తీవ్రత బాగా పెరిగిపోయింది. రోజువారు ఉష్ణోగ్రత 26 డిగ్రీలకు ఉష్ణోగ్రత నమోదవడంతో ప్రజలు చలి తో బెంబేలెత్తిపోతున్నారు. మొన్నటి వరకు తుఫాన్ కారణంగా చలి తీవ్రత తగ్గడంతో ఊపిరి పీల్చుకున్న ప్రజలకు, ఒక్కసారిగా చలి తీవ్రత పెరిగిపోయింది.దీంతో పిల్లలు పాపలు వృద్ధులు అనేక ఇబ్బందులు పడుతూ జ్వరాల బారినపడుతున్నారు. ఏజెన్సీలో చలి తీవ్రత పెరిగిన తర్వాత టైఫాయిడ్ మలేరియా జరాలు విజృంభిస్తున్నాయి. దీంతో కొన్ని వందల మంది జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ వైద్యశాలకు వెళితే సరైన వైద్యం అందక నిరుపేద గిరిజనులు సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్తున్నారు. దీంతో వైద్య ఖర్చుల నిమిత్తం నిరుపేద గిరిజనులు వేలకు వేల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. నియోజకవర్గంలో ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న నామమాత్రం సేవలు అందిస్తూ కాలం గడిపేస్తున్నారు. మరికొన్ని హాస్పిటల్లో రోగులకు ఇచ్చే మందులు ఉండవు లేదా వైద్య సిబ్బందితోపాటు డాక్టర్ కూడా అందుబాటులో ఉండటం లేదు. దీంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. కాగా ఏజెన్సీ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో పెద్ద పులి అరుపులతో ఫారెస్ట్ అధికారులు రంగంలోకి దిగిన ఫలితం దక్కడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏ సమయంలో వచ్చి గ్రామాల పై పడి పశువులకి మనుషులకి నష్టం చేకూర్చే అవకాశం ఉండడంతో సాయంత్రం వేళల్లో కూడా ప్రజలు భయంతో వణికి పోతున్నారు. పులి సంచారాన్ని పసిగట్టిన అటవీశాఖ అధికారులు బంధించే అధికారులు కూడా అడవి ప్రాంతంలో వెళ్లేందుకు జంకుతున్నారు. ఒకపక్క చలి మరోపక్క పులి పంజా విసరడంతో ఏజెన్సీ వాసులు కంటిమీద కునుకు లేకుండా కాలం గడుపుతున్నారు.

## అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వెంటనే చేయాలి

- సిపిఐ (ఎంఎల్) డిమాండ్



**వైరా, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రుణాలను వెంటనే మాఫీ చేసి రైతుకు భరోసా కల్పించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మాస్ రాష్ట్ర నాయకులు సి వై పుల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం వైరాలో, విక్రమ్ భవనంలో వైరా డివిజన్ కమిటీ పార్టీ సమావేశం జరిగింది. డివిజన్ కమిటీ సభ్యులు తడకమళ్ల సీతారాములు సమావేశమునకు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా శివయ్య పుల్లయ్య హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి అర్జున్ రావు,నాయకులు ఎలదండి బాబు పాశం అప్పారావు ఎస్కే జానీ బండారు భద్రయ్య కన్నెగంటి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో మెనూ ప్రారంభోత్సవం




**ఆళ్లపల్లి, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గిరిజన సంక్షేమ ఆశ్రమ హాస్టల్లో డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మర్కోడు ఆశ్రమ, అనంతోగు బాలికల ఆశ్రమ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈసం ముత్తయ్య, భద్రమ్మ ఆధ్వర్యంలో మెనూని లాంచ్ చేసి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించి ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులందరినీ పాఠశాలకు పిలిచి నూతనంగా ప్రారంభించిన మెనూ యొక్క వివరాలను తెలిపి విద్యార్థులకు అందించేటటువంటి సౌకర్యాలను పాఠశాలలో ఉన్నటువంటి అన్ని వసతుల గురించి తెలియ పరిచారు. తదనంతరం వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రధాన పాత్ర పోషిస్తూ విద్యార్థులకు పెద్దపీట వేసిందని అనేక గ్రామాల నుంచి వచ్చి చదువుకునే విద్యార్థులకు హాస్టల్ వసతులను దృష్టిలో పెట్టుకొని డైట్ మెనూ ప్రారంభించడం జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు మీ బిడ్డలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని మీ బిడ్డలు ఉన్నత చదువు చదివి రేపటి భవిష్యత్తుకు అనేక రంగాలలో ఉద్యోగాలు సాధించి బాటలు వేసి కుటుంబానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య,పడిగ సమ్మయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, మాజీ సర్పంచ్ కొమరం శంకర్ బాబు, గలిగే రామకృష్ణ, అనిల్, నారాయణ, ఇస్లావత్ నరేష్, బాలకృష్ణ, పీఈటి వార్డెన్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## డైట్ మెనూ ప్రారంభించిన ఎమ్మెల్యే



**వైరా, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** వైరా మండలంలోని మసలమడుగు గ్రామంలో ఉన్న రెసిడెన్షియల్ స్కూల్లో డైట్ మెనూను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైన వెంటనే ఎస్సీ, ఎస్టీ మరియు బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో చదువుకున్న విద్యార్థులకు డైట్ మెనూ చార్జీలు కంటే 40% డైట్ మెనూతో పాటు కాస్మోటిక్స్ చార్జీలు పెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, వైరా పురపాలక సంఘం అధ్యక్షుడు సూతకాని జైపాల్, కట్ల రంగారావు, దాసరి దానియేలు, దొడ్డ పుల్లయ్య, బి.డి.కే.రత్నం,పొదిలి హరినాథ్, బొళ్ళ గంగారావు, పమ్మి అశోక్, పాలేటి నరసింహారావు, మట్టూరి వెంకటేశ్వరరావు,మచ్చ బుజ్జి, మట్టూరి నాగేశ్వరరావు, పణితి సైదులు, కర్నాటి హనుమంతురావు, శ్రీరామనేని తిరుపతిరావు, జవ్వాజి నాగరాజు, నర్వనేని అశోక్,దార్న రాజశేఖర్, చప్పిడి వెంకటేశ్వరరావు, కట్ల సంతోష్, కట్ల నాగరాజు అది ఆనందరావు వైరా తహసిల్దార్ శ్రీనివాసరావు వైరా స్పెషల్ ఆఫీసర్ కస్తాల సత్యనారాయణ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఒలంపిక్ సంఘం సభ్యులు మహేందర్‌కు సత్కారం



**సుల్తానాబాద్, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ సంఘం కార్యవర్గ స భ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పెద్దపల్లి జిల్లా సు ల్తానాబాద్ కు చెందిన సిలివేరి మహేందర్ ను శ నివారం కరీంనగర్ లో ఉమ్మడి జిల్లాకు చెందిన ప లు క్రీడా సంఘాలబాధ్యులతో పాటు, కరీంనగర్ జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బి శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సత్కరించారు.తెలంగాణ ఒలంపిక్ సంఘంలో మహేందర్ కు చోటు దక్కడం సుల్తానా బాద్ కు గర్వకారణమని పేర్కొంటూ శాలువాతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలన్నారు. కాగా ప్రస్తుతం మహేందర్ పెద్దపల్లి జిల్లా జూడో సంఘానికి ప్ర ధాన కార్యదర్శిగా, సుల్తానాబాద్ క్రికెట్ క్లబ్ కు కార్య దర్శిగా కొనసాగుతున్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, ఎస్ జి ఎఫ్ కార్య దర్శి వేణుగోపాల్,కరీంనగర్ అర్బన్ జోన్ కార్యదర్శి అంతరి శంకరయ్య, కరీంనగర్ ఎ స్ జి ఎఫ్ మాజీ కార్యదర్శి కనకం సమ్మయ్య, ఖో ఖో సంఘం బాధ్యులు వంగపల్లి సూర్య ప్రకాష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన పాండునాయక్





**మహేశ్వరం, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని కేబీఎన్ కన్వెన్షన్ హాల్ లో కల్వకుర్తి కు చెందిన సీనియర్ నాయకులు రామావత్ లక్ష్మి హేమా నాయక్ కుమార్తె ప్రియాంక – సునీల్ నాయక్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర జనసేన ప్రధాన కార్యదర్శి రామావత్ పాండు నాయక్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్, చారకొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రూప్ సింగ్ నాయక్, సాయికుమార్, మీనా శంకర్ నాయక్, సరోజా దేవ్ సింగ్ నాయక్,బేబీ థౌర్య నాయక్, రామావత్ ఉమాపతి నాయక్, రవీందర్ నాయక్, పెండ్లి కుమారుడు తల్లిదండ్రులు విస్లావత్ చాంప్లి వెంకటేష్ నాయక్, మేఘవత్ లక్ష్మణ్ నాయక్, మిర్యాలగూడ ఉపాధ్యాయులు డాక్టర్ కవిత లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా టి ఎల్ ఏ అడ్వకేట్ జమ్లా నాయక్, లెక్చరర్ లక్ష్మణ్, నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుటుంబ సభ్యులు అభిమానులు బంధువులు మిత్రులు స్నేహితులు పెద్దలు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్, నాయకులు, తదితరులు పాల్గొని వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు స్నేహితులు బంధువులు మిత్రులు అధికారులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల అండ ఎర్ర జెండా

- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ



**చేవెళ్ల, డిసెంబర్ 14(నినాదం న్యూస్:** కార్మికులకు కర్షకులకు అండ ఎర్ర జెండా అని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అన్నారు. చేవెళ్ల మండలం లోని అనెక్స్ గ్లాస్ కంపెనీలో యూనియన్ ప్రధాన కార్యదర్శి డి శివయ్య అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులపై కార్మికులపై దాడులు పెరిగాయని పెట్టుబడిదారీ కొమ్ముకోస్తూ పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా చేసి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నర్సింలు శ్రీను పురుషోత్తం ఇంద్రారెడ్డి మాధవరెడ్డి ప్రశాంత్ గోపాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూములను పరిరక్షిస్తా...

- అనంతగిరి మండల కేంద్రం ఆధ్యాత్మికత వేదిక
- పురాతన దేవాలయాల పరిరక్షణకు కృషి
- అనంతగిరి గుట్టను పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కృషి
- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ/అనంతగిరి, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల కేంద్రానికి విశిష్టమైన చరిత్ర ఉందని, పురాతన చరిత్రకు సాక్షంగా ఈ అనంతగిరి గుట్ట కనిపిస్తుందని, తప్పనిసరిగా అనంతగిరి మండల కేంద్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం రఘునాథ రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మండల కేంద్రంలోని దేవాలయాలకు సంబంధించి ఉన్నటువంటి దేవాలయ భూముల పరిరక్షణకు తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూమి ఎవరు అన్యాక్రాంతం చేసిన సహించేది లేదని ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా అట్టి భూమిని స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అనంతగిరి గుట్టపై ఉన్న హరిహర పుత్ర అయ్యప్ప దేవాలయ అభివృద్ధికి సైతం కృషి చేస్తానని గ్రామంలోని ప్రజలందరూ కూడా కలిసికట్టుగా కులమతాలకు అతీతంగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, టీపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కొండపల్లి వాసు, దేగ కొండయ్య, చుండూరి వెంకటేశ్వరరావు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- జమ్మికుంట ఎంపీడీవో కే భీమేష్
- హాస్టళ్ల బాట పట్టిన అధికారులు



**జమ్మికుంట, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని జమ్మికుంట మండల అభివృద్ధి అధికారి కే బీమేష్ అన్నారు. జమ్మికుంట మండలంలోని గంద్రపల్లి గురుకుల పాఠశాల, కళాశాలను శనివారం వారు సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డైట్ చార్జి లు, కాస్మోటిక్ చార్జీలు పెంచినందున ఆ వివరాలను విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో ఈ సమాచారం పంచుకోవడం మెనూ చార్ట్ నీ ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో గురుకులాలలో శిక్షణ పొందిన అధ్యాపకులు విద్యార్థులకు విద్యా బోధన చేస్తారని తెలిపారు.అదేవిధంగా జమ్మికుంట పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ కాలేజీ గర్ల్స్ హాస్టల్ సందర్శించి వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యకాధికారి సోషల్ వెల్ఫేర్, బాలికల గురుకుల పాఠశాల కాలేజ్ గంద్రపల్లి కాలేజి ప్రిన్సిపాల్ ఇందిరా, జమ్మికుంట హాస్టల్ వార్డెన్ సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

**కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్**

రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తుందని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ అన్నారు. శనివారం స్థానిక బీసీ వెల్ఫేర్ పాఠశాలలో కాస్మోటిక్ చార్జీల పెంపు కామన్ డైట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు న్యాన్యమైన భోజనం అందించాలని భోజన సదుపాయం విషయంలో డైట్ హాస్పిటల్ పెంపు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రత్మకం అవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.

## పారమిత పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**కరీంనగర్, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఆలయ పేరిట ఘనంగా జరిగిన వార్షికోత్సవ ఘనంగా వేడుకలు స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఆలయ “ అనే పేరుతో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ప్రముఖ విద్యావేత్త, పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంస్కృతుల సమ్మేళనం అనే అంశం ఆధారంగా జరిగిన “అలయ అనే ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనలతో అలయ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సహ ఓవరాల్ ఛాంపియన్షిప్ ప్రత్యేక కార్యకలాపాలలో తరగతి ఉపాధ్యాయులను డా ఇ.ప్రసాదరావు జ్ఞాపికలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఈ.ప్రసాద్ రావు మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పారమిత స్కాలర్షిప్ పరీక్ష ను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు,రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్,టి.యస్.వి. రమణ, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, రబీంద్ర పాత్రో, భవాని, సరిత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లు, ప్రముఖ విద్యావేత్తలు, ప్రధానో పాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

- కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరువేద మహిపాల్ రెడ్డి



**జమ్మికుంట, డిసెంబర్ 14 (నినాదం న్యూస్) :** బిజెపి బలోపేతానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుని వలె పని చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని పలు బూత్ కమిటీలను వారి సమక్షంలో వేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు భారతీయ జనతా పార్టీ పుంజుకుంటుందని దానికి నిదర్శనమే పెద్ద ఎత్తున బిజెపి సభ్యత నమోదుకు వస్తున్న ఆదరణ అని తెలిపారు. ఇప్పటికే 14 కోట్ల పైచిలుకు సభ్యత్వలతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా లక్షలాది సభ్యత్వాలు జరిగాయని, పెద్ద ఎత్తున యువత మహిళలు సభ్యత్వ నమోదు తీసుకున్నారని, బూత్ కమిటీ ఎన్నికల్లో కూడా యువత మహిళలు, పోటిపాడుతున్నారని మహిపాల్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేస్తుందని మైపాల్ రెడ్డి మండిపడ్డారు. ఈ విషయాలను ప్రజలకు తెలియజేయడం కోసం బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పల్లపు రవి, కంకణాల రమ రెడ్డి అప్పం మధు యాదవ్ ఇ టికాల స్వరూప కొలకాని రాజు మోడం రాజు రావుల శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



**సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 14 ( నినాదం న్యూస్):** జిల్లా కేంద్రంలోని శబరి నగర్ శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్ని మాలధారణ స్వాములకు మున్సిపల్ ఉద్యోగి ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్ శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని తెలిపారు. తన తల్లిదండ్రులు రమణయ్య కమలమ్మ జ్ఞాపకార్థం అన్నదాన సేవా కమిటీకి ఆర్థిక సాయం అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం అన్నదాన సేవా సమితి నిర్వాహకుడు ఎర్రంశెట్టి ఉపేందర్ ఆయనను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంపటి పురుషోత్తం, తోట నరసయ్య అంతటి విజయ్ రాచకొండ కృష్ణ గొట్టిపర్తి శ్రీకాంత్, ఇతరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు



**చింతపల్లి, డిసెంబర్ 14 ( నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్ లో శనివారం జరిగిన మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఆదిరాల కృష్ణయ్య కుమారుడు శ్రీకాంత్ కుమార్తె ప్రథమ జన్మదిన వేడుకలలో దేవరకొండ, మునుగోడు , నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు రామావత్ రవీంద్ర కుమార్, ఉజ్జిని యాదగిరిరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు చిన్నారిని ఆశీర్వదించారు. వారి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి , జిల్లా నాయకుడు ఉజ్జని విద్యాసాగర్ రావు,ఉపాధ్యక్షుడు ఉజ్జిని రఘురాం రావు, ప్రముఖ పత్తి వ్యాపారి వరికుప్పల వెంకట్రాములు, ఎస్. కె. రహీమ్, రాజేంద్ర రావు, గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత




**చౌటుప్పల్ డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుకు చెందిన పగడాల చంద్రమ్మకు భర్త అంజయ్య సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆరువేల రూపాయలు మంజూరు అయింది. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ చంద్రమ్మకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చంద్రమ్మ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బలిక విజయలక్ష్మి, సుర్కంటి దివ్య రెడ్డి, మమత ,మొగిలి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు అమ్ముడుపోయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### -బిజెపి నేత, కట్టా సుధాకర్ రెడ్డి

**చింతపల్లి, డిసెంబర్ 14 (నినాదం న్యూస్) :**




రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు అమ్ముడుపోయినట్లు కనిపిస్తుందని స్థానిక ఎన్నికల నల్గొండ జిల్లా ఇంచార్జ్ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారినాగాని ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని ఆయన అన్నారు.ఏడాది నుంచి కాంగ్రెస్ పార్టీ ఊదర గొడుతున్న ఫోన్ టాపింగ్ కేసులు, కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలు ,విద్యుత్ ఒప్పందాలలో జరిగిన అవకతవకలు ,రోడ్ సీజ్ , అక్రమంగా అనుమతులు ఇచ్చిన కార్ రెస్ కేస్, ధరణి అక్రమాలు, జన్వాడ ఫామ్ హౌస్ కేసు, తదితర ఆరోపణలు ఎలాంటి చర్యలు నేటి వరకు తీసుకోకపోవడం చూస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేసిఆర్ కు అమ్ముడుపోయినట్లుగా సామాన్యుడికి సైతం అర్థమవుతుందని ఆయన అన్నారు.అధికారం కోసం అమలుకు సాధ్యంకాని ఇచ్చిన 6 గ్యారంటీలలో ఏ ఒక్క గ్యారెంటీని కూడా సక్రమంగా అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలు నాయక్, ఓ బి సి. జిల్లా కార్యదర్శి వెన్నం శేఖర్ , బి జే వై ఎం. మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ , మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్ గౌడ్, రాపర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలలో డైట్, కాస్మోటిక్ -చార్జీల పెంపు హర్షణీయం!

- విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి
- విద్యార్థులకు పరిశుభ్రత తో కూడిన ఆహారం అందించాలి
- హెచ్ఎండిఏ జాయింట్ కమిషనర్ కోటా శ్రీ వత్స, డిస్టిక్ ఫిషరీస్ ఆఫీసర్ ఎన్ నరసింహారావు, ప్రిన్సిపాల్ నర్సింగ్ సుధాకర్



**చౌటుప్పల్.డిసెంబర్ 14. (నినాదం న్యూస్):** రాష్ట్రంలోని గురుకులాలలో రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుదల చేసినందువల్ల హాస్టల్ విద్యార్థులకు పరిశుభ్రతతో కూడిన ఆహారం ప్రతిరోజు మెనూ ప్రకారం తప్పనిసరిగా భోజనం అందించాలని హెచ్ఎండిఏ జాయింట్ కమిషనర్ కోట శ్రీవత్స అన్నారు. కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల,కళాశాలలో శనివారం తెలంగాణ ప్రజా పాలన ఉత్సవాలను ఇంటి పండుగల ప్రిన్సిపాల్ నర్సింగ్ సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెచ్ఎండిఏ జాయింట్ కమిషనర్ కోట శ్రీవత్స ఐఏఎస్, డిస్టిక్ ఫిషరీస్ ఆఫీసర్ ఎన్ నరసింహ రావు హాజరయ్యారు.ప్రజా పాలన ఉత్సవాలలో భాగంగా పాఠశాలను సందర్శించిన వారు విద్యార్థుల రిజిస్టర్, బియ్యం స్టాక్ రిజిస్టర్,వంట గదిలోకి వెళ్లి భోజనం మెనూ, కూరగాయల నాణ్యతను,పరిసరాల పరిశుభ్రతను, విద్యార్థుల డార్మెంటరీ రూమ్స్ ను, హాస్టల్ లోని మౌలిక సదుపాయాలు, నీటిసదుపాయం,వంటగది,స్టాక్ రూమ్ ల పరిశుభ్రత వంటి విషయాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. స్టాక్ రూమ్ లోని సరుకులపై ఉన్న ఎక్స్పైరీ డేట్ ను పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రతతో కూడిన ఆహారం అందించాలని, ప్రతిరోజు మెనూ ప్రకారం తప్పనిసరిగా భోజనం అందించాలని సూచించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు. విద్యార్థులతో విద్యపై చర్చించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ఉత్సవాల కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు...ఈ సందర్భంగా హెచ్ఎండిఏ జాయింట్ కమిషనర్ కోట శ్రీవత్స విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ... పాఠశాలలో అన్ని సదుపాయాలు చక్కగా ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం హర్షణీయమని అన్నారు. ప్రభుత్వం విద్య కు అధిక ప్రాముఖ్యత ఇస్తుందని దీనిని గుర్తించి విద్యార్థులు చదువుపై దృష్టి సారించేలా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు కూడా కష్టపడి చదువుకొని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు.

# నాణ్యమైన విద్య అందరికందాలి

- రాష్ట్ర వ్యాప్తంగా నేడు అన్ని సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం
- అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 14(నినాదం న్యూస్):** రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టల్లో ఒకే విధమైన డైట్ ప్లాన్ ను నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రారంభించారని,రాష్ట్రంలో గత పదేళ్లలో మొదటిసారిగా,సంక్షేమ హాస్టళ్ల చరిత్రలో మరెన్నడూ లేని విధంగాడైయిట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచుతూ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకొని అమలుపరుస్తున్నామని, పెంచిన డైట్ ఛార్జీలలో భాగంగా రాష్ట్రంలోని ఎస్.సి, ఎస్.టి. బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్లో అధికారులు,ఇతర ప్రజా ప్రతినిధులు గురుకుల,రెసిడెన్షియల్ హాస్టళ్లను నేడు వ్యక్తిగతంగా సందర్శించి,అక్కడే విద్యార్థులతో కలసి భోజనం చేసి పరిస్థితులను స్వయంగా అంచనా వేయడం జరుగుతుందని,రాష్ట్రంలోని పాఠశాలలో 667.25 కోట్లతో మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం కల్పించింది.హాస్టల్ పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు ఆకునూరి మురళి అధ్యక్షతన స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్ కూడా ఏర్పాటుతోపాటు,రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గం ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి కూడా శ్రీకారం చుట్టిందని ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటి హాస్టల్లో మరింత ప్రామాణికమైన ఆహారాన్ని అందించే కార్యక్రమంతో పాటు మెరుగైన విద్య బోధనా అవకాశాలను పెంపొందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రాష్ట్రంలోని అన్ని గురుకుల సంక్షేమ హాస్టల్లో ఈ పథకం అమలు చేస్తున్నారు.మరిపెడ తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల,కాలేజ్ లో కామన్ డైట్ మెనూ ప్రారంభించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి సరదాగా మాట్లాడుతూ అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తవుతున్న సందర్భంగా ఆరు గ్యారెంటీలు అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ ప్రభుత్వం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు పడకల గదుల మంజూరు చేసి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తూ పేదవాడి సొంత ఇంటి కలని నెరవేర్చడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుం దని,ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాను అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ ఆవరణంలో దంతాలపల్లి, సీరోలు,నరసింహులపేట మండలాలకు (మూడు) 108 వాహనాలను ప్రారంభించారు,టీజీ డబ్ల్యూ ఆర్ ఈఐఎస్ పాఠశాలను సందర్శించి పిల్లలతో ముచ్చటించారు.అందుతున్న సేవలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి విద్య,ఆరోగ్యం,పరిశుభ్రత పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకొని ఆరోగ్య తెలంగాణగా,విద్య తెలంగాణగా గా రూపొందించడం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ పేద విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు.విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత చదువులతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి,అధ్యక్షులు తాజుద్దీన్,జిల్లా నాయకులు వంటి కుమ్మ యుగంధర్ రెడ్డి,గుగులోత్ రవి,అభినవ్ రెడ్డి,రాంలాల్,మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.వీర బ్రహ్మచారి,మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్,సంబంధిత జిల్లా అధికారులు,ఎమ్మార్వో సైదుల్,మరిపెడ మండల వైద్య అధికారి రవి,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దయాకర్,సోమోజీ,ఉపాధ్యాయులు నాయకులు,విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే లక్ష్యం





- పరిసరాల పరిశుభ్రత బాధ్యతగా గుర్తించాలే
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్య అందించడమే కాకుండా ప్రతి విద్యార్థికి నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని ఉద్దేశంతో 40 శాతం డైట్ చార్జీలను పెంచిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలతో అందిస్తున్న పౌష్టిక ఆహార కార్యక్రమాన్ని శనివారం డైరెక్టర్ టిసిఆర్ అండ్ టిఐ సముజ్వల, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ఆయన ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి కడుపునిండా తిండి కంటి నిండా నిద్రపోవాలని ఉద్దేశంతో ప్రభుత్వం సాహెూపిత నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో టెండర్లను నిర్వహించడం జరుగుతుందని, టెండర్ లో పాల్గొనే వ్యక్తులు ప్రభుత్వం ఇచ్చే నిధులతో పిల్లలకు సరియైన అందించలేమని విషయాన్ని తమ దృష్టికి తీసుకురాగా ప్రభుత్వానికి ఈ విషయం తెలియపరడంతో డైట్ చార్జీలను పెంచడం ఆశించదగిన విషయమని అన్నారు. గత కొద్ది రోజుల క్రితం విద్యా కమిషన్ సభ్యులు జిల్లాలోని ఆరు ఆశ్రమ పాఠశాలలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు. ఏడు రోజుల పాటు ఏ రోజుకి ఏ ఆహారం అందిస్తున్నానే విషయం తెలుసుకోవడానికి ప్రతి పాఠశాలలో బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ విషయం పిల్లల తల్లిదండ్రులకు తెలియడం కోసమే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ రవిచందర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా గతంలోని పాలకులు డైట్ చార్జీలను పెంచకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందలేకపోయిందని, నేడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 40 శాతం డైట్ చార్జింగ్ పెంచారని అన్నారు. డైట్ చార్జ్ పెంచడమే కాకుండా 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలను పెంచారని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి కడుపునిండా తిండి తిని ఉన్నత చదువులు చదవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చే జారీ చేయబడిన హాండ్ బుక్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కాగా కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ విద్యార్థులతొ కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిడి పోచం, డిఈఓ పాణిని, డిడ బ్లు ఓ శిరీష, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహాల్లో కామన్ డైట్ ప్రోగ్రాం ప్రారంభం



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కామన్ డైట్ కార్యక్రమాన్ని జిల్లాలోని వివిధ వసతి గృహాల్లో శనివారం అధికారులు లాంచనంగా ప్రారంభించారు. ములుగు జిల్లాలోని వసతి గృహాలను సందర్శించిన ఆయా శాఖల అధికారులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వసతిగృహాల్లోని విద్యార్థులకు పౌష్టికాహారం అందించే విధంగా కామన్ డైట్ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అధికారులు తెలిపారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కాస్మొటిక్, డైట్‌చార్జీలను పెంచిందన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. కాగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి అధ్వర్యంలో బీసీ హాస్టల్స్‌లో కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా బీసీ బాయ్స్ హాస్టల్ సూర్యనారాయణ, లత ప్రారంభించగా బీసీ కాలేజీ గర్ల్స్ హాస్టల్ లో రావుల రాకేశ్, బీసీ బాయ్స్ హాస్టల్లో రవీందర్, గోవిందరావుపేటలోని బీసీ గర్ల్స్ హాస్టల్ జితేందర్ రెడ్డి, మైనారిటీ హాస్టల్ లో సంతోష్ లు హాజరై కామన్ డైట్ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సహపంక్తి బోజనాలు చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యా వైద్యానికి పెద్దపీట

### -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, డిసెంబర్ 14(నినాదం న్యూస్ ) :** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణం లోని మహాత్మా జ్యోతిబాయ్ పూలే గురుకుల విద్యాలయాన్ని ఎమ్మెల్యే దొంతి శనివారం పరిశీలించారు.విద్యార్థులు ఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు.త్వరలో గురుకులాలకు అద్దె భవనాల సమస్యను నిర్మూలిస్తామని,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి పేర్కొన్నారు.విద్యార్థులతో కలిసి భోజనం చేసి విద్యార్థులు వారి తల్లిదండ్రులతో చర్చ గోష్ట నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం కోసం మిస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు 40 శాతం పెంచి ఇవ్వడం జరుగుతుందని వివరించారు.గత 10 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన చార్జీలనే నిన్నటి వరకు సాగించారని,బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థినీ విద్యార్థులకు పుష్టికరమైన భోజనం అందించే పరిస్థితి లేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల విద్య పట్ల చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సేవలందిస్తున్నామన్నారు. అద్దె భవనంలో నిర్వహిస్తున్న, గురుకులాలను శాశ్వత ప్రభుత్వ భవనాలు నిర్మించి విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు నిర్వహించిన సాంప్రదాయ నృత్యాలు తిలకించి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంగ,స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, శీలం రాంబాబు,పి ఎస్ ఎస్ సి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

## కీ.శే. కనకతారకు నివాళులు అర్పించిన డా. కత్తి వెంకట్ స్వామి గౌడ్



**నర్సంపేట డిసెంబరు 14 (నినాదం న్యూస్ ) :** నర్సంపేట పట్టణానికి చెందిన ఎక్సైజ్ శాఖ రిటైర్డు ఉద్యోగి నాగెల్లి గోపాల్ గౌడ్ సతీమణి కనకతార సంవత్సరీక కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమం నకు ఏఐసీసీ ఓబీసీ జాతీయ సమన్వయ కర్త డాక్టర్ కత్తి వెంకట్ స్వామి గౌడ్ హాజరై కీశే. కనకతార చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో గౌడ జన హక్కుల పోరాటం సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ నర్సంపేట పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు గిరగాని సాంబయ్య గౌడ్ మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్ రవీందర్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గురుకులాలు అభివృద్ధి

- గురుకులాలను చూసి అందరూ గర్వపడుతున్నారు
- మున్సిపల్ చైర్ పర్సన్ రమ సురేష్ రెడ్డి



**మంథని టౌన్ డిసెంబర్ 14 (నినాదం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వంలోనే గురుకులాల అభివృద్ధి జరుగుతుందని,పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో నియోజకవర్గంలోవిద్యాలయాల సమస్య తీరుస్తమని, గురుకులాలనుచూసిఅందరూ గర్వంగా ఉన్నారని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మంథని పట్టణం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు)లో ప్రిన్సిపాల్ శ్రీనాథ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నూతన కామన్ డైట్ మెన్ (మెస్ ఛార్జీల పెంపు) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి, ఏడిఏ నారసింహుల అంజని మిశ్రా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ శ్రీనాథ్, వైస్ ప్రిన్సిపల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్ అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కామన్ డైట్ మెనూ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు, సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల గురించి నిత్యం ఆలోచన చేస్తున్నారని వివరించారు. విద్యార్థులకు పౌష్టికం ఆహారం అందుతేనే చదువుపైనా శ్రద్ధ వహిస్తారని, విద్యార్థుల కోసం అనునిత్యం పనిచేసేందుకే మా ప్రజా ప్రభుత్వం ఏర్పాటయిందని ఆమె తెలిపారు.ఏడిఏ అంజని దేవి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల గురించి ఆలోచించి కామన్ డైట్ మెనూ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని, విద్యార్థుల తల్లిదండ్రుల పక్షాన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అర్హత గల విద్యార్థులు గురుకులాలను వినియో గించుకోవాలని అమెసూచించారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఆమె వివరించారు. ప్రిన్సిపాల్ శ్రీనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచడం వలన విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందుతుందని ఆయన తెలిపారు.

## 19సర్వేనంబర్ భూ బాధితులకు శుభవార్త

- వచ్చే వారం నుంచి 125గజాల ఇంటిస్థలం.. ఉచిత రిజిస్ట్రేషన్
- కలెక్టర్ ప్రతీక్ జైన్



**కొడంగల్, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** కోడంగల్ మండలము, అప్పాయిపల్లి గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 19 లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ మరియు వెటెర్నరీ కళాశాల ఏర్పాటు కొరకు తమ భూములను స్వచ్ఛందంగా ఇచ్చిన రైతులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుభవార్త తెలిపారు. వచ్చే వారం నుంచి డిటిసిపి లేఅవుట్‌లో ఒక ఎకరానికి 125 గజాల చొప్పున ఇంటిస్థలాన్ని ఉచితముగా రిజిస్ట్రేషన్‌లు చేస్తారని ఆయన అన్నారు. ఈఅవకాశాన్ని 19 సర్వేనంబర్ రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వాహనదారులు సహకరించాలి

- సీఐ నాగరాజు



**అల్వాల్, డిసెంబర్ 14( నినాదం న్యూస్) :** సుచిత్ర నుండి 44వ జాతీయ రహదారి పై నూతనంగా నిర్మిస్తున్న ఫ్లైఓవర్ కారణంగా వాహన దారులు దారి మళ్లింపు నిబంధనలు పాటించాలని ఆల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు ఒక ప్రకటన లో తెలిపారు. ఆల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు ఫ్లైఓవర్ పనులు రేపటి నుంచి ప్రారంభం కానున్న అన్నారు. కావున కొంపల్లి నుంచి సుచిత్ర వైపు వెళ్లే వాహనాలను రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద నుంచి సర్వీస్ రోడ్డు ద్వారా పోలీస్ స్టేషన్ ముందరగా మరియు సుచిత్ర నుంచి కొంపల్లి వైపు వెళ్లే వాహనాలను పిల్లర్ నెంబర్ 4 వద్ద సర్వీస్ రోడ్డు నుంచి ఎన్సీఎల్ బస్ స్టాప్ మీదుగా మళ్లించడం జరుగుతుందన్నారు. కావున వాహన దారులు డి-మార్ట్ నుంచి సేయంట్ అన్స్ స్కూల్ వైపు మరియు ఏన్సెఈల్ ల్ బస్సు స్టాప్ నుంచి సురక్ష హాస్పిటల్ వైపు సర్వీసు రోడ్డు మీదుగా ఆపోజిట్ డైరెక్షన్ లో వాహనాలను అనుమతించడం జరిగిందని తెలిపారు. కావున ఇట్టి విషయాన్ని గమనించి పోలీస్ వారికి సహకరించ వలసిందిగా వాహనదారులను సీఐ కోరారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**అల్వాల్, డిసెంబర్ 14( నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్లోని మైకేల్ స్కూల్ దగ్గర అశోక్ అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు అయ్యప్ప మహా పడిపూజ లో మాజీ ఎమ్మెల్యే. మైనంపల్లి హనుమంతరావు పాల్గొని స్వాములవారికి శుభాభినందనలు తెలిపారు. పరిసరాలు అయ్యప్ప పాటలతో భక్తి వాతావరణం నెలకొల్పింది. ఈ పూజలో అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి ఆశీస్సులు అందజేశారు. ఈ పూజలో కొండల్ రెడ్డి స్వామి, రాజా సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ సూర్య కిరణ్, సతీష్, పాల్గొన్నారు

## కల్తీలేని పౌష్టికాహారం అందించండి

- తహసీల్దార్ పద్మావతి



**కొడంగల్, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** బొంరాస్ పేట్ మండలం లోని బొట్లవాణి తాండ గిరిజన ఆశ్రమ పాఠశాల లో తహసీల్దార్ పద్మావతి కామన్ డైట్ మెనూ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కాస్మోటిక్, డైట్ ఛార్జీల గురించి వివరిస్తూ, విద్యార్థుల కు నాణ్యమైన, కల్తీలేని పౌష్టికాహారం అందివ్వాలనీ పాఠశాల ఉపాధ్యాయులకు, వంట సిబ్బందికి సూచించారు. అనంతరం వంటగది లోకి వెళ్లి వంటకాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో ఆమె వెంబడి ఆర్ ఐ శిరీష, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ ఎంజెపి పాఠశాల జిల్లా గురుకులాలకు ఆదర్శం

- ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ కాశప్ప



**కొడంగల్, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** కొడంగల్ పట్టణంలోని ఎంజెపి (మహాత్మా జ్యోతిరావు పూలే)బిసి గురుకులం జిల్లా లోని గురుకుల పాఠశాలలకు ఆదర్శంగా ఉందని ఎపిఎం కోస్గి కాశప్ప అన్నారు. పాఠశాల తనిఖీ చేయడానికి వచ్చిన ఆయనకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పుష్పం అందిస్తూ ఘనంగా స్వాగతించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల తనిఖీ చేయగా పాఠశాలలో అన్ని రకాల వసతులు ఉన్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు తాగునీటి, మరుగుదొడ్ల సౌకర్యం, తరగతులు, కాస్మోటిక్ చార్జీల పెంపు వంటి తదితర అంశాలను పరిశీలించినట్లు ఆయన అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది అంకిత భావంతో పనిచేస్తున్నారనీ, ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంగా ఉన్నారని,విద్యార్థులకు చక్కటి క్రమశిక్షణ, విద్య అందిస్తున్నారనీ ఆయన అన్నారు. జిల్లాలోని మిగతా గురుకులాలకంటే కోడంగల్ ఎంజెపి బిసి గురుకుల పాఠశాల అన్నిరకాల సౌకర్యాలు కలిగి ఉందని, ఇక్కడి ఉపాధ్యాయుల పనితీరును మెచ్చుకున్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను చూడడానికి వచ్చేటప్పుడు బయట నుంచి ఫుడ్ తీసుకురావద్దనీ సూచించారు. పాఠశాల లో నాణ్యమైన విద్య తో పాటు పౌష్టికమైన ఆహారం అందిస్తున్నారనీ,వంట సిబ్బంది ప్రత్యేక చొరవతో వంటలు చేసి విద్యార్థుల కు వడ్డిస్తున్నారనీ అన్నారు. విద్యార్థులు మంచి లక్ష్యం ఎంచుకుని, లక్ష్యం చేరుకునేదిశగా చదువుకోవాలని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ కాశప్ప లు మాట్లాడుతూ పేరెంట్స్-టీచర్ మీటింగ్ లకి ఆహ్వానించినప్పుడు తల్లిదండ్రులు విధిగా హాజరవ్వాలనీ, అవసరమైన,సలహాలు సూచనలు చేయాలని అన్నారుఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజమార్గం

- రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జ్ సాంబశివరావు
- లోక్ అదాలత్‌లో 521కేసుల పరిష్కారం

**చేవెళ్ల, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** కక్షలతో సమయాన్ని వృధా చేయకుండా జిపడితే ఇద్దరు గెలిచినట్లేనని రిటైర్డ్ సివిల్ సీనియర్ జడ్జ్ సాంబశివరావు పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా చేవెళ్ల కోర్టు ఆవరణంలో జాతీయ మేక లోక అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జ్ సాంబశివరావు హాజరయ్యారు. జాతీయ మెగా లోక్ అదలత్ లో రాజీవ్ మార్గం ద్వారా 521 కేసులను పరిష్కరించారు. కేసులో జరిమానాల ద్వారా 8,23,300 రూపాయల నగదు వచ్చాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీ పడితే న్యాయం జరుగుతుందని, ఇద్దరు గెలిచిన వారైతారని అన్నారు. చిన్నచిన్న కక్షలతో గొడవపడి సమయాన్ని వృధా చేసుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ వృధా చేసుకోవద్దని జ్యుడీషియల్ డిపార్ట్మెంటు ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల కోర్టు సీనియర్ సూపర్డెంట్ ఈ మహిపాల్ సూపర్డెంట్ కృష్ణవేణి కార్యదర్శి సత్యానందం కౌన్సిల్ కుమార్ న్యాయవాది ఆనంద్ అడ్వకేట్ ప్రవీణ్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.




## వీరాస్వామి నగర అభివృద్ధికి సహకరిస్తా..

- మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వీరస్వామి నగర్ లో సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన కాలనీ ఆర్చి (కమాన్ ), కమ్యూనిటీ హాల్, కుత్బుల్లాపూర్ సర్కిల్ 25, జిహెచ్ఎంసి వారిచే వేయించిన సిసి రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,పెద్దలు, కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం కుత్బుల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కూన వీరస్వామి గౌడ్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఎం ప్రతాప్ మాట్లాడుతూ వీరాస్వామి నగర్ ను అన్ని విధాల అభివృద్ధి పరిచామన్నారు, పదవి ఉన్నా,లేకున్నా వీరస్వామి నగర్ సంక్షేమ సంఘం వారికి అందుబాటులో ఉంటూ, తన వంతు సహాయ సహకారాలను అందిస్తానన్నారు. త్వరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి నగర్ కమ్యూనిటీ హాల్ స్థలదాత కూన రామ్ చందర్ గౌడ్, అన్నదాన దాతలు కూన రాజ్ కుమార్ గౌడ్,కూన రవికుమార్ గౌడ్. వీరస్వామి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గార శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్,కోశాధికారి రామన్న, సంయుక్త కార్యదర్శి వెంకటరమణ, సలహాదారులు కృష్ణమాచార్యులు,సత్యనారాయణ, దినేష్, శ్యాంప్రసాద్. కూన శ్రీరాములు గౌడ్, కుత్బుల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ కూన వీరస్వామి గౌడ్ కుటుంబ సభ్యులు, సీనియర్ సిటిజెన్స్, వీరస్వామి నగర్ బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప పడిపూజ



**మహేశ్వరం, డిసెంబర్ 14 ( నినాదం న్యూస్):** స్వామియే శరణమయ్యప్ప శరణం శరణం అయ్యప్ప అంటూ వందలాదిమంది అయ్యప్ప మాల దారులు చేసిన శరణుఘోషతో మీర్ ఖాన్ పేట గ్రామం మార్మోగింది. కాకి నరసింహ ముదిరాజ్ అయ్యప్ప స్వామి 18 మహా పడిపూజకు కాకి సంతోష్ కుమార్ ముదిరాజ్ హాజరై ఆశీర్వదించారు. కట్టం చంద్రమోహన్ నాయర్ గురుస్వామి సమక్షంలో అయ్యప్ప స్వామి మల ధరించిన ముఖ్య భక్తుడు గురుస్వామి ఆధ్వర్యంలో వైభవంగా అయ్యప్ప స్వామి ఇరుముడి పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకి నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ పవిత్రమైన అయ్యప్ప స్వాములు మాలధారణ వేసి ఇరుముడితో అయ్యప్ప స్వామి కొండకు వెళ్తున్న పాములకు అయ్యప్పస్వామి ఆశీస్సులు ఉండాలన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 14 (నినాదం న్యూస్)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్ప నివాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి క్రీస్తు కృప ప్రార్థనా మందిరంలోని జరగనున్న క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, పాస్టర్ జాషువా, సురేష్, మహేష్, చందు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య, భోజనం అందించేందుకు ప్రభుత్వం కృషి



**చేవెళ్ల, డిసెంబర్ 14(నినాదం న్యూస్):** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రంగారెడ్డి జిల్లా (ఐఏఎస్) స్పెషల్ ఆఫీసర్ దివ్య దేవరాజన్ అన్నారు. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని గొల్లపల్లి రెవెన్యూ పరిధిలోని బండారి శ్రీనివాస్ కళాశాలలోని ఎం జె పి టి నవాబ్ పేట్ పాఠశాలలో కలెక్టర్ దివ్య దేవరాజన్, వికారాబాద్ అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి కామన్ మెనూ డైట్ లాంచ్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులకు మెరుగైన భోజనం, విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో హిమబిందు, పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల బస్టాండ్‌లో వ్యక్తి మృతి



**చేవెళ్ల, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** బస్టాండ్ లో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీసులు పరిధిలో చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం వెంకన్న గూడ గ్రామానికి చెందిన దన్నారం బుచ్చయ్య తండ్రి రామయ్య వయసు 55 సంవత్సరాలు శుక్రవారం 13 12 రోజున ఉదయం ఐదు గంటల సమయంలో వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు... చుట్టుపక్కల వారిని అడగగా వారి ద్వారా వికారాబాద్ వెళ్ళి తిరిగి అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు చేవెళ్లకు వచ్చినట్టు సమాచారం. శనివారం ఉదయం చేవెళ్ల బస్టాండ్‌లో కుర్చీ మీద కూర్చుని అక్కడికక్కడే గుండెపోటుతో మరణించినట్లు సమాచారం. ఈ విషయమై మృతుడి కొడుకు దన్నారం నరేందర్ ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మాజీ కేంద్ర మంత్రి ఈవీకేఎస్ ఇళంగోవన్ కన్నుమూత

**చెన్నై, డిసెంబర్ 14(నినాదం న్యూస్) :** తమిళనాడు కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర మంత్రి ఈవీకేఎస్ ఇళంగోవన్ శనివారం కన్నుమూశారు. ఆయన వయసు 73 ఏళ్లు. స్వల్ప అనారోగ్యం కారణంగా ఆయన గత కొన్ని రోజుల నుంచి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నవంబర్ 13వ తేదీన ఎంఐఓటీ హాస్పిటల్‌లో చేరారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆయన.. నెల రోజుల నుంచి చికిత్స తీసుకుంటున్నారు. 2023 ఫిబ్రవరిలో జరిగిన ఉప ఎన్నికల్లో .. ఈరోడ్ ఈస్ట్ నియోజకవర్గం నుంచి ఆయన అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆయన కుమారుడు తిరుమగన్ ఇవెర మృతిచెందిన నేపథ్యంలో అక్కడ ఉప ఎన్నిక నిర్వహించారు. ద్రావిడ ఉద్యమ నేత పెరియార్ ఈవీ రామస్వామి సోదరుడి మనవడే ఇళంగోవన్. చిన్న వయసులోనే ఇళంగోవన్ రాజకీయ ఎంట్రీ చేశారు. 1984లో ఆయన తొలిసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2004లో ఆయన లోక్‌సభకు ఎన్నికయ్యారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో ఆయన కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రిగా చేశారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- ఎమెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు,ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు పరిష్కరించాలని, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అందుకు శంబిపూర్ రాజు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వివిధ శుభకార్యాలకు హాజరు కావాలని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం

- పౌష్టికమైన ఆహారం ఆరోగ్యానికి మేలు
- పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి




**కొడంగల్, డిసెంబర్ 14 (నినాదం న్యూస్) :** కొడంగల్ పట్టణం లోని శ్రీనేతాజి పాఠశాల లో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు రకరకాల రుచికరమైన వంకటాలు తయారు చేసుకుని వచ్చి, విద్యార్థులకు, తల్లిదండ్రులు అందించి తమ వంట రుచులను చూపించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా గా హాజరైన రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్. గురునాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. ఇటీవలి కాలంలో విపరీతమైన హొటల్స్ అందుబాటులోకి వచ్చాయనీ,నోటి రుచికోసం ఫాస్ట్ ఫుడ్, మసాలా బిర్యానీ లు తినడం తో ప్రజలు అనారోగ్యాల భారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారనీ అన్నారు. సాధ్యమైనంత వరకు ఇంటిభోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని, పోషకాలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం గా జీవిస్తామనీ అన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మనిమాల రెడ్డి, ప్రిన్సిపాల్ సి.వంశీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బాలాజీ రథోత్సవం



**అల్వాల్, డిసెంబర్ 14 (నినాదం న్యూస్) :** బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేవుని అల్వాల్లో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవ యాత్ర ను పురవీధులలో భక్తుల జనసంద్రంలో ఊరేగించారు. మహిళలు కోలాటాలు భక్తి పరమైన పాటలతో చిందులు వేస్తూ ప్రత్యేకంగా చైర్మన్ కత్తి విన్యాసాలు చేసిన విన్యాసాలు భక్తులను ఆకట్టుకుంది .ఈ యాత్ర రాత్రి 11 గంటలకు కొనసాగించారు. వంశ పారంపర్య చైర్మన్ రాజా గోపాల్ సైచైర్ దంపతులు ఆలయ కార్య నిర్వహణ అధికారి మఠం వీరేశం, వెంకట్ రెడ్డి, సిబ్బంది నరసయ్య, నరేష్, వెంకట్రామిరెడ్డి, శివరామకృష్ణ, స్వామి ,సురేందర్, రెడ్డి, రాజనర్సింహారెడ్డి కృష్ణ, చంద్రమోహన్, రామ్ సింగ్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు భరోసా సీఎంఆర్ఎఫ్

- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- అర్హులైన వారిని ఆదుకునే భాధ్యత మా ప్రభుత్వానిది
- అధైర్య పడకండి అండగా ఉంటాం
- నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్



**జమ్మికుంట, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రుల పాలై,ప్రమాదవశాత్తు జరిగిన సంఘటన పట్ల అలాంటి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉదారతతో అర్హులైన ప్రతి లబ్ధిదారున్ని ఆదుకుంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ పట్టణ,మండల,జమ్మికుంట పట్టణ మండల,వీణవంక,ఇల్లంతకుంట మండలాల కు చెందిన 74 మంది లబ్ధిదారులకు 32 లక్షల 54 వేల విలువచేసే సిఎంఆర్ ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలలో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతుందని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయనిధి అందించడంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అని ఇప్పటికే ప్రభుత్వం హాస్పిటల్స్ లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని అయినప్పటికీ కొన్ని కొన్ని సమయాల్లో పెద్ద హాస్పిటల్స్ కు వెళ్లే అవసరం ఏర్పడుతుందని అలాంటి వారి కోసం ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పాటు అందిస్తుందని ఆయన అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ కష్టంలో తోడుండి మాకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు ఇల్లంతకుంట మహిళ అధ్యక్షురాలు కోడం రజిత వీణవంక మండల అధ్యక్షులు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్ తోపాటు అన్ని మండలాల,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లలో బేడ బుడగ జంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబుకు వినతి
- నిజమైన అర్హులు బేడ బుడగ జంగాల కుటుంబాలే
- రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు



**జమ్మికుంట, డిసెంబర్ 14 (నినాదం న్యూస్) :** బేడ బుడగ జంగాలకు స్థలం ఉన్నవారికి ఆరు లక్షలు... స్థలం ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లల్లో కూడా 40 శాతం కేటాయించాలని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు కోరారు. శనివారం హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ బాబును పార్టీ కార్యాలయంలో కలిసి వారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిరిపాటి వేణు మాట్లాడుతూ,బేడ బుడగ జంగాలకు స్థలం ఉన్నవారికి ఆరు లక్షలు స్థలం ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లల్లో 40 శాతం కేటాయించాలని బేడ బుడగ జంగం - జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు డిమాండ్ చేశారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబుకి బేడ బుడగ జంగం జన సంఘం తరపున వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగిందని, ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలో పూరి గుడిసెలలో నివసిస్తున్న మా బేడ బుడగ జంగాలకు స్థలం ఉన్నవారికి ఆరు లక్షల రూపాయల చొప్పున 40 శాతం కేటాయించాల్సిందిగా కోరారు. స్థలం ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లల్లో కూడా 40 శాతం కేటాయించాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు తమ సమస్యను మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డికి వివరించి నిరుపేద బేడ బుడగజంగాలను ఆదుకోవాలని అన్నారు. గతంలో ఇచ్చిన పలు హామీలను కూడా నెరవేర్చి ఎస్సి ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. కాగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారని బేడ బుడగ జంగంబి జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో బేడా బుడగ జంగం రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## సమగ్ర శిక్షణ ఉద్యోగుల దీక్షకు సంఘీభావం తెలిపిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి




**కరీంనగర్, డిసెంబర్ 14(నినాదం న్యూస్):** సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్-ఎస్ఏ) ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కరీంనగర్ - అదిలాబాద్ -నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు .శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రం లో కలెక్టరేట్ వద్ద గత కొన్ని రోజులు గా తమ డిమాండ్లు పరిష్కరించాలని చేపట్టిన సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రేవంత్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని.. ఎవరు ఆందోళన పడొద్దని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టు కుంటుందని , ఉద్యోగులందరికి న్యాయం జరిగే విధంగావారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## సమగ్ర శిక్షణ ఉద్యోగులకు సంపూర్ణ మద్దతు

- సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్
- రిటైర్మెంట్ ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ వచ్చేలా కృషి
- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, డిసెంబర్ 14 (నినాదం న్యూస్ ):** తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కై మూడవరోజు నిరవధిక సమ్మె చేస్తున్న తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను కలసి తన పూర్తి మద్దతును తెలిపిన పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు,పెద్దపెల్లి, మంచిర్యాల జిల్లాలో కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజ్ 5వరోజు నిరసన సమ్మె శిబిరాన్ని సందర్శించి ట్రస్మా సంఘం తరపున 33 జిల్లాల్లో సంపూర్ణ మద్దతు తెలిపిన పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. గత ప్రభుత్వము ఇచ్చిన న్యాయమైన హామీలను వెంటనే నెరవేర్చి తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు ఆరోగ్య బీమా ఐదు లక్షల సౌకర్యాలు కల్పించాలని కోరారు. 12 నెలల వేతనముతో పూర్తి జీతభత్యాలు చెల్లించాలని కోరారు.మహిళలకు 180 రోజుల తో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ వచ్చేలా కృషి చేయాలని మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటిం చాలని కోరారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసారు.ప్రస్తుత గవర్న మెంట్ అమ్మపెట్టాదు అడుక్కొని తిననివ్వదు అన్న తీరుగా తయారైంది అని అన్నారు.ఇప్పటికైనా గవర్నమెంట్ స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేదంటే ప్రతి జిల్లా నుండి పాద యాత్రగా వచ్చి ప్రభుత్వన్ని నిలదీస్తామని హెచ్చరించారు.పట్టభద్రుల ప్రచార కరీంనగర్ పెద్దపల్లి మంచిర్యాల జిల్లాలో పట్టభద్రులను కలిసి వారి మద్దతు కోరారు.పచ్చునూరి సురేందర్ ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులు కరీంనగర్, పెద్దపెల్లి ట్రస్మా ప్రెసిడెంట్ శ్రీధర్, ట్రస్మా డిస్టిక్ ప్రెసిడెంట్ ఏ.కేశవరెడ్డి, ట్రస్మా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

# కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా ప్రజల కోసం పోరాటం చేస్తా

- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడతారా?
- ఓటు వేసిన పాపానికి లగచర్ల రైతులను జైల్లో పెడతారా
- కేటీఆర్ ని అరెస్టు చేస్తే రాష్ట్రం అగ్నిగుండమే
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, డిసెంబర్ 14 (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై ఎన్ని కేసులు పెట్టిన, జైల్లో పెట్టిన చివరకు తన ప్రాణం తీసిన తెలంగాణ ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకనవుతానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ లోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా పరిపాలన కొనసాగిస్తుంటే ప్రశ్నించిన వారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెట్టిస్తున్నారని, కాంగ్రెస్ పాలనలో ప్రశ్నించే హక్కు లేనట్టుగానే వారి వ్యవహారం ఉందని అన్నారు. ప్రశ్నించిన వారందరిపై కేసులు ఎలా పెడతారని ఆయన ప్రశ్నించారు. లగచర్ల రైతులు ప్రభుత్వానికి తమ భూమిని ఇవ్వమంటూ వేడుకున్నప్పటికీ వినకుండా దౌర్జన్యంగా ప్రభుత్వం పేదల భూములు లాక్కుంటూ ఎదురు తిరిగిన వారిని అరెస్టులు చేయించి జైల్లో వేయించడం సిగ్గుచేటు అన్నారు. లఘుచర్ల రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఓటు వేసినందుకు, అన్ని విధాలా అండగా ఉండాల్సింది మర్చిపోయి వారిని జైల్లో పెట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే వారందరినీ అరెస్టు చేస్తున్నారని, ఇందులో భాగంగానే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కూడా అరెస్టు చేయనున్నారని అక్కడక్కడ మాటలు వినిపిస్తున్నాయని, కేటీఆర్ ని ముట్టుకోవాలని చూస్తే తెలంగాణ రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మరో తెలంగాణ ఉద్యమమే జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి రంగంలో అభివృద్ధి చెందేలా చేసిన కేటీఆర్ ను చూసి రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలో నేర్చుకోవాలని సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని దళిత కుటుంబాలకు రెండో విడత రాలేదంటూ తమ నిరసన తెలిపేందుకు వచ్చిన దళిత మహిళలపై కేసులు పెట్టించి, వారితో అసభ్యంగా ప్రవర్తించే విధానం హయనియమన్నారు. వారం రోజుల్లో దళిత బంధుపై ఎస్సీ కమిషన్కు ఫిర్యాదు చేస్తామని, కమిషనర్ను కూడా హుజురాబాద్ కు రావాల్సిందిగా ఆహ్వానిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను వెంటనే నిరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకుంటే ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదని కచ్చితంగా నిలదీస్తామని అన్నారు. ప్రభుత్వం తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వెళితే తిరిగి తనపై కేసులు పెట్టడం దారుణం అన్నారు. అల్లు అర్జున్ ను అరెస్టు చేయించారని అన్నారు. సరైన సమయంలో బెయిల్ ఇచ్చినప్పటికీ, కోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయకుండా అల్లు అర్జున్ జైల్లో ఉంచడం సిగ్గుచేటు అన్నారు. హుజురాబాద్ లో కూడా హైడ్రా అంటూ అధికారులు సర్వే చేస్తున్నారని, హైడ్రా పేరుతో పేదవారి ఇంటిని కూల్చే ప్రయత్నం చేస్తే ఏ ఒక్క అధికారి కూడా బయటకి వెళ్ళరని హెచ్చరించారు. తన గొంతులో ప్రాణం ఉండగా హుజురాబాద్ లోని ఒక్క ఇంటిలోని ఇటుకను కూడా తీయనియనని హామీ ఇచ్చారు. హైడ్రా పేరుతో ఎవరికైనా నోటీసులు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే అక్కడే పడుకుంటానని హామీ ఇచ్చారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పీ ఎస్ సి ఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, గందెశ్రీనివాస్, మండల అధ్యక్షుడు డాక్టర్ ఐలయ్య, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ప్రతాప తిరుమల్ రెడ్డి అపరాధ ముత్యం రాజు, ఇమ్రాన్, కొండ్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- ప్రభుత్వం కాస్మోటిక్, కామన్ డైట్ చార్జీల పెంపు హర్షదాయకం
- హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్



**జమ్మికుంట, డిసెంబర్ 14 (నినాదం న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం స్థానిక కేసీ క్యాంపులోని మహాత్మ జ్యోతిరావు పూలే,మైనార్టీ గురుకుల పాఠశాలలో కాస్మోటిక్ చార్జీల పెంపు,కామన్ డైట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని,విద్యార్థుల సమస్యలను నేరుగా మా వద్దకు తీసుకురావాలని కోరారు.విద్యారంగ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ప్రభుత్వం వచ్చిన వెంటనే వైద్య,విద్య రంగానికి అధిక నిధులు కేటాయించామని అన్నారు.విద్యార్థుల భోజన సదుపాయం విషయంలో గత ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా తేడా ఉందని,డైట్,కాస్మోటిక్ చార్జీల పెంపు చరిత్రాత్మక ఘట్టమని తెలిపారు.వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఉన్నత చదువులు చదివి వివిధ రంగాల్లో అత్యున్నత స్థానాల్లో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం విద్యార్థుల కాస్మోటిక్,డైట్ చార్జీలను 15 సంవత్సరాలుగా పెంచలేదని,గతంలో ఎన్నడూ లేనివిధంగా గురుకులాల అభివృద్ధితో పాటు పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందని పేర్కొన్నారు.అనంతరం వసతిగృహాల్లోని వంట గది,డైనింగ్ హాల్,తరగతి గదులను ఆయన పరిశీలించారు.అలాగే మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థినిలు డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు.విద్యార్థులు మొదట విషయ పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం మానుకోవాలి..**

విద్యార్థుల భోజన విషయంలో తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ప్రణవ్ అన్నారు.భోజన విషయంలో ఏదైనా సందిగ్ధం ఉంటే నేరుగా పిల్లలతో కలిసి భోజనం చేసి మాట్లాడాలని సూచించారు.తప్పుడు ప్రచారాలు మానుకొవాలని మరొక్కసారి హెచ్చరించారు.పిల్లల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తల్లిలాగా చూస్తుందని అన్నారు.

## రూ.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**జమ్మికుంట, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గంలో వివిధ కారణాలతో అనారోగ్య పాలైన వారికి సుమారు 50 లక్షల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. హుజురాబాద్ లోని తన నివాసంలో హుజురాబాద్ మండలానికి సంబంధించిన వారందరికీ సుమారు 16,21,500లక్షల రూపాయల చెక్కులను అందించారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆర్ గ్యారంటీల అమలుపై నిలదీస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరెస్టులు చేయిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఎప్పటికీ అందుబాటులో ఉంటానని వారికి ఏ విధమైన ఆరోగ్య సమస్యలు ఉన్న తనను సంప్రదిస్తే వారికి తన వంతు సాయం అందిస్తానన్నారు. అనంతరం జమ్మికుంట రూరల్ 1,24,500, జమ్మికుంట టౌన్ సంబంధించి 9, 64,500 వీణవంక, ఇల్లంతకుంటల్ 77, 000, వీణవంక 18,95,500 ల విలువగల చెక్కులను నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పీ ఎస్ సి ఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, గందెశ్రీనివాస్, మండల అధ్యక్షుడు డాక్టర్ ఐలయ్య, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ప్రతాప తిరుమల్ రెడ్డి అపరాధ ముత్యం రాజు, ఇమ్రాన్, కొండ్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది




**కరీంనగర్, డిసెంబర్ 14(నినాదం న్యూస్ ):** రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు గత ఎనిమిది సంవత్సరాలుగా డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచక గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మంచి పౌష్టికాహారంతో పాటు మంచి కాస్మోటిక్స్ అందించాలని నలభై శాతం డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల కళాశాలలో నూతన మెనును నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలను తికించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు పరచడంతో పాటు గురుకులాలలో విద్యార్థుల గురించి క్రీడాకారుల గురించి ఆలోచన చేసి అన్ని విధాలుగా ఆదుకుంటున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని అన్నారు.హాస్టల్లో శుచి, శుభ్రతను పాటించాలని కామన్ మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.పిల్లల తల్లిదండ్రులు గురుకులంలో అందుతున్నటువంటి ఆహార పంపిణీ చూసి,స్వయంగా వాళ్లు ఆహారాన్ని తిని, సంతోషాన్ని వ్యక్తం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని చెప్పారు. గురుకులాల్లో అనేక వసతులను ఏర్పాటు చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు అందరి తరపున నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే తరాల్లో కాబోయే కరదీపికలుగా విద్యార్థులు రాణించాలంటే వారికి మంచి పౌష్టికాహారాన్ని అందించాలన్నటువంటి సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రుల కలలను సహకారం చేస్తూ ప్రపంచ పటంలో దేశాన్ని అగ్ర భాగాన నిలిపేందుకు ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను పెంచి విద్యార్థులకు మంచి పౌష్టికారాన్ని అందించి అనేక రకాల వసతులను కల్పిస్తున్నటువంటి సందర్భంలో టీచర్లను సైతం భర్తీ చేసినటువంటి క్రమంలో విద్యార్థులు మంచిగా చదువుకొని వందకు వందశాతం మార్కులు తీసుకురావాలని తాము చదువుకున్న విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## క్రీడా మైదానాలకు టెండర్లు వేయడం సిగ్గుచేటు




**కరీంనగర్, డిసెంబర్ 14(నినాదం న్యూస్ ):** అంబేద్కర్ స్టేడియంలోని స్కేటింగ్,బ్యాడ్మింటన్ క్రీడ మైదానాలకు టెండర్లు వేయడం సిగ్గుచే టని, హాస్య స్పదంగా ఉందని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం ఒక ప్రకటనలో విమర్శించారు. యువత విద్యార్థుల ఆరోగ్యం ఎక్కడో లేదు క్రీడ మైదానంలోనే ఉందన్న స్వామి వివేకానంద మాటలకు కరీంనగర్ క్రీడా యువజన శాఖ అధికారులు, వ్యాపారాన్ని జోడించి యువత విద్యార్థుల ఆరోగ్యానికి సహకారం అయ్యే క్రీడలకు, డబ్బులు చెల్లించాల్సిందే అనే కొత్త సూక్తి చెప్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు,ప్రభుత్వ వ్యాయామంతో నిర్మించిన క్రీడా మైదానాలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి లీజు రూపంలో తీసుకెళ్లడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పేద విద్యార్థులు యువత ఉచితంగా నేర్చుకునే క్రీడ మైదానాలకు టెండర్లు నిర్వహించడం ద్వారా డబ్బున్నవారే క్రీడలు నేర్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడు తుందని, పేదలు ఎక్కడికి వెళ్లాలని ఆవేదన వ్యక్తం చేశారు.అంబేద్కర్ క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలంటే రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన 22 షెటర్ల కిరాయి ద్వారా అభివృద్ధి చేయవచ్చన్నారు.

## మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్, హాస్టల్స్‌లో నూతన మెనూ ప్రారంభించిన తాజోద్దీన్



**కరీంనగర్, డిసెంబర్ 14(నినాదం న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్ హాస్టల్స్ మెనూ క్యాస్మెటిక్స్ పిల్లలకు పెంచే ప్రారంభ కార్యక్రమానికి రేకుర్తి గల్స్1 స్కూల్ ప్రిన్సిపాల్ మేడం ఆహ్వానం మేరకు జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ వెళ్లడం పిల్లల పేరెంట్స్ కుడా ప్రిన్సిపాల్ పిలువడం జరిగింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూట్రిషన్స్ ల సలహా తీసుకోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్సీల్ స్కూల్స్ లకు మెనూ పెంచడం చాలా గొప్ప ఆలోచన ముఖ్యమంత్రి కి తెలంగాణ ముస్లిమ్స్ మైనారిటీ ల పక్షాన కృత్ణతలు తెలిపిన చైర్మన్ తాజోద్దీన్ స్కూల్ ని సందర్శించి వంట గది, స్టోర్ రూమ్, టాయిలెట్స్,బాత్ రూమ్స్ చూడడం జరిగింది. అనంతరం పిల్లలు చేసే వివిధ కార్యక్రమాలను తిలకించడం. పిల్లలతో కలసి మధ్యాహ్నం భోజనం చేయడం జరిగినది. మెనూ చాలా బాగుంది గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంటీ భోజనం. టిఫిన్స్, స్నాక్స్ కంటే చాలా బాగుంది అంటూ పిల్లల తల్లి తండ్రులు కుడా చెప్పడం చాలా శతోషం. ముఖ్యమంత్రికి అందరూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురమల్ల శ్రీనివాస్, కొత్తపల్లి మున్సిపల్ కమీషనర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లేయిాక్ ఖాద్రి,జిల్లా ప్రధాన కార్యదర్శి నేహాల్ అహ్మద్,మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కలిముద్దీన్, బాలబాద్రి శంకర్, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజీం తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు



**కరీంనగర్, డిసెంబర్ 14(నినాదం న్యూస్ ):** లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి , లయన్ చింతల కిషన్ పటేల్ , జోన్ చైర్ పర్సన్ లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి లో శంకరపట్నం మండలం, కన్నాపూర్ గ్రామానికి చెందిన తాళ్ల పెల్లి పెద్ద లచ్చమ్మ తాళ్ల పెల్లి చిన్న లచ్చమ్మ లకు కరీంనగర్ పట్టణం హనుమాన్ నగర్ కు చెందిన కేతిరెడ్డి సరోజన హౌసింగ్ బోర్డ్ కాలనీ వీరబ్రహ్మేంద్ర వృద్ధ ఆశ్రమం కు చెందిన పి శ్యామ్ సుందర్ సత్యనారాయణ బి అంబవ్వ వి మల్లవ్వ పెద్ది నరసమ్మ గంగాధర్ నారాయణ లకు రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, ట్రస్ట్ మెంబర్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సహకారంతో శనివారం రోజున 145 ఉచిత కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగినది పండ్లు బ్రెడ్ ఇవ్వడం జరిగినది. కంటి శాస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించడం జరిగినది. కాటం వెంకటరమణారెడ్డి, ఆస్పత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్, జగన్ కుటుంబ సభ్య ఇందుకు సహకరించిన డాక్టర్స్ కు సిబ్బందికి ధన్యవాదాలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా తెలియజేయడం జరిగినది.

## రామానుజన్ ఒలంపియాడ్ టెస్ట్- 2024 పోస్టర్ ఆవిష్కరణ




**కరీంనగర్, డిసెంబర్ 14(నినాదం న్యూస్):** ఈనెల అనగా డిశంబర్ 22వ తారీఖున ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస్ రామానుజన్ జన్మదినం సందర్భంగా ట్రినిటీ జూనియర్ కళాశాలు కరీంనగర్, పెద్దపల్లి ఆధ్వర్యాన పదవ తరగతి విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీయడానికి కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో గల పాఠశాలలో చదువుతున్న ఎస్ఎస్సీ విద్యార్థులకు డిసెంబర్ 10వ తేదీ నుండి 18వ తేదీ వరకు లెవెల్ -1 పరీక్షను వారి,వారి స్కూల్స్ లో నిర్వహించడం జరుగుతోంది. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిసెంబర్ 22న రామానుజం జయంతి సందర్భంగా లెవల్-2 పరీక్ష కరీంనగర్ పట్టణంలో గల ట్రినిటీ ప్రైమ్ క్యాంపస్, ఏసీ బాయ్స్ క్యాంపస్ ఏసీ గర్ల్స్ క్యాంపస్ నందు నిర్వహిస్తారని తెలియజేయడం జరిగింది.లెవెల్-2 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిసెంబర్ 25న బహుమతి ప్రధానం నిర్వహించడం జరుగుతుంది. మొదటి బహుమతి 10000 రూపాయిలు, రెండవ బహుమతి రూ.7500 అందజేస్తామన్నారు.

## పాలల్లో ఖర్జూరం కలిపి తీసుకుంటే..
## ఖతర్నాక్ బెనిఫిట్స్..! మీరు ఊహించలేరు..



అసలే చలికాలం.. సీజనల్ వ్యాధులు విచ్చలవిడిగా వేధిస్తుంటాయి. అయితే, ఈ చలికాలంలో జలుబు, దగ్గు, వంటి సమస్యలకు అనేకమైన ఇంటి చిట్కాలు ఉన్నాయి. వాటిలో ఒకటి ఖర్జూరం,పాలు.. ఖర్జూరం కలిపిన పాలు తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. పాలల్లో ఖర్జూరం కలిపి తీసుకుంటే చలిలో ఉపశమనం ఇస్తుంది. మరిన్ని లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పాలు-ఖర్జూరంలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. పాలు కాల్షియం, ప్రోటీన్, విటమిన్ 12, ఇతర ముఖ్యమైన ఖనిజాల నిధిగా పిలుస్తారు. ఈ రెండింటి కలయిక ఎముకలను బలోపేతం చేస్తుంది. కండరాల పెరుగుదల, రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

పాలు-ఖర్జూరంలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. పాలు కాల్షియం, ప్రోటీన్, విటమిన్ %దీ%12, ఇతర ముఖ్యమైన ఖనిజాల నిధిగా పిలుస్తారు. ఈ రెండింటి కలయిక ఎముకలను బలోపేతం చేస్తుంది. కండరాల పెరుగుదల, రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఖర్జూరంలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, సహజ చక్కెరలు పుష్కలంగా ఉంటాయి. ఫ్రీ రాడికల్స్ నుంచి శరీరాన్ని రక్షించే యాంటీఆక్సిడెంట్లు వీటిలో సమృద్ధిగా ఉంటాయి. పాలలో ఉండే కాల్షియం, ఖర్జూరంలో ఉండే మినరల్స్ కలిసి ఎముకలను బలోపేతం చేస్తుంది. ముఖ్యంగా పిల్లలు, టీనేజర్లు, వృద్ధులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

ఖర్జూరంలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, సహజ చక్కెరలు పుష్కలంగా ఉంటాయి. ఫ్రీ రాడికల్స్ నుంచి శరీరాన్ని రక్షించే యాంటీఆక్సిడెంట్లు వీటిలో సమృద్ధిగా ఉంటాయి. పాలలో ఉండే కాల్షియం, ఖర్జూరంలో ఉండే మినరల్స్ కలిసి ఎముకలను బలోపేతం చేస్తుంది. ముఖ్యంగా పిల్లలు, టీనేజర్లు, వృద్ధులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఖర్జూరంలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను, మలబద్ధకం, అజీర్ణం, ఇతర జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరంలో ఉండే సహజ చక్కెర శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. ఖర్జూరంలో ఉండే పొటాషియం రక్తపోటును, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

ఖర్జూరంలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను, మలబద్ధకం, అజీర్ణం, ఇతర జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరంలో ఉండే సహజ చక్కెర శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. ఖర్జూరంలో ఉండే పొటాషియం రక్తపోటును, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పాలు, ఖర్జూరం రెండింటిలో యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధకశక్తిని బలోపేతం చేసి సంక్రమణ నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. పాలు, ఖర్జూరం రెండింటిలో కేలరీలు, పోషకాలు బరువు పెరగడానికి సహాయపడుతుంది. ఖర్జూరంలో విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తుంది. చెప్పాలంటే చర్మానికి కూడా కొత్త కాంతినిస్తుంది. పాలు, ఖర్జూరం రెండింటిలో యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధకశక్తిని బలోపేతం చేసి సంక్రమణ నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. పాలు, ఖర్జూరం రెండింటిలో కేలరీలు, పోషకాలు బరువు పెరగడానికి సహాయపడుతుంది.

ఖర్జూరంలో విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తుంది. చెప్పాలంటే చర్మానికి కూడా కొత్త కాంతినిస్తుంది. పాలతో ఎండు ఖర్జూరాలను తీసుకుంటుంటే రోగనిరోధక శక్తిని పెరిగి పవర్ బూస్టరులా పనిచేస్తుంది. రక్తం లోపాన్ని తొలగిస్తుంది. రక్తపోటును నియంత్రించే శక్తి ఖర్జూరాలనుకున్నాయి. దంతాలు, ఎముకలకు మేలు చేస్తాయి. కంటిచూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పాలతో ఎండు ఖర్జూరాలను తీసుకుంటుంటే రోగనిరోధక శక్తిని పెరిగి పవర్ బూస్టరులా పనిచేస్తుంది. రక్తం లోపాన్ని తొలగిస్తుంది. రక్తపోటును నియంత్రించే శక్తి ఖర్జూరాలనుకున్నాయి. దంతాలు, ఎముకలకు మేలు చేస్తాయి. కంటిచూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

## వీటిని గుర్తుపట్టారా.. రోజుకొక్కటి తిన్నారంటే క్యాన్సర్ జన్మలో రాదు

అవని

ఆరోగ్యంగా ఉండాలంటే వేలకు వేలు ఖర్చుచేసి ఖరీదైన ఆహారం తీసుకోవల్సిన అవసరం లేదు. రోజూ మన చుట్టూ అందుబాటులో ఉండే సాధారణ పండ్లు, కూరగాయలు కూడా అద్భుతంగా మేలు చేస్తాయి. అటువంటి సాధారణ ఆహారాల్లో సపోటా ముఖ్యమైనది. ధర తక్కువ ఉండటంతోపాటు సామాన్యులు కూడా ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయి.. రోజూ సపోటా తింటే ఎన్నో లాభాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. సపోటాలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కళ్లకు మంచిది. సపోటాలో సహజసిద్ధమైన గ్లూకోజ్ పుష్కలంగా ఉంటుంది. ఇది తగినంత శక్తిని అందిస్తుంది. మలబద్ధకంతో బాధపడేవారు రోజూ సపోటా పండును తింటే ఆ సమస్య నుంచి బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు. రోజూ సపోటా తింటే ఎన్నో లాభాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. సపోటాలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కళ్లకు మంచిది. సపోటాలో సహజసిద్ధమైన గ్లూకోజ్ పుష్కలంగా ఉంటుంది. ఇది తగినంత శక్తిని అందిస్తుంది. మలబద్ధకంతో బాధపడేవారు రోజూ సపోటా పండును తింటే ఆ సమస్య నుంచి బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు. సపోటా పండు రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. దీన్ని తినడం వల్ల శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. నిద్రలేమితో బాధపడేవారు ఈ పండు తింటే



ప్రశాంతంగా నిద్రపోతారు. సపోటా పండును తీసుకోవడం వల్ల వృద్ధాప్య చర్మాన్ని కూడా దూరం చేస్తుంది. సపోటా పండు రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. దీన్ని తినడం వల్ల శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. నిద్రలేమితో బాధపడేవారు ఈ పండు తింటే ప్రశాంతంగా నిద్రపోతారు. సపోటా పండును తీసుకోవడం వల్ల వృద్ధాప్య చర్మాన్ని కూడా దూరం చేస్తుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కూడా సపోటా తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందవచ్చు.

సపోటా పండ్లు నరాల ఒత్తిడి, బలహీనతను తగ్గించడంలో సహాయపడతాయి. ఈ పండ్లను తింటే కిడ్నీల్లో రాళ్ల సమస్య తగ్గుతుంది.

గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కూడా సపోటా తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. సపోటా పండ్లు నరాల ఒత్తిడి, బలహీనతను తగ్గించడంలో సహాయపడతాయి. ఈ పండ్లను తింటే కిడ్నీల్లో రాళ్ల సమస్య తగ్గుతుంది. అధిక బరువు, జుట్టు రాలడాన్ని తగ్గించడంలో సపోటా బలేగా ఉపయోగపడుతుంది. సపోటా పండ్లు శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌ను అనేక విధాలుగా తగ్గించడంలో సహాయపడతాయి. అధిక బరువు, జుట్టు రాలడాన్ని తగ్గించడంలో సపోటా బలేగా ఉపయోగపడుతుంది. సపోటా పండ్లు శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌ను అనేక విధాలుగా తగ్గించడంలో సహాయపడతాయి. సపోటాలోని విటమిన్ ఎ ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. సపోటాలో కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలపరుస్తాయి. సపోటాలోని విటమిన్ ఎ ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. సపోటాలో కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ అధికంగా ఉంటాయి.

## చలికాలంలో ఈ పండు తింటే ఎన్ని లాభాలో తెలుసా



**- బరువు తగ్గి, ఇట్టే స్లిమ్ అవుతారు..!**

చలికాలంలో బొప్పాయిని తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. చల్లటి వాతావరణంలో బొప్పాయి తినడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. అంతేకాదు.. చలికాలంలో వెంటాడే సీజనల్ వ్యాధుల బారి నుండి కాపాడేందుకు బొప్పాయిలో ఉండే మూలకాలు ఆరోగ్యానికి వరంలా పనిచేస్తాయని అంటున్నారు. ముఖ్యంగా శీతాకాలంలో బొప్పాయి పండు తినటం వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. బొప్పాయి తినటం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. డెంగీ పేషెంట్లకు ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది. లివర్ సమస్యలు, యాసిడ్ రిఫ్లెక్స్‌ను నివారిస్తుంది. ఎసిడిటీ, ఉబ్బరం, అజీర్తిని తగ్గించడంలో సహాయపడుతుంది. డెంగీ బాధితులు బొప్పాయి ఆకుల రసాన్ని తాగితే ప్లేట్‌లెట్స్ సంఖ్య ఇట్టే పెరుగుతుంది.

బొప్పాయి తినటం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. డెంగీ పేషెంట్లకు ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది. లివర్ సమస్యలు, యాసిడ్ రిఫ్లెక్స్‌ను నివారిస్తుంది. ఎసిడిటీ, ఉబ్బరం, అజీర్తిని తగ్గించడంలో సహాయపడుతుంది. డెంగీ బాధితులు బొప్పాయి ఆకుల రసాన్ని తాగితే ప్లేట్‌లెట్స్ సంఖ్య ఇట్టే పెరుగుతుంది. బొప్పాయిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, ప్రోటీన్, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు పద్ద మొత్తంలో ఉన్నాయి. బొప్పాయి ఆరోగ్యానికి అలాగే చర్మానికి మేలు చేస్తుంది. అందుకే చలికాలంలో ఈ పండును తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుంచి శరీరాన్ని రక్షించుకోవచ్చు.

బొప్పాయిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, ప్రోటీన్, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు పద్ద మొత్తంలో ఉన్నాయి. బొప్పాయి ఆరోగ్యానికి అలాగే చర్మానికి మేలు చేస్తుంది. అందుకే చలికాలంలో ఈ పండును తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుంచి శరీరాన్ని రక్షించుకోవచ్చు. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నా వారికి బొప్పాయి బెస్ట్ రెమిడీగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఫైబర్ అధికంగా ఉండే బొప్పాయి జీవక్రియను పెంచడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. బొప్పాయి క్యాన్సర్ వంటి తీవ్రమైన, ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నా వారికి బొప్పాయి బెస్ట్ రెమిడీగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఫైబర్ అధికంగా ఉండే బొప్పాయి జీవక్రియను పెంచడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. బొప్పాయి క్యాన్సర్ వంటి తీవ్రమైన, ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. బొప్పాయి గట్ ఆరోగ్యానికి చాలా మంచిది. మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను తరిమికొడుతుంది.

బొప్పాయి గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బొప్పాయిలో ఉండే అన్ని మూలకాలు గుండె ఆరోగ్యాన్ని చాలా వరకు బలోపేతం చేస్తాయి. బొప్పాయి గట్ ఆరోగ్యానికి చాలా మంచిది. మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను తరిమికొడుతుంది. బొప్పాయి గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బొప్పాయిలో ఉండే అన్ని మూలకాలు గుండె ఆరోగ్యాన్ని చాలా వరకు బలోపేతం చేస్తాయి. సీజనల్ వ్యాధులతో పోరాడాలంటే తగిన ఇమ్యూనిటీ పవర్ అవసరం. బొప్పాయిని ఆహారంగా తీసుకోవడంవల్ల శరీరానికి కావాల్సిన శక్తి పుష్కలంగా లభిస్తుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అందుకే డెంగ్యూ బాధితులు బొప్పాయి ఆకుల రసాన్ని తాగితే పడిపోయిన ప్లేట్‌లెట్స్ సంఖ్య కూడా పెరుగుతుందని అంటున్నారు. సీజనల్ వ్యాధులతో పోరాడాలంటే తగిన ఇమ్యూనిటీ పవర్ అవసరం. బొప్పాయిని ఆహారంగా తీసుకోవడంవల్ల శరీరానికి కావాల్సిన శక్తి పుష్కలంగా లభిస్తుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అందుకే డెంగ్యూ బాధితులు బొప్పాయి ఆకుల రసాన్ని తాగితే పడిపోయిన ప్లేట్‌లెట్స్ సంఖ్య కూడా పెరుగుతుందని అంటున్నారు.

# నినాదం మార్కెట్ NINADAM MARKET

## కియా కార్లపై బంపర్ ఆఫర్..
### ఇయర్ ఎండ్ డిస్కౌంట్స్ ప్రకటన



ప్రస్తుతం కార్ల మార్కెట్ లో ఆఫర్ల వెల్లువ కొనసాగుతోంది. వివిధ కంపెనీలు పోటాపోటీగా తగ్గింపులు ప్రకటిసున్నాయి. పలు మోడళ్లను తగ్గింపు ధరలకే విక్రయిస్తున్నాయి. 2024వ సంవత్సరం మరో 15 రోజుల్లో ముగిసిపోతుంది. ఈ నేపథ్యంలో సంవత్సరాంతపు డిస్కౌంట్లను కార్ల తయారీదారులు ప్రకటించారు. తమ స్టాక్ ను క్లియర్ చేసుకునేందుకు తగ్గింపులు అందిస్తున్నారు. మారుతీ సుజుకీ, హ్యుందాయ్, మహీంద్రా, టాటా మోటార్స్ ఇప్పటికే ఈ దారిలో నడుస్తున్నాయి. తాజాగా కియా మోటార్స్ కూడా వచ్చింది. ఆ కంపెనీకి చెందిన సోనెట్, సెల్టోస్, కేరెన్స్ కార్లపై డిస్కౌంట్ అందిస్తోంది. మన దేశంలో పండగల సీజనలో వాహనాలు విక్రయాలు జోరుగా సాగుతాయి. వినాయక చవితి, దసరా, దీపావళి సమయంలో వాహనాలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఇష్టపడతారు. ఈ సంప్రదాయం చ్చాలా ఏళ్లుగా వస్తోంది. ఇటీవల ముగిసిన దీపావళి సీజన్ లో కొనుగోలుదారులతో కార్ల మార్కెట్ కిటకిటలాడింది. పలు కంపెనీలు డిస్కౌంట్లను ప్రకటించడంతో అమ్మకాలు చాలా బాగా జరిగాయి. అనంతరం మార్కెట్ సాధారణ పరిస్థితికి చేరింది. ప్రస్తుతం మళ్లీ సంవత్సరాంతపు డిస్కౌంట్లు ప్రకటించడంతో జోరందుకుంటోంది. ఇయర్ ఎండ్ డిస్కౌంట్లను అమ్మకాలు బాగా పెరుగుతాయని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. కియా కంపెనీ అందిస్తున్న డిస్కౌంట్లు వివిధ మోడళ్లపై వేర్వేరుగా ఉన్నాయి. సోనెట్ కారుకు సంబంధించి ఎక్స్ఛేంజ్ బోనస్ అందుబాటులో లేదు. అయినా డీలర్ స్థాయి తగ్గింపులతో పాటు రూ.పది వేల కార్పొరేట్ డిస్కౌంట్ లభిస్తుంది. సెల్టోస్ కారుపై రూ.40 వేల ఎక్స్ఛేంజ్ బోనస్ పొందవచ్చు. మరో రూ.15 వేల కార్పొరేట్ తగ్గింపు లభిస్తుంది. అలాగే ఢిల్లీ లో మొదటి ఏడాదికి రూ.1 తోనే సమగ్ర బీమా పొందుతారు. కేరెన్స్ మోడల్ పై రూ.15 వేల కార్పొరేట్ తగ్గింపుతో పాటు ఐదేళ్ల వారంటీ ప్యాకేజీ లభిస్తుంది. కియా కార్లకు మన దేశ మార్కెట్ లో మంచి డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలో కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా కంపెనీ అనేక చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా కియా సెల్టోస్ ను నవీకరణ చేయనుంది. సరికొత్త డిజైన్, కొత్త ఇంటీరియర్ తో ఆకర్షణీయంగా తీర్చిదిద్దనుంది. నవీకరణ చేసిన కారు వచ్చే ఏడాది మార్కెట్ లోకి వచ్చే అవకాశం ఉంది.

కియా కంపెనీ నుంచి త్వరలో సిరోస్ ఎస్ యూవీ విడుదల కానుంది. పనోరమిక్ సన్ రూఫ్, ఏడీఏఎస్, టెర్రైన్ మోడ్ లు, వైర్ లెస్ చార్జింగ్ తదితర ఫీచర్లతో అందుబాటులోకి రానుంది. ఈ కారు డిసెంబర్ 19న దేశంలో విడుదల అవుతుందని చెబుతున్నారు.

## భారత్‌లో ప్రవహిస్తున్న బంగారం నది

**- జల్లెడ పట్టినకొద్దీ స్వర్ణం! ఇప్పటికీ వీడని మిస్టరీ..**



భారత దేశంలో ప్రవహించే ముఖ్యమైన నదులలో స్వర్ణరేఖ నది ఒకటి. దీనినే గోల్డెన్ రివర్ అని కూడా అంటారు. ఈ నది నీళ్లే కాదు, బంగారంతో ప్రవహిస్తుందని మీకు తెలుసా..? వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. రోజూ అక్కడి ప్రజలు బంగారం కోసం వెతుకుతారు. ఆ కథేంటో ఇక్కడ తెలుసుకుందాం.భారత్‌లో ప్రవహిస్తున్న బంగారం నది.. జల్లెడ పట్టినకొద్దీ స్వర్ణం! ఇప్పటికీ వీడని మిస్టరీ.. భారత దేశం నదులకు పుట్టినిల్లు. నదిని మన దేశంలో నదీమ తల్లిగా పూజిస్తారు. దేశవ్యాప్తంగా నదులు, వాటి ఉపనదు లతో కలిపి 400కు పైగా ప్రవహిస్తు న్నాయి. ఒక్కో నదికి ఒక్కో ప్రత్యేకతతో పాటు ఓ చరిత్ర కూడా ఉంది. అటు వంటి ముఖ్యమైన నదులలో స్వర్ణరేఖ నది ఒకటి. దీనినే గోల్డెన్ రివర్ అని కూడా అంటారు. ఈ నది నీళ్లే కాదు, బంగారంతో ప్రవహిస్తుందని మీకు తెలుసా..? వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. రోజూ అక్కడి ప్రజలు బంగారం కోసం వెతుకుతారు. ఆ కథేంటో ఇక్కడ తెలుసుకుందాం. గోల్డెన్ రివర్.. స్వర్ణరేఖ నది.. జార?ండ్ రాజధాని రాంచీకి సమీపంలో పుట్టి.. జార?ండ్‌లో ప్రవహిస్తుంది. ఈ నది ఇక్కడ నివసించే స్థానిక ప్రజలకు ముఖ్యమైన ఆదాయ వనరు. ఇక్కడి ప్రజలు ప్రతిరోజూ నది ఒడ్డుకు వెళ్లి నీటిని ఫిల్టర్ చేసి బంగారం సేకరించు కుంటారు. స్వర్ణ రేఖ నది మూలం జార?ండ్ రాజధాని రాంచీ నుండి 16 కి.మీ. దూరంగా ఉంది. ఈ నది జార?ండ్‌లో పుట్టి పశ్చిమ బెంగాల్, ఒడిశా మీదుగా ప్రవహించి బంగాళా ఖాతంలో కలుస్తుంది. ఈ నదికి ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే, జార?ండ్ నుండి ప్రవహించిన ఈ నది మరే ఇతర నదిలో కలవకుండా నేరుగా బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈ నది మొత్తం పొడవు 474 కిలోమిటర్ల దూరం ప్రయాణించి ఒరిస్సా దగ్గర బంగాళాఖాతంలో కలుస్తుంది. వందేళ్ల తర్వాత కూడా ఈ నదిలో బంగారం ఎందుకు ప్రవహిస్తుందో శాస్త్రవేత్తలు గుర్తించలేకపోయారు. ఈ నదిలోని బంగారం ఎక్కడి నుండి వస్తుందనేది మిస్టరీగానే మిగిలిందని చెబుతున్నారు. ఈ నది రాళ్లల్లోంచి ప్రవహిస్తుందని, అందుకే బంగారు రేణువులు అందులోకి వస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే, దీనిపై ఇంకా ఎలాంటి ధృవీకరణ లేదు.

## మూడు చక్రాల బుల్లికారు..

**- ఒక్కసారి రీచార్జి చేస్తే 200 కిలోమీటర్లు పరుగులే..!**



మన దేశంలో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలే ఎక్కువగా ఉంటాయి. సాధారణంగా వీరందరూ మోటారు సైకిళ్లనే వినియోగిస్తారు. కారు కొనుగోలు చేసే స్థాయికి వీరికి ఉండదు. ఈ నేపథ్యంలో బస్సులు, రైళ్లు తదితర ప్రయాణ సాధనలపై ఆధారపడతారు. ఇక అత్యవసర సమయంలో ప్రయాణానికి ఇబ్బందులు ఎదురవుతాయి. ఇలాంటి వారందరి కోసం తక్కువ ధరలో ఎలక్ట్రిక్ కారు అందుబాటులోకి వచ్చింది. స్ట్రోమ్ ఆర్3 పేరుతో విడుదలైన ఈ కారును ఒక్కసారి రీచార్జి చేస్తే సుమారు 200 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు.

ప్రస్తుతం మన దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం బాగా పెరుగుతోంది. ఈ విభాగంలో అనేక ద్విచక్ర వాహనాలు, కార్లు విడుదల అవుతున్నాయి. అయితే ఎలక్ట్రిక్ కార్ల ధరలు కొంచె అధికంగా ఉండడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు వాటిని కొనుగోలు చేయడానికి భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ముంబైకి చెందిన స్ట్రోమ్ మోటార్స్ అనే స్టార్టప్ కంపెనీ అత్యంత తక్కువ ధరలో ఎలక్ట్రిక్ కారును విడుదల చేసింది. స్ట్రోమ్ ఆర్3 పేరుతో విడుదల చేసిన ఈ కారుకు మూడు చక్రాలు ఉంటాయి. స్ట్రోమ్ ఆర్3 ఎలక్ట్రిక్ కారు ధర రూ.4.5 లక్షలు మాత్రమే. దీన్ని ఒక్కసారి రీచార్జి చేస్తే సుమారు 200 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. దీనిలో శక్తివంతమైన ఎలక్ట్రిక్ బ్యాటరీ, అధిక సామర్థ్యం కలిగిన మోటార్లను ఏర్పాటు చేశారు. ఈ కారుకు రెండు డోర్లు ఏర్పాటు చేశారు. మూడు చక్రాలు అమర్చారు. ఆకర్షణీయమైన డిజైన్, చిన్న బానెట్, విశాలమైన ఎయిర్ డ్యామ్, ఎల్ ఈడీ లైట్లు, డ్యూయల్ టోన్, సన్ రూఫ్ ఎంతో ఆకట్టుకుంటున్నాయి. ఎలక్ట్రిక్ కారు కొలతల విషయానికి వస్తే పొడవు 2907, వెడల్పు 1405, ఎత్తు 1572, గ్రౌండ్ క్లియరెన్స్ 185 మి.మీలుగా ఉన్నాయి. కారు మొత్తం బరువు 550 కిలోలు ఉంటుంది. దీనికి 13 అంగుళాల స్టీల్ వీల్స్ అమర్చారు. స్ట్రోమ్ ఆర్ 3 కారు ఇంకా మార్కెట్ లోకి విడుదల కాలేదు. దీనికి తుదిమెరుగులు దిద్దడంలో కంపెనీ బిజీగా ఉంది. అవన్నీ పూర్తయ్యాక, పరీక్షలు జరిపి, ఎలాంటి లోటుపాట్లు లేవని నిర్ధారణ అయిన తర్వాత కారును మార్కెట్ లోకి విడుదల చేయనున్నారు. ఈ సరికొత్త ఎలక్ట్రిక్ కారుకు ప్రజల ఆదరణ బాగుంటుందని భావిస్తున్నారు. సామాన్యులకు కూడా అందుబాటు ధరలో లభించడం, మెరుగైన రేంజ్ కారణంగా అందరికీ దీనిపై ఆసక్తి నెలకొంది. అలాగే డిజైన్ కూడా చాలా అద్భుతంగా ఉంది. మూడు చక్రాలలో చాలా అందంగా తీర్చిదిద్దారు.



## తగ్గేదేలే అనే రేంజ్‌లో టాటా బైక్..
### ధర, ఇతర వివరాలు ఇవే..!

దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం విపరీతంగా పెరిగింది. ఎక్కడ చూసినా ఈ విభాగానికి చెందిన కార్లు, స్కూటర్లు, బైక్ లు దూసుకుపోతున్నాయి. పర్యావరణానికి నష్టం లేకపోవడం, పెట్రోలు ధరల నుంచి ఉపశమనం, సులభంగా చార్జింగ్ చేసుకునే అవకాశం ఉండడంతో వీటికి ఆదరణ పెరిగిందని చెబుతున్నారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా వివిధ కంపెనీలు ఈవీలను మార్కెట్ లోకి విడుదల చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో టాటా కంపెనీ ఎలక్ట్రిక్ బైక్ మార్కెట్ లోకి రానుంది. దీని ధర, ఫీచర్లు, ఇతర ప్రత్యేకతలను తెలుసుకుందాం.

తగ్గేదేలే అనే రేంజ్‌లో టాటా బైక్.. ధర, ఇతర వివరాలు ఇవే..! టాటా ఎలక్ట్రిక్ బైక్ లో అనేక ఫీచర్లు ఉన్నాయి. డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, స్పీడో మీటర్, ఓడో మీటర్, ట్రిప్ మీటర్ ను ఏర్పాటు చేశారు. వాహనం వేగాన్ని నియంత్రించేందుకు డిస్క్ బ్రేకులు అమర్చారు. ట్యూబ్ లెస్ టైర్లతో ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. దీనిలోని 4.3 అంగుళాల ఎల్ ఈడీ స్క్రీన్ లో వాహనం స్పీడ్, మైలేజీ తదితర వాటిని క్షుణ్ణంగా చూడవచ్చు. అలాగే మూడు రకాల విభిన్న రంగులలో ఈ బైక్ అందుబాటులో ఉంది. ఎలక్ట్రిక్ బైక్ లో 4.3 కేడబ్ల్యూ బ్యాటరీ ఏర్పాటు చేశారు. ఒక్కసారి రీచార్జి చేసుకుంటే దాదాపు 315 కిలోమీటర్లు పరుగెడుతుంది. చార్జింగ్ కోసం రోజంతా ఉంచాల్సిన అవసరం లేదు. కేవలం నాలుగు గంటల పాటు చార్జింగ్ పెడితే వంద శాతం పూర్తిగా చార్జింగ్ అవుతుంది. అయితే సరికొత్త టాటా మోటారు సైకిల్ మార్కెట్ లోకి ఎప్పుడు విడుదల అవుతుందో కచ్చితమైన సమాచారం లేదు. అతి త్వరలోనే టాటా కంపెనీ దీన్ని లాంచ్ చేస్తుందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. దీని ప్రారంభ ధర రూ.1,29,000 ఉండవచ్చని అంచనా. మన దేశంలో అధిక రేంజ్ వచ్చే ఎలక్ట్రిక్ మోటారు సైకిళ్లకు ప్రజల ఆదరణ ఎక్కువగా ఉంటుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణించేందుకు ఇవి వీలుగా ఉంటాయి. సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడేలా టాటా కంపెనీ కొత్త ఎలక్ట్రిక్ బైక్ ను విడుదల చేయనుంది. వాహనం కొనుగోలు చేసేటప్పుడు కస్టమర్లు ఎక్కువగా ఆలోచించేంది రేంజ్ కోసమే. అది బాగున్నప్పుడు డబ్బులను ఆదా చేసుకునే వీలుంటుంది. టాటా కంపెనీ నుంచి విడుదలయ్యే వాహనాల కోసం ప్రజలందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. ఆ బ్రాండ్ కు ఉన్న ప్రత్యేకత గురించి కొత్తగా చెప్పనవసరం లేదు. ప్రజల ఆదరణకు అనుగుణంగా ఆ కంపెనీ సరికొత్త అప్ డేట్ లతో దూసుకుపోతుంది. ఎలక్ట్రిక్ విభాగంలోనూ తన స్థానాన్ని మెరుగుపర్చుకుంటోంది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఈవీల సామర్థ్యం పెంచుతూ పోతోంది. ప్రత్యేక డిజైన్లు, అడ్వాన్స్ డ్ ఫీచర్లు, లేటెస్ట్ టెక్నాలజీ, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వాహనాలను విడుదల చేస్తోంది.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్యే విజయరమణా రావు



**పెద్దపల్లి,డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే విజయ రమణారావు పంపిణీ చేశారు. ఓదెల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఓదెల మండ లంలోని పలు గ్రామాలకు చెందిన 72 మంది కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ రూ.72,08,352ల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఓదెల మండల తహసీల్దార్, సింగల్ విండో చైర్మన్, మండల అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ చర్చిని తొలగించాలి

### -ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన హిందువాహిని నాయకులు



**పెద్దపల్లి,డిసెంబర్14 (నినాదం న్యూస్):** అక్రమంగా ప్రభుత్వ స్థలంలో నిర్మించిన చర్చిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ హిందువాహిని నాయకులు శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా హిందూవాహిని జిల్లా సహ సంయోజక్ ఉయ్యంకార్ సాయికుమార్ మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ స్థలంలో కొంతమంది ఆక్రమణదారులు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ప్రభుత్వం నుండి గానీ,సంబంధిత అధికారుల నుండి గానీ ఎలాంటి అనుమతులు పొందకుండా అక్రమంగా చర్చి నిర్మాణ చేశారన్నారు.ఇదే విషయమై మండల తహశీల్దారు,కార్యదర్శికి సమాచారం ఇచ్చినా ఫలితం లేదని ఆరోపించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన చర్చి నిర్మాణాన్ని పూర్తిగా తొలగించి,ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని సాయికుమార్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హిందూవాహిని ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఫిర్యాదు లేఖ అందించిన వారిలో కాల్వశ్రీరాంపూర్ బిజెపి మండల అధ్యక్షులు చిలివేరు సంపత్,వేల్పుల రమేష్,శతల్ల కుమార్,దాత రాకేష్, శ్యాంసుందర్,కృష్ణ, తదితరులు ఉన్నారు.

## పేద విద్యార్థులను ఉన్నతంగా తీర్చదిద్దాలన్నాదే ప్రభుత్వ లక్ష్యం

### -పెద్దపల్లి జిల్లా విద్యాధికారి డి.మాధవి




**గోదావరిఖని డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను ఉన్నతంగా తీర్చదిద్దాలన్నాదే లక్ష్యంతో ముందుకు సాగుతుందని పెద్దపల్లి జిల్లా విద్యాధికారి డి.మాధవి అన్నారు. శనివారం తెలంగాణ సంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో కామన్ డైట్ ప్లాన్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గురుకులాల్లో చదివే ప్రతి విద్యార్థి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి కావాల్సిన సదుపాయాలు ప్రభుత్వం అందిస్తుదని, విద్యార్థులు డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంచిందన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి జిల్లా విధ్యాధికారి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ మాధవితో పాటు అధ్యాపకులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుంది

### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్




**మంథని డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్ అన్నారు. శనివారం ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం మాట్లాడుతూ  బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక మాయమాటలు చెప్పి  అధికారంలోకి వచ్చిన కెసిఆర్ మీద ఎన్ని కేసులు పెట్టాలని నాయకులు ప్రశ్నించారు.ఓడేడు బ్రిడ్జ్  తాడిచెర్ల భూపాల్ పల్లి రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని పుట్ట మధు మాట్లాడారు కదా పదేళ్లు పుట్ట మధు ఏం చేసిండని అని నాయకులు ఎద్దేవా చేశారు. ప్రజలకు ఉపయోగపడి మేలు జరిగే ఏ పనినైనా మా నాయకులు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు  పూర్తి చేస్తారని  తెలిపారు. 80 శాతం ఉన్న బీసీల కోసం పోరాటం చేస్తా అన్న నువ్వు 10 సంవత్సరాలు అధికారంలో  ఉండి ఎంతమంది బీసీలను అభివృద్ధి పదంలోకి తీసుకవచ్చినవు అని ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్, దళితులకు దళిత బంధు, బీసీలకు బీసీ బంధు ఇపిచ్చినవ్  అని అన్నారు. కాపు సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్ అయినా నిర్మించినవా అని అన్నారు. వామన్ రావు దంపతులు హత్య కేసులో ఇక్కడున్నటువంటి బీసీ ఎస్సీలను ఉసిగొల్పి జైలు పాలు చేసిన దుర్మార్గుని నువ్వు కాదా పుట్ట మధు అని  ఈ సందర్భంగా ప్రశ్నించారు. నువ్వు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేస్తే మూడుసార్లు ఓడిపోయినవ్ అంటే ఇక్కడున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలంతా నిన్ను వ్యతిరేకిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. శ్రీధర్ బాబు  నాయకత్వంలో  మంథని నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందని నమ్మి ఇక్కడున్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల జీవితాల్లో  వెలుగులు నింపుతారని వారి నాయకత్వాన్ని బలపరుస్తూ వారిని గెలిపిస్తున్నారన్నారు.  జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకన్న జనగామ నరసింగారావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఐలి శ్రీనివాస్,ఎన్ఎస్యుఐ డివిజన్ అధ్యక్షులు కెక్కర్ల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా ముత్తారం మండలంలోని  ఒడేడు గ్రామానికి చెందిన అల్లాడి సంపత్ రావు 2.50 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. సంపత్ రావు నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తము వీరికి 2.50 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శనివారం వారికి ఎల్ ఓ సి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థుల శారీరక మానసిక ఎదుగుదలకు కామన్ డైట్ అమలు

- పిల్లల బంగారు భవిష్యత్తు కోసమే కాస్మోటిక్, డైట్ చార్జీల పెంపు
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు






**సుల్తానాబాద్, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** విద్యార్థుల శారీరక మానసికఎదుగుదలకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.శనివారం సుల్తానాబాద్ మండలం భూపతి పూర్ లోని ఎం జె పి కళాశాల  గర్రెపల్లి లోని గురుకుల జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు.ఎమ్మెల్యే కు బ్యాండ్ మేళాలు వాయిద్యాలు వాయిస్తూ జిల్లా అధికారులు గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థులు పూలు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు.ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూ పొందించిన కొత్త డైట్ మెన్యూను ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మా నవవనరులే రాష్ట్రంలోని బలమైన వనరులని, వీరి అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి దాగి ఉందని అన్నారు. ప్రపంచంతో పోటీపడే విద్యార్థులనుతయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృడ నిశ్చయంతో అడుగులు వేస్తుందని,మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహాదారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి,నూతన డైట్ ప్రవేశ పెట్టామని అన్నారు.ప్రభుత్వం తమ కోసం ఉందనే నమ్మకం చదివే పిల్లలకు, తల్లిదండ్రులకు కలగాలని ఉద్దేశంతో కామన్ డైట్ లంచ్ కార్యక్రమం చేపట్టామని,ప్రభుత్వంఅమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.పిల్లలకు అందించే పౌష్టికాహారం,పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు అంశంలో గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నిర్లక్ష్యంవహించిందని అన్నారు.పెరుగు తున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించ లేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డారని,వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15 రోజులలో నివేదిక తప్పించుకొని 40 శాతం డైట్ చార్జీ లు పెంచామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడతాయని,దీని వల్ల ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం 470 కోట్లు అదనపు భారం పడుతుందని ఆయన పే ర్కొన్నారు.

ఖజానాపై భారం పడి న పిల్లల భవిష్యత్తు కోసం భరిస్తున్నమని, వైద్యు లతో సంప్ర దించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్ర మం అమలు చేస్తున్నామని అన్నారు. పి ల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలి యాలనే ఉద్దేశంతో ఈ రోజు వారిని ఆహ్వానించా మని, ప్రభుత్వం ఏర్పడే నాటికి నెలల తరబడి గు రుకులాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వీటి ని పరిశీలించి పూర్తి స్థాయిలో క్లియర్ చేశామని అన్నారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెం టనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇ కపై నాణ్యత తో కూడిన వస్తువులు మాత్రమే స రఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. జిల్లా గ్రం ధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినపల ప్రకాశరావు,గురుకుల కోఆర్డినేటర్ అంజలి,భూపతిపూర్ ఎం జె పి కళా శాల ప్రిన్సిపాల్ రాజేశం, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గిరిజ, తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ప్రజాప్రతినిధు లు, అధికారులు పాల్గొన్నారు.

### పాఠశాలలో పరిశుభ్రతకు

## లోటు లేకుండా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్
- సుల్తానాబాద్ లోని బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్




**సుల్తానాబాద్, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** ప్రభుత్వ గురుకులాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పరిశుభ్రతకు ఎక్కడా లోటు లేకుండా సంబంధిత ఉ పాధ్యాయులు శ్రద్ధ వహించాలని జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు .శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ పెద్దపల్లి నియోజకవర్గం సుల్తానా బాద్ మండలం బాలికల బిసి గురుకుల పాఠశాల ను సందర్శించి ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెన్యూ ను ప్రారంభించారు.అనంతరంఆయనమాట్లాడు తూ, గతంలో నిర్లక్ష్యం వహించిన డీఎస్సీని ప్రభు త్వం ఏర్పడిన వెంటనే చేపట్టి 11 వేల మంది టీ చర్లను ప్రజా ప్రభుత్వం భర్తీ చేసిందని, ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే 55 వేల 143 నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామ ని, ప్రభుత్వంలో ఉన్న ఖాళీల భర్తీకి జాబ్ క్యాలెం డర్ ప్రకటించామని అన్నారు.పాఠ శాలలో పరిశు భ్రతకు ఎక్కడ లోటు లేకుండా అధ్యాపకులు ప్ర త్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదం డ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, అధ్యా పకులు అంతే జాగ్రత్తగా చూసుకోవాలని, మన గురు కులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని తెలిపా రు.పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతు లు అంశంలో గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నిర్లక్ష్యంవహించిందనిఅన్నారు.పెరుగుతున్న ద్ర వ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగక పోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందిం చలేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డార ని , వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15 రోజులలో ని వేదిక తప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెం చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబా ద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకా ష్ రావు, ఎంపీడీవో దివ్యదర్శనరావు,గురుకుల పాఠశాల రివిజనల్ కో ఆర్డినేటర్ అంజలి, ప్రిన్సిప ల్ గిరిజ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

### యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి

## నిర్దేశించిన లక్ష్యాలను సాధించుకోవాలి



**8ఇంక్లైన్ కాలనీ,డిసెంబర్ 14, నినాదం న్యూస్.** యంత్రాలను పూర్తి స్థాయి లో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించుకోవాలని మల్టీ డిపార్ట్మెంట్ కమిటి కన్వీనర్ గుంజపడుగు రఘుపతి అన్నారు.సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి  మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ-3 ఏరియాలోని ఓ.సి.పి-1 ఉపరితల గని లోని బేస్ వర్క్ షాప్ విభాగం నందు శనివారం మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా  వారు మాట్లాడుతూ యంత్రాలను పూర్తి స్థాయి లో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడంతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో అందరం భద్రతతో విధులు నిర్వహిస్తూ లక్ష్యాలను  సాధించడానికి కృషి చేయాలని అన్నారు.  ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో  గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు రమేష్, జి.శ్రీనివాసరావు, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఐఈ డిజిఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, సీహెచ్పి డిజియం కాశివిశ్వేశ్వరరావు, డివైపియం వి.సునీల్ ప్రసాద్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం




**మంథని డిసెంబర్ 14( నినాదం న్యూస్):** విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనం తో పాటు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అందులో భాగంగానే పేద విద్యార్థులకు డైట్ ,కాస్మోటిక్ చార్జీలు  పెంచిందని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ అన్నారు. శనివారం మంథని మున్సిపల్ పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల( బాలికలు)లు ప్రభుత్వం పెంచిన డైట్ మెనూను చైర్మన్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాగా చదువుతూ తల్లిదండ్రులకు చదివే పాఠశాలకు మంచి పేరు తేవాలని, విద్యార్థుల  కళ్ళలో ఆనందం ముఖంలో చిరునవ్వు చూస్తుంటే  అధ్యాపకుల విద్యాభ్యాసం బాగానే ఉన్నట్లు అర్థమవుతుందని అన్నారు. ఇంచార్జ్ ప్రిన్సిపల్  తొడెంగా  శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు మంచి ఫలితాలు తీసుకురావాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులకు డైట్ , కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అధ్యాపకుల సూచనలు పాటించి కళాశాలను ప్రథమ స్థానంలో నిలవాలని కోరారు. అనంతరం విద్యార్థినుల తలిదండ్రులు, విద్యార్థునిలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో  మున్సిపల్ వైస్ చైర్మన్ బానయ్య, డిఎల్ పిఓ సతీష్ కుమార్, జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ తొడేంగా శ్రీలత, మున్సిపల్ కౌన్సిలర్లు వీకే రవి, కుర్ర లింగయ్య, హనుమంతు, ఎంపీవో, డిప్యూటీ వార్డెన్ సుమన, శైలజ అరుణశ్రీ ,విశ్వశాంతి సువర్ణ, రజిత, మమత, శ్వేత, విద్యార్థుల తల్లిదండ్రులు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి దినోత్సవం సందర్భంగా మహిళలకు, పిల్లలకు ఆటల పోటీలు



**8 ఇంక్లైన్ కాలనీ, ఆర్జీ 2 ఏరియా,డిసెంబర్ 14, నినాదం న్యూస్:** సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా సింగరేణి కమ్యూనిటీ హాల్ నందు మహిళలకు,పిల్లలకు ఆటలపోటీలు నిర్వహించారు, ఈ పోటీలలో రన్నింగ్, త్రోబాల్,బాంబ్ ఇన్ సిటీ,మ్యూజికల్ చైర్,తదితర ఆటలపోటీలు నిర్వహించారు, ఈ పోటీలలో 8ఇంక్లైన్ కాలనీ, పోతన కాలనీ మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు,ఈ పోటీలలో గెలుపొందిన వారికి 23వ తేదీ సింగరేణి దినోత్సవం రోజున డా. ఏపిజె అబ్దుల్ కలాం స్టేడియం నందు జరిగే ప్రధాన వేడుకల్లో ఏరియా మేనేజర్  బి.వెంకటయ్య చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమం లో స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి,కమ్యూనికేషన్ సెల్ మరియు సేవా కోఆర్డినేటర్ బి.దేవా రెడ్డి, 8ఇంక్లైన్ కాలనీ,పోతన కాలనీ మహిళలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధి ప్రధాన లక్ష్యం

### -ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



**సుల్తానాబాద్,డిసెంబర్ 14(నినాదం న్యూస్) :** సుల్తానాబాద్ పట్టణాన్ని సుందరీకరణ చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే విజయ రమణారావు ధీ మా వ్యక్తం చేశారు. శనివారం సుల్తానాబాద్ మం డల కేంద్రంలోని పలు వార్డుల్లో డి ఎం ఎఫ్ టీ ని ధులద్వారా 1కోటి 68 లక్షలరూపాయలవ్యయం తో నిర్మిస్తున్న సిసి రోడ్, డ్రైనేజ్ అభివృద్ధి కార్యక్ర మాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుల్తా నాబాద్ పట్టణాన్ని దశలవారీగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు.అందులో భాగం గా నే 4 వార్డ్ పరిధిలోని పోలీస్ స్టేషన్ నుండి పాత జెండా జంక్షన్ వరకు బీటి, సిసి రోడ్డు, 5 వార్డు అ జార్ డాక్టర్ ఇంటి నుండి రాజు ఇంటి వరకు బిటి సిసి రోడ్డు,4 వార్డు పోలీస్ స్టేషన్ నుండి పాత జెం డా జంక్షన్ వరకు సిసి డ్రైనేజీ, 5వ వార్డు ఆజార్ డాక్టర్ నుండి హనుమాన్ టెంపుల్ వరకు సిసి రో డ్డు నిర్మాణం,5వ వార్డు గరిగే శ్రీనివాస్ ఇంటి నుం డి రాజు ఇంటి వరకు సిసి, డ్రైనేజీ నిర్మాణం తోపా టు 2,3,4 వార్డుల్లోని పాత జెండా నుండి ప్రస్తుతం ఉన్న డ్రైనేజ్ ఊర చెరువు వరకు సిసి డ్రైన్ నిర్మాణం పనులను ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల ల క్ష్మీ, రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, ఐదవ వార్డు కౌన్సిలర్ పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి, నిషాద్రఫిక్, దున్నపోతుల రాజయ్య, పట్టణ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్, సాయిరి మ హేందర్, కుమార్ కిషోర్, అమీరిశెట్టి రాజలింగం, శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, పల్ల మురళి తోపాటు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థినులు గొప్ప స్థాయికి ఎదగాలి

### -జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి



**మంథని, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** రెసిడెన్షియల్  పాఠశాలల్లో ఉన్న సదుపాయాలను వినియోగిస్తూ విద్యార్థినులు జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని  జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి అన్నారు.శనివారం  మంథని  ఎస్సి రెసిడెన్షియల్ బాలికల కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి  విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా తయారు చేసిన కొత్త డైట్ మెన్యూ ను, కాస్మెటిక్ చార్జీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బందులు కలిగించకుండా ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచిందని అన్నారు. ప్రస్తుతం మనకు అందుతున్న అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ బాలికలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన సూచించారు. ఒక గొప్ప లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధన కోసం ప్రణాళికాబద్ధంగా శ్రమించాలని, విద్యను వినియోగించి గొప్ప విజయాలు సాధించవచ్చని  అన్నారు.బాలికలు చిన్న లక్ష్యాలు కాకుండా పెద్ద కలలు కనాలని, జీవితంలో మనం గొప్ప స్థాయికి చేరుకున్న తర్వాత సమాజంలో నలుగురు సహాయం అందించి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని అన్నారు. మన స్నేహితులలో ఎవరైనా ఇబ్బందికర పరిస్తితిలో ఉంటే సహాయం అందించాలని,  ఇతరులతో కలిసే ఎదిగే ఆలోచన పెట్టుకోవాలని అన్నారు.  ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# మరో తిరుపతి గోదారంగనాధులు

**జమ్మికుంట, డిసెంబర్14 (నినాదం న్యూస్):** స్థానికంగా మరోతిరుపతిగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ గోదారంగనాథ ఉత్సవాలకు సిద్ధమవుతోంది. స్థానిక వెంకటాద్రి నగర్ లోని సదరు ఆలయంలో ఈనెల 16 నుండి జనవరి 13 వరకు ధనుర్మాస ఉత్సవాలు జరగనున్నాయని మక్కా జితేందర్ గుప్తా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం ఆలయంలో అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ధనుర్మాస మహోత్సవంలో నిత్య అర్చన కొరకు 1001 రూపాయలు చెల్లించి రసీదు ఆలయంలో పొందాలని తెలిపారు. స్వామి వారి కళ్యాణం లో పాల్గొనేవారు పదిహేను వందల ఒక రూపాయి చెల్లించి కళ్యాణం లో కూర్చోగలరని వారు తెలిపారు. ఉత్సవాలలో స్వామివారికి దీపోత్సవం, లక్ష తులసి అర్చన వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం కుడారై గంగాల మహోత్సవం, శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో భక్తులందరూ పాలు పంచుకొని,



స్వామివారి దర్శనం చేసుకుని ఆయన కృపకు పాత్రులు కాగలరని గుప్తా సూచించారు.

**వెంకటేశ్వర దర్శనం సర్వ పాప నివారణము.**

ఇక్కడి వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు జరిపితే సర్వ పాప నివారణ జరుగుతుందని భక్తుల నమ్మకం. సుమారు 34 సంవత్సరాల క్రితం నిర్మితమైన ఈ ఆలయం దినదినం అభివృద్ధి చెందుతూ నేడు సర్వాంగ సుందరంగా మారింది. 1988 వ సంవత్సరంలో శ్రీ బాల వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఇక్కడ ఘనంగా నిర్వహించారు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు అధికారుల ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. అనంతరం 2001 నుండి నుండి ఆలయం ముక్క నారాయణ అధీనంలోకి రాగా, ఆయన ఆధ్వర్యంలో ఈ మహాత్కార్యం మొదలైంది. ఆలయ చైర్మన్ గా ప్రముఖ వ్యాపారి కీర్తిశేషులు ముక్క నారాయణ, ప్రధాన కార్యదర్శిగా అయిత మల్లయ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆలయాన్ని సుమారు కోటి రూపాయల దాతల సహకార నిధులతో నిర్మించారు. 2004లో శ్రీ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా శంకుస్థాపన కాగా, 2008లో శ్రీ దత్తాత్రేయ స్వామి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. అప్పటినుండి నేటి వరకు ప్రతి ఏడాది ఆలయంలో ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహిస్తూ మరో తిరుపతిగా పేరుపొందింది.

## స్వామి ఆశీస్సులు, దాతల సహకారంతోనే..

**- ఆలయ చైర్మన్ ముక్కా జితేందర్ గుప్తా**



వెంకటాద్రి నగర్ లో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి పలువురు దాతలు అందించిన సహకారం మరువలేనిదని,వెరసీ స్వామి వారి ఆశీస్సులు లభించాయని ఆలయ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా తెలిపారు. సుమారు 25 ఏళ్లుగా తాము ఆలయం వృద్ధి కోసం కృషి చేస్తున్నామని, ఇప్పటివరకు ఎలాంటి ఆటంకం లేకుండా చేపట్టిన ప్రతీ కార్యక్రమం బ్రహ్మాండంగా జరిగిందన్నారు. భవిష్యత్తులోనూ ఇదేవిధంగా కార్యక్రమాలు కొనసాగిస్తామని జితేందర్ గుప్తా తెలిపారు.

# నమ్మకానికి మారుపేరు కురమలు

**• ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**రంగారెడ్డి, డిసెంబర్ 14 (నినాదం న్యూస్) :** నమ్మకానికి మారుపేరు, మృదుస్వభావులు కురుమ సోదరులని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా కోకాపేట్ లో దొడ్డి కొమురయ్య కురుమ సంఘం ఆత్మ గౌరవ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ నమ్మకానికి మారుపేరు, మృదుస్వభావులు కురుమ సోదరులని అలాంటి సామాజిక వర్గం నుంచి వచ్చిన పోరాట యోధుడు దొడ్డి కొముర య్య అని అన్నారు. సాయుధ రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపిన గొప్ప పోరాట యోధుడని తెలిపారు. దొడ్డి కొమురయ్య పేరుతో దొడ్డి కొమురయ్య భవన్ ను ప్రారంభించుకోవడం సంతోషకర మన్నారు. కురుమ సోదరులు చదువుకునేందుకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని, ప్రభుత్వ



హాస్టల్స్ లో డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచేందుకు గత ప్రభుత్వానికి మనసు రాలేదన్నారు. కానీ డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన విద్య అందించేందుకు మన ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్.. ఇలా అన్ని సంక్షేమ పథకాల్లో బలహీనవర్గాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని అన్నారు. కంచె ఐలయ్య చెప్పినట్లు జమీందార్ల తెలంగాణ తల్లి కాదు బహుజనుల తెలంగాణ తల్లిని మనం తెచ్చుకున్నామన్నారు. ఆ తెలంగాణ తల్లి మన తల్లుల ప్రతిరూపమని, బిడ్డలు అభివృద్ధి పథం వైపు నడవాలనే ఆశీర్వదించే తల్లిని మనం ప్రతిష్టించుకున్నామని తెలిపారు. కులగణనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, కులగణన 98 శాతం పూర్తయిందని ఇంకా కేవలం 2 శాతం మాత్రమే మిగిలి ఉందని, కులగణన మెగా హెల్త్ చెకప్ లాంటిదని, కులగణన పూర్తయితే కురుమలకు జనాభా ప్రాతిపదికన దక్కాల్సిన వాటా దక్కుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో నాలుగు సామాజిక వర్గాలకు విప్ లుగా అవకాశం కల్పించామని, బీర్ల ఐలయ్య విప్ గా ఉన్నాడు కాబట్టే మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నడన్నారు. వచ్చిన అవకాశంవదులుకోవద్దని మీ బిడ్డలను మీరు గెలిపించుకుంటేనే మీకు ప్రాధాన్యత ఉంటుందని, అప్పుడే ఈ సమాజంలో మీకు మనుగడ ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వం మీది.. మీ సమస్యలు పతిష్కరించే బాధ్యత నాది అన్నారు. దొడ్డి కొమురయ్య పేరు శాశ్వతంగా గుర్తుండిపోయే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీలు ఎగ్గె మల్లేశం, బొగా రపు దయానంద్, ప్రభుత్వ సలహా దారులు షబ్బీర్ అలీ, వేం నరేం దర్ రెడ్డి, శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, బిసి సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అద నపు కలెక్టర్ ప్రతిమా సింగ్, సం బంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే సర్కార్ లక్ష్యం

**• మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**కరీంనగర్, డిసెంబర్ 14(నినాదం న్యూస్) :** విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మానకొండూర్ మండలం దేవంపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలో నూతనంగా కామన్ డైట్ మెనూ అమలు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కామన్ డైట్ మెను రూపొందించి ఇవాల్టి నుంచి అమలు పరుస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక డైట్, కాస్మెటిక్ చార్జీల 40 శాతం మేరకు పెంచడం జరిగిందన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని దాదాపు 8 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం పొందుతున్నారని



ఆయన పేర్కొన్నారు. మెస్ చార్జీలు, కాస్మొటిక్ బిల్లుల పెంపు విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరడం, ఆ మేరకు సీఎం సానుకూలంగా స్పందిస్తూ మెస్ చార్జీలను పెంచిన విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశించినంత లేనప్పటికీ ప్రభుత్వం సంవత్సరానికి 470 కోట్ల రూపాయల అదనపు ఆర్థిక భారాన్ని భరింతాల్లి వస్తున్నదని ఆయన చేశారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యం చేసిన విద్యావ్యవస్థను గాఢిలో పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నారన్నారు. విద్యార్థుల వసతి గృహాలు, అద్దె భవనాల సమస్యలే కాకుండా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే చెప్పారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, కోండ్ర సురేశ్, టేకుమల్ల అంజయ్య, సాయిరి దేవయ్య, దేవేంద్ర, వీరస్వామి, వరహాల చారి, జేడీ శ్యాంసుందర్, మాతంగి సహదేవ్, కనుకం కుమార్, వీరస్వామి, నాగిశెట్టి రాజయ్య, నాగిరెడ్డి,తోట శ్రీనివాస్, మందల బక్కారెడ్డి,గుడాల మహేందర్, కనుకం అశోక్, కనకం కుమార్, కొమురయ్య, రేణికుంట బాబు, సంతోష్, సుబాష్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇది ముమ్మాటికీ రాజకీయమే : పూనం కౌర్



చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం.. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడం.. హైకోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేయడం.. రాత్రంతా బన్నీ జైల్లోనే ఉండటం అందరికీ తెలిసిందే. శనివారం ఉదయమే బన్నీని జైలు నుంచి విడుదల చేశారు. ఇక సెలబ్రిటీలు అయితే బన్నీకి అండగా నిలిచారు. టాలీవుడ్ మొత్తం కదిలివచ్చింది. అల్లు అర్జున్ కోసం బాలీవుడ్ స్టార్లు కూడా మాట్లాడి మద్దతు తెలిపారు. ఇక సోషల్ మీడియాలో బన్నీ అరెస్ట్ మీద భిన్న వాదనలు అయితే వినిపించాయి. స్టార్ అయితే ఏంటి? నేషనల్ అవార్డు విన్నర్ అయితే ఏంటి? చట్టం ముందు అందరూ సమానులే.. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది అని కొందరు అన్నారు. ఇక రేవంత్ రెడ్డి కక్ష్య సాధింపు చర్యలు అంటూ ప్రతి పక్షాలు మండిపడ్డాయి. ఈ హడావిడిలో పూనమ్ కౌర్ కూడా కొన్ని సెటైర్లు వేసింది. అల్లు అర్జున్ ఫోటోలను షేర్ చేస్తూ.. నా ఫేవరేట్ హీరో అని చెప్పింది. ఇక తాజాగా మరో ట్వీట్ వేసింది. ఇందులో అధికారాన్ని దుర్వినియోగం చేయడమే రాజకీయం.. ఆ అధికారాన్ని ప్రజల అభివృద్ధికి వాడటమే నాయకత్వం అంటూ కౌంటర్ వేసింది. అంటే రేవంత్ రెడ్డి తన పవర్‌ను మిస్ యూజ్ చేస్తున్నాడని, రాజకీయాలు చేస్తున్నాడని పూనమ్ కౌర్ చెప్పకనే చెబుతూ కౌంటర్లు వేసింది. అల్లు అర్జున్ మాత్రం బయటకు వచ్చి మీడియాతో మాట్లాడుతూ.. చట్టపరిధిలో ఈ కేసు ఉందని, భారత న్యాయ వ్యవస్థ మీద తనకు పూర్తి నమ్మకం ఉందని, ఈ కేసు గురించి తాను బయట మాట్లాడను అని చెప్పేసి వెళ్లిపోయాడు. మరి నెక్స్ట్ బన్నీ ఎలాంటి స్టెప్ తీసుకుంటాడో చూడాలి. నాలుగు వారాల అనంతరం ఈ కేసులో ఏ ట్విస్టులు చోటు చేసుకుంటాయో చూడాలి.

## ఆ కుటుంబానికి ఆమె లోటు

# ఎవరూ పూడ్చలేనిది

**- బాధిత కుటుంబానికి అండగా ఉంటా**

**- జైలు నుంచి విడుదల అనంతరం మీడియాతో అల్లుఅర్జున్**



సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. శుక్రవారం అరెస్ట్ అవ్వడంతో చంచల్‌గూడా జైలుకు తరలించగా.. హైకోర్ట్ మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. దీంతో శనివారం ఉదయం జైలు నుంచి విడుదలై ఇంటికి వచ్చారు. అయితే ఉదయమే మీడియాతో మాట్లాడిన అల్లు అర్జున్ తాజాగా మరోసారి మీడియా ముందుకు వచ్చాడు. ఈ సందర్భంగా తనకు అండగా నిలిచిన అభిమానులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరం. బాధిత కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చలేనిది. ఆ కుటుంబానికి మరోసారి నా క్షమాపణలతో పాటు సానుభూతి తెలుపుతున్నా. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటాను. నేను సినిమా చూసేందుకు వెళ్లినప్పుడు అనుకోకుండా ఈ ఘటన జరిగింది. ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదు. గత 20 ఏళ్లుగా థియేటర్‌కు వెళ్లి సినిమా చూస్తున్నా.. కానీ ఎప్పుడూ ఇలా జరగలేదు. నాకు అండగా నిలిచిన అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు అంటూ అల్లు అర్జున్ చెప్పుకోచ్చాడు.

## మీ ఘటనలో మీడియా తప్పు లేదు

**: మంచు మనోజ్**



మంచు ఫ్యామిలీలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో సినీ నటుడు మంచు మోహన్ బాబు జర్నలిస్ట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటనలో జర్నలిస్ట్‌కు తీవ్రగాయాలు కాగా.. మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలి అంటూ జర్నలిస్ట్ సంఘాలు అన్నీ ధర్నా చేయడం మొదలు పెట్టాయి. ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి మోహన్ బాబు క్షమాపణలు తెలుపగా.. తాజాగా ఈ విషయంపై నటుడు మంచు మనోజ్ స్పందించాడు. ఈ ఘటనలో మీడియా తప్పు లేదు. నిస్సహాయ స్థితిలో నేను మీడియాను లోపలికి తీసుకువెళ్లాను. మా ఇంట్లోకి నన్ను అనుమతించకపోవడంతోనే మీడియా ప్రతినిధులను వెంటబెట్టుకుని తీసుకువెళ్లా. లోపలికి వెళ్లిన అనంతరం తనపై దాడి జరిగింది. ఈ ఘటనలో అసలు మీడియా తప్పు లేదు అంటూ మనోజ్ చెప్పుకోచ్చాడు.

# అల్లు అర్జున్‌తో పెట్టుకుంటే సర్వనాశనం అవుతారు

**• ప్రముఖ రచయిత చిన్నికృష్ణ సంచలన కామెంట్**



సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనకు సంబంధించిన కేసులో అరెస్టైన టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ చంచల్ గూడ జైలు నుంచి శనివారం ఉదయం 6.40 గంటలకు విడుదలయిన విషయం తెలిసిందే. జైలు నుంచి ఆయన జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బన్నిని పరామర్శించేందుకు సినీ సెలబ్రిటీలు అల్లు నివాసానికి చేరుకుంటున్నారు. ఈ క్రమంలోనే అల్లు అర్జున్ ఇంటికి చేరుకున్న టాలీవుడ్ రచయిత చిన్ని కృష్ణ బన్నీ అరెస్ట్‌పై సంచలన వ్యాఖ్యలు చేశాడు. అల్లు అర్జున్‌కు మరక అంటించాలని చుసిన ఏ నాయకుడు అయినా, ఏ ప్రభుత్వం అయినా సర్వనాశనం అయిపోతారని చిన్ని కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశాడు. అల్లు అర్జున్ వెనకాల ఒక కుటుంబం ఉంది, అల్లు అర్జున్ వెనకాల చిరంజీవి అనే ఒక మహా శక్తి ఉంది అంటూ చిన్ని కృష్ణ తెలిపాడు.

# ఖైదీ నెంబర్ 7697


## జైలులో బన్నీ ఏం చేశాడంటే..?

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. శుక్రవారం అరెస్ట్ అవ్వడంతో చంచల్‌గుడా జైలుకు తరలించగా.. హైకోర్ట్ మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. అయితే విడుదలకు సంబంధించి ఫార్మాలిటీస్ పూర్తికాకపోవడంతో నైట్ అంతా జైలులోనే గడిపాడు అల్లు అర్జున్. అయితే జైలులో ఉన్న అల్లు అర్జున్‌కి అధికారులు ఎలాంటి వసతి కల్పించారు. బన్నీ ఎలా ఉన్నాడు అనే దానిపై ఆసక్తికర అంశాలు వెలుగుచూశాయి. అల్లు అర్జున్‌ని చంచల్‌గుడాలోని వీఐపీ బ్లాక్ ఉంచినట్లు తెలుస్తుంది. ఇక జైలులో ఉన్న అల్లు అర్జున్‌కు అండర్ ట్రయల్ ఖైదీగా యూటీ 7697 నంబర్‌ను అధికారులు కేటాయించారు. రాత్రంతా మంజీరా బ్యారక్‌లోని బ్లాక్ -1లో అల్లు అర్జున్‌ని ఉంచగా.. తెల్లవారేవరకు అల్లు అర్జున్ నిద్రపోకుండానే గడిపినట్లు తెలుస్తుంది. అల్లు అర్జున్ పడుకునే ముందు జైలు సిబ్బంది రగ్గు దుప్పటి ఇచ్చినట్లు సమాచారం. అయితే వీటిని తిరస్కరించి అల్లు అర్జున్ నేలపైనే పడుకున్నట్లు.. ఇక జైలులో ఉన్నంత సేపు అధికారులతో తప్ప ఎవరితో బన్నీ మాట్లాడలేదని తెలుస్తుంది. రాత్రి జైలులో అధికారులు భోజనం అందించగా.. కొంచెం తిని పక్కన పెట్టినట్లు తెలుస్తుంది. ఉదయం 5.45 గంటలకు బన్నీని జైలు నుంచి బయటకు తీసుకువచ్చి.. విడుదలకు సంబంధించి ఫార్మాలిటీస్ పూర్తిచేసినట్లు.. ఉదయం 6.39 గంటలకు విడుదల చేసినట్లు సమాచారం



# నువ్వు నాలో స్ఫూర్తిని నింపావు

## - రానాకు సమంత బర్త్‌డే విషెస్



రానా దగ్గుబాటి పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఆయనకు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇదే సమయంలో సినీ సెలబ్రిటీలు సైతం రానాకు విషెస్ తెలుపుతున్నారు. ఈ క్రమంలో స్టార్ నటి సమంత సైతం రానాకు ప్రత్యేకంగా బర్త్‌డే విషెస్ తెలియజేశారు. 'హ్యాపీ బర్త్ డే రానా. నువ్వు చేసే ప్రతి పనిలోనూ వంద శాతం ఫోకస్ పెడుతుంటావు. ఈ విషయంలో నీ నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందాను. నేను ఎప్పటికీ నీ అభిమానినే. దేవుడు ఆశీర్వాదులు నీకు ఎప్పుడూ ఉండాలి' అంటూ ఇన్‌స్టా వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. కాగా, రానా ప్రస్తుతం సరికొత్త టాక్ షోతో ప్రేక్షకులను అలరిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'నం1 యారి' అంటూ ఓటీటీలో సందడి చేసిన రానా.. ఇప్పుడు 'ది రానా దగ్గుబాటి షో' అనే పేరుతో అభిమానులను అలరిస్తున్నాడు. ఈ షో ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో నవంబర్ 23 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది.

## అల్లు అర్జున్‌ను చూసి ఎమోషనల్ అయిన చిరంజీవి భార్య



సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనకు సంబంధించిన కేసులో అరెస్టైన టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ చంచల్‌గూడ జైలు నుంచి శనివారం ఉదయం 6.40 గంటలకు విడుదలయిన విషయం తెలిసిందే. జైలు నుంచి ఆయన జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బన్నిని పరామర్శించేందుకు సినీ సెలబ్రిటీలు అల్లు నివాసానికి చేరుకుంటున్నారు. ఈ క్రమంలోనే అక్కడకి చేరుకున్న అల్లు అర్జున్ మేనత్త, చిరంజీవి భార్య సురేఖ అల్లు అర్జున్‌ను చూసి భావోద్వేగానికి గురైంది. అల్లు అర్జున్ కూడా మేనత్తని చూసి దగ్గరికి వెళ్లి హగ్ చేసుకున్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.